ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-12-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 307, పేజీలు : 10+4 వెల : 6.50

**పుట్టబోయే పిల్లలకు బాంబు, గన్, శాటిలైట్ పేర్లు** 5లో

**కర్ణాటక, మహారాష్ట్ర మధ్య ముదిరిన సరిహద్దు వివాదం**



వల్లభనేని వంశీ, దేవినేని అవినాష్

## దేవినేని అవినాష్‌పై ఐటి గురి

### విజయవాడలో పలుచోట్ల సోదాలు

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడనగరంలో పలు ప్రాంతాల్లో ఐటి అధికారుల సోదాలు తీవ్ర కలవరాన్ని సృష్టిస్తున్నాయి. గుణదలలోని మాజీ మంత్రి దేవినేని నెహ్రూ కుమారుడు వైకాంగ్రెస్‌పార్టీ నాయకుడు దేవినేని అవినాష్ ఇంట్లో ఐటి అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఎంఎల్‌ఏ వల్లభనేని వంశీ,ఆయన బంధువులకి చెందిన భవనాల్లోను ఇతరుల ఇళ్ళల్లోను ఐటి దాడులు నిర్వహిస్తుందంటున్నారు.ఈ దాడులను దేవినేని అవినాష్,ఆయన అనుచరులు తీవ్రంగాఖండించారు. ఇందుకు నిరసనగా అవినాష్ అనుచరులు ఆందోళన చేపట్టారు.తనపై ఐటి దాడులు చేయడాన్ని తీవ్ర విషయంగా అవినాష్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని సీనియర్ కాంగ్రెస్‌నేత వంశీరామ్ బిల్డర్స్ చైర్మన్ తిక్కవరపు సుబ్బిరామిరెడ్డి ఇంట్లోను, ఆ సంస్థ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి ఇంట్లోను ఐటి సోదాలు జరుగుతున్నాయి. బంజరాహిల్స్‌లోని దేవినేని అవినాష్ స్థలాన్ని వంశీరామ్ బిల్డర్లు అభివృద్ధి చేసేందుకు తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఆర్థికలావా ≫2

## పారదర్శకంగా.. ధాన్యం కొనుగోళ్లు

### వరితోపాటు ప్రత్యామ్నాయ పంటలసాగుకు ప్రోత్సాహం

### ధాన్యం సేకరణ కోసం ప్రత్యేక యాప్ వినియోగం

### సమీక్షలో సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు6 ప్రభాతవార్తప్రతినిధి:** ధాన్యం కొనుగోళ్ళలో అవినీతి లేకుండా పూర్తి పారదర్శక విధానాలు పాటించాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.రైతులకు కనీస మద్దతు ధరకన్నా,ఒక్క పైసా తక్కువ రాకుండా ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభించిందన్నారు.మిల్లరులు,దళారుల ప్రమేయంలేకుండా ధాన్యం కొనుగోళ్ళను ప్రభుత్వం అమలు తెచ్చిన నూతన విధానంపై పూర్తి పర్యవేక్షణను వ్యవసాయ మార్కెటింగ్ అధికారులకు ఉండాలన్నారు.ముందస్తు అంచనాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ళు సాగాలన్నారు.ధాన్యం ప్యాకింగ్‌కు తగిన గొనె సంచులు అందుబాటులో ఉండాలన్నారు.రాష్ట్రంలో మాగాణితో పాటుగా చిరుధాన్యాలు తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం కల్పిస్తున్నామన్నారు. ధాన్యంసేకరణ, వ్యవసాయ అనుబంధ కార్యకలపాలపై వ్యవసాయ పౌరసరఫరాలశాఖలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన మజిలీ కార్యాలయంలో అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ రైతులకు ధాన్యం విక్రయానికి తీసుకుని వచ్చిన సందర్భంలో అయిన రవాణా, లేబరు ఖర్చుల చెల్లింపులో జవాబు దారీతనం ఉండాలన్నారు. అత్యంత పారదర్శకంగా చెల్లింపులు జరగాలన్నారు.రైతులకు ప్రత్యక్ష నగదు బదిలీ కార్పొరేషన్ నుంచి వారికి సొమ్ము చెల్లించాలన్నారు. ధాన్యం సేకరణ కోసం ఏర్పాటు చేసిన యాప్‌లో సిగ్నల్స్ సమస్యలు వచ్చే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఆఫ్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.సిగ్నల్ ఉన్న ప్రదేశాల్లోకి వెళ్ళగానే ఆ వివరాలన్ని ఆటోమెటిక్‌గా అన్ అవ్వాలన్నారు. ఇందుకు అనుగుణంగా సాంకేతికతను పాటించాలన్నారు.ధాన్యం కొనుగోళ్ళ,నగదు బదిలి సమాచారాన్ని రైతులకు ఫోన్లు ద్వారా తెలిపే స్థితి ఉండాలన్నారు.రాష్ట్రంలో 14.10లక్షల హెకార్టుల్లో వరి పండించాలని అధికారులు అంచనా వేసారు. మాయిశ్చరైజర్ మీటరు, అనాలసిస్ కిట్,హస్కరిమూవర్,ఫోకర్స్,ఎనామెల్ ప్లేట్స్, జల్లించే పరికరాలతో సహా వీటన్నింటిని కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం రాష్టానికి సంబంధించి అత్యంత శక్తివంతమైన ఆదాయ వనరుగా వ్యవసాయాన్ని భావిస్తోందన్నారు.ఈ రంగం అభివృద్ధికి వ్యయంతో నిమిత్తం లేకుండా అత్యంత ఉపయుక్తశక్తివంతమైన వ్యవస్థలను అందుబాటులోకి తీసుకుని వస్తోందన్నారు. ప్రతి గ్రామంలోను రైతులకు అత్యంత దగ్గరగా ఉండే వ్యవస్థగా రైతు భరోసా కేంద్రాలు ఉంటాయన్నారు. ఈ రోజులు ఆర్బీకెల ఘట్టంలో ఒక అడుగు ముందుకు ≫2

## నేడు విజయవాడలో జయహో బిసి

### మహాసభకు భారీగా ఏర్పాట్లు

### వాహనాల రాకపోకలు మళ్లింపు

### 89వేలమందిపైగా బిసి ప్రతినిధులు హాజరు

### సభకు సిఎం జగన్ వచ్చే అవకాశం



మంగళవారం విజయవాడలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపి విజయసాయి, మంత్రులు

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడనగరంలో వైకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న జయహో బిసి మహాసభకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. బుధవారం జరుగుతున్న ఈ సభకు ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాల్గొనే అవకాశాలున్నాయి. సాధారణ గ్రామ వార్డు సభ్యుని నుంచి ప్రభుత్వంలో కీలక పదవులు నిర్వహిస్తున్న మంత్రులు,ఎంఎల్‌ఏలు,ఎంఎల్‌సీలు, జిల్లా,మండల పరిషత్ చైర్మను,,ఎంపీపీలు,జెడ్పీటీసీలతో సహా,నామినేటెడ్ సంఘాల అన్ని స్థాయిల బాధ్యులతో కలిసి 89వేల మంది ఈ సభకు హాజరవుతున్నారు.బిసిలంటే వెనుకబడిన వర్గాలు వెన్నెముక అని ఏపీ ప్రభుత్వం ≫2

## 'స్కిల్' స్కాంపై విచారణ

### 26మంది అధికారులపై కేసులు నమోదు చేసిన సిఐడి

### కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాజీ డైరెక్టర్, ఒఎస్‌డిలు కీలకనిందితులు

### హైదరాబాద్‌లోని ఇడి కార్యాలయంలో విచారణ

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్కామ్‌లో నిందితులకు ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్(ఈడి) నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో విచారణను చేపట్టింది.ఈ కేసులో నిందితులుగా ఉన్న 26 మంది అధికారులపై ఏపీ సిఐడి కేసులు నమోదు చేసింది.వీరందరికి ఈడి నోటీసులు జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్,ప్రత్యేమక కార్యదర్శి గంటా సుబ్బారావు, మాజీ డైరెక్టర్ లక్ష్మీనా రాయణ, ఓఎస్డీ నిమ్మగడ్డ కృష్ణప్రసాద్‌లు కీలక నిందితులుగా ఉన్నారు. డిజైన్ టెక్ సిస్టమ్స్ లిమిటెడ్ పుణే,స్కిలర్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ముంబాయి, సౌమ్యాద్రి శేఖర్‌బోస్, ఎండీ సిమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్ ఇండియా లిమిటెడ్, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ప్రతాప్‌కుమార్ కర్. డిజైన్‌టెక్ సీఎండీ వికాస్ వినాయక్ ఖన్వేలర్, ఇదే సంస్థకు చెందిన సంజయ్‌దగ,స్కిలర్ సంస్థకు చెందిన ముకుల్ అగర్వాల్, సౌరభ్‌గార్గ్. ఎలైడ్ కంప్యూటర్స్‌కు చెందిన ఎండీ హిర్జికంజీ పటేల్, శిరీష్ చంద్రకాంత్‌షా,సిమెన్స్ ప్రాజెక్ట్‌కు చెందిన సురేష్‌గోయలక్ష్ ఢిల్లీ.మనోకుమార్ జైన్,ఢిల్లీ.సౌరభ్‌గుప్తా గురు గ్రామ్, విపిన్‌శర్మ, సవాంగ్‌కుమార్‌లకు ఈడీ నోటీసులుజారీ చేసింది. వీరంతా సోమవారం నుంచి హైదారాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి దశల వారిగా విచారణకు కావాలని ఆదేశించింది.ఇందులో భాగంగా తాజాగా కీలక నిందితులుగా ఉన్నవారిని ఈడీ విచారిస్తున్నట్లు సమాచారం.నిందితులు ఈ విచారణలో పలు అంశాలకు సంబంధించి ఈడీకి వివరించినట్లు అందివచ్చిన సమాచారం.విచారణాంశాలు ఇంకా పూర్తిగా వెల్లడి కావాల్సి ఉంది. నకిలీ ఇన్ వాయిస్‌లు ద్వారా ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థలో పలు డొల్ల(షెల్) కంపెనీల ద్వారా నిధులను మళ్ళించినట్లు అభియోగాలు ఉన్నాయి. గత ఏడాది డిసెం బరులో ఈ ఆరోపణలకు సంబంధించి విచారణానంతరం ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది.26మంది నిందితులుగా ఉన్న ఈ కేసులో రూ.242కోట్లు దారి మళ్ళినట్లు కీలకాభియోగం.ఇందుకు సంబంధించి ఈడీ స్పందించి, భారీగా ఆర్ధ్ద కంగా అవినీతికి పాల్పడ్డారనే అంశం కీలకంగా నిందితులందరికి విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.ఏపీలో గత ప్రభుత్వ హయంలో జరిగిన ఈ కుంభకోణానికి సంబంధించి రాజకీయంగా ఆరోపణలు, ప్రత్యారోపణలు జరు గుతున్నాయి. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి మంత్రి నారా లోకేష్‌ల ప్రమేయం ఉందని అధికార పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.ఈ కేసును ఈడీ విచారించడంతోపాటు ఇతర విచారణ సంస్థలు జోక్యం చేసుకుని వాస్తవాలు వెలుగులోకి తేవాలని వారు కోరుతున్నారు.అయితే ఈ కేసులో వాస్త వానికి సిఐడి విచారణకు తమ ప్రభుత్వమే ఆదేశాలు జారీ చేసిందని టీడీపీ నేతలంటున్నారు. వైకాంగ్రెస్ పార్టీ ఈ స్కామ్‌లో ఉద్దేశపూర్వకంగా రాజకీయాలు చేయాలని చూస్తుందని ప్రతి విమర్శ చేస్తున్నారు.ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థలో సిమెన్స్ ప్రాజెక్టులో రూ.242 కోట్లు నిధులు డొల్ల కంపెనీల పేరుతో మళ్ళించడం చర్చనీయాంశంగా మారింది.ఈ స్కామ్‌లో కీలక నిందితులు తాము నిర్ధోషులమని,తమకు ఎటువంటి పాత్రలే నందున తమను కేసును తప్పించాలని న్యాయస్థానాలను ఆశ్రయించిన పరిస్థితు లున్నాయి.అయితే వారికి న్యాయస్థానం నుంచి చుక్కెదురైంది.ఈ పరిణామాల నడుమ ఈ కేసులో కొన్ని డొల్లకంపెనీల నిర్వాహకులు నిధుల మళ్ళింపుపై ఒప్పుకోలుకు వచ్చినట్లు సమాచారం.ఈ క్రమంలో నిందితులపై దశలవారిగా ఈడీ విచారణను నిర్వహిస్తోంది.

## బలపడిన అల్పపీడనం

### 3 రోజులు ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు

**ప్రభాతవార్త,విశాఖపట్నం:** ఆగ్నేయ బంగాళాఖాతం-దక్షిణ అండమాన్ ఆనుకుని ≫2

**రాజ్యసభలో వైఎస్ చైర్మన్‌గా విజయసాయిరెడ్డికి అరుదైన అవకాశం** 3లో




## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించం: సజ్జల

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. రాయలసీమకు సీఎం జగన్ సంపూర్ణ న్యాయం చేస్తున్నారన్నారు.విజయవాడలో మీడియాతో మాటాడుతూ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉంటుందేగాని,ఉద్యోగాల్లో ఉన్నవారిని తొలిగించదన్నారు.ఒక ప్రభుత్వ విభాగంలో కొద్ది మంది ఔట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగిస్తూ ఆదేశాలు వచ్చాయన్నారు.ఈ విషయం తెలిసిన వెంటనే సీఎం జగన్ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసారన్నారు. సంబంధిత ప్రభుత్వ విభాగం అధికారులను తీవ్రంగా మందలించారన్నారు.వెంటనే సంబంధిత ఆదేశాలు



తొలిగించాలని ఆదేశించారన్నారు.పంచాయతీరాజ్ విభాగంలోను ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు అంశంపైనా విచారణ జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఎవరిని తొలిగించే ప్రసక్తేలేదన్నారు. రాయలసీమకు వైఎస్ జగన్మోహనరెడ్డి అన్యాయం చేసారంటూ టీడీపీ చేస్తున్న విషప్రచారం సరికాదన్నారు.రాయలసీమ ప్రజలను వైఎస్ రాజశేఖరరెడ్డితో సహా సీఎం జగన్ ఏమీ చేసారనే విషయం అక్కడి ప్రజలకు తెలుసునన్నారు.పోతిరెడ్డిపాడు ద్వారానీరు లిఫ్ట్ ≫2



అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీఎం జగన్

## దేశాన్ని తీర్చిదిద్దిన ఘనత అంబేద్కర్‌దే

### ఘనంగా నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ, డిసెంబరు6, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు.కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకోల్పేందుకు బాబా సాహేబ్ స్పూర్తిదాయకంగా నిలిచారన్నారు.ఆయన స్పూర్తితోనే పేదరికం అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.భారతరత్న బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సం దర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం ఉదయమే తన వ్యక్తిగత ≫2



మంగళవారం న్యూఢిల్లీలో అంబేద్కర్‌కు నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతిధన్‌ఖడ్, స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని మోదీ తదితరులు

## రాజ్యాంగ నిర్మాతకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి!

**న్యూఢిల్లీ, డిసెంబరు6:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 64వ వర్ధంతిని దేశవ్యాప్తంగా మహా పరినిర్వాన్ దివస్‌గా నిర్వహిస్తున్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు గుర్తు చేసుకున్నారు. పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తదితరులు నివాళులు అర్పించారు. మహా పరినిర్వాన్ దివస్ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నివాళుల ర్పించారు. ఆయన లక్షల మందిలో ఆశలు చిగురించేందుకు శ్రమించారు. భారత ఎన్నటికీ మరిచిపోలేని ఆదర్శప్రాయమైన రాజ్యాంగాన్ని అందించేందుకు కృషి చేశారు అని ప్రధాని మోదీ ట్విటర్‌లో పేర్కొన్నారు. స్పీకర్ ఓం బిర్లా కూడా అంబేద్కర్‌కు నివాళులర్పిస్తూ ట్వీట్ చేశారు. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ ఉండేలా ప్రజాస్వామ్య సాధికారతకు అవసరమైన అమూల్య రాజ్యాంగాన్ని అందించారు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌నాయకులుకూడా పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఆపార్టీనేతలు సోనియాగాంధీ,మల్లికార్జున్ ఖర్గే, అధిర్‌రంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా.. ధాన్యం కొనుగోళ్లు

>> వేసామన్నారు. ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు.ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు. ఇది కాక రైతులకు ప్రత్యేకంగా సందేహాలు తలెత్తిన సందర్భంలో అందుకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు వీలుగా 155251 టోల్ ఫ్రీ నెంబరును అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.రైతుభరోసా కేంద్రాలు,కమ్యూనిటీ హైరింగ్ కేంద్ర వ్యవస్థను పటిష్టంగా చేపట్టామన్నారు.ఇప్పటికే రైతులకు 1035పైగా కోత యంత్రాల అందజేత లక్ష్యంగా నిర్దేశించుకుని కార్యచరణ చేపట్టినట్లు సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల రీత్యా పంట నష్టం వాటిల్లితే అదే తరుణంలో(సీజన్‌లో)బీమా సదుపాయాన్ని అందిస్తోంది.రైతులకు ప్రయోజనాలను కల్పిస్తున్న ప్రభుత్వం వారిలో కౌలుదారులకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోంది.వారికి బ్యాంకులు అందించే రుణాలకు ప్రభుత్వమే హామీగాని ఇస్తోంది. వ్యవసాయ,మార్కెటింగ్, సహకారశాఖా మంత్రి కాకాణి గోవర్దన్,పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు,ఏపీ అగ్రిమిషన్ వైస్ ఛైర్మన్ నాగిరెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి, మార్కెటింగ్ శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, రవాణా శాఖ కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి అరుణకుమార్,వ్యవసాయ శాఖ కమిషనర్ సి.హరి కిరణ్, మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్ పాండే, పౌరసరఫరాల డైరెక్టర్ విజయ సునీత ఈ సమావేశంలో పాల్గొన్నారు.



మంగళవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌కు సాయుధదళాల పతాకం అమర్చుతున్న కేంద్రీయ సైనిక బోర్డు కార్యదర్శి హెచ్‌సింగ్

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించం: సజ్జల

>> చేసేందుకు సీఎం జగన్ చర్యలు తీసుకున్నారన్నారు. పోతిరెడ్డిపాడు నుంచి రోజు మూడు టీఎం సీలు లిఫ్టింగ్ చేసే ప్రయత్నం చేస్తే ఎన్జీటీలో కేసువేసి చంద్రబాబు అడ్డుకున్నారన్నారు. హంద్రీ నీవా,వెలిగొండ పనులను సీఎం జగన్ పూర్తి చేస్తున్నారన్నారు.ఐదు మెడికల్ కళాశాలలు, కాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లు రాయలసీమకు వస్తున్నాయని చెప్పారు. చంద్రబాబ తిరిగి అధికారంలోకి వచ్చేది లేదన్నారు.పోలవరం పూర్తి చేసేది లేదన్నారు.ఈ ప్రాజెక్టను తమ ప్రభుత్వమే పూర్తి చేస్తోందన్నారు. ఇప్పటికి రాజధాని,హైకోర్టు అమరావతిలోనే ఉందన్నారు. కర్నూలులో హైకోర్టు పెట్టాలన్నది తమ ప్రభుత్వ విధానమన్నారు.

## దేవినేని అవినాష్‌పై ఐటి గురి

>> దేవీలు భారీగా సాగిన నేపథ్యంలో తగిన రీతిలో ఆదాయపు పన్ను చెల్లింపు,వివరాలు ఇవ్వలేదని ఐటి శాఖ ఆరోపణ. ఈ నేపథ్యంలో ఐటి శాఖ ఉభయ తెలుగురాష్ట్రాల్లో 36 చోట్ల దాడులు నిర్వహించింది.ఈ క్రమంలో విజయవాడలోని గుణదల లోని ఆయన నివాసంలో ఉదయం 6.30గంటల నుంచి సోదాలు సాగించారు.ఈ దాడుల సందర్భంగా ఐటి అధికారులు అడిగిన మేరకు అవసరమైన పత్రాలు,సమాచారాన్ని అవినాష్ అందించారంటున్నారు. జూబ్లీహిల్స్ లోని సుబ్బిరామిరెడ్డి ఇంట్లో ఐటీ అధికారులు తనిఖీల సం దర్భంలో ఆయన భూమిని అవినాష్ నుంచి తీసుకున్నట్లు ఐటి అధికారులు గుర్తించారు. హైదరాబాద్, విజయవాడతో పాటు నెల్లూరులోను వంశీరామ్ బిల్డర్స్ సంస్థకు చెందిన సీఈవో,డైరెక్టర్లు.పెట్టుదారుల కార్యాలయాలు, ఇళ్ళలో సోదాలు జరుగుతున్నాయి.ఈ తనిఖీల్లో 20కిపైగా బృందాలు పాల్గొంటున్నాయి, కొన్ని వ్యాపారపరమైన ఆర్థిక లావాదేవిలకు సంబంధించి గన్నవరం శాసనసభ సభ్యుడు వంశీ, ఆయన బంధువుల ఇళ్ళలోను ఐటి దాడులు జరిగాయంటున్నారు. ఐటి అధికారులు అవినాష్‌ను ఇంటి నుంచివెలుపలకు పంపాలనిఆందోళనకారులు కోరారు. సీఎం జగన్‌కు అనుకూల నినాదాలు చేసారు.

## దేశాన్ని తీర్చిదిద్దిన ఘనత అంబేద్కర్‌దే

>> కార్యాలయంలోని బాబా సాహేబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్ని ఆదర్శ నీయంగా తీసుకున్నాయన్నారు.రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. విజయవాడ నగరంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని,స్మృతి వనాన్ని,అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా ఈ ప్రదేశాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ఈ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయంగా ఈ విగ్రహం రూపుదిద్దుకుంటున్నట్లు తెలిపారు.అంబేద్కర్ ఆశించినట్లుగానే మహిళాభ్యున్నతికి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు అక్షర సాయుధంగా ఉండే విధంగా విద్యను అందిస్తున్నామన్నారు.పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఉన్నత విద్యవరకు అత్యున్నత విద్యను పేదలకు అందుబాటులోకి తెచ్చారు.అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాము సాయిదాను తీసుకుని వచ్చినట్లు తెలిపారు.ఆరు కేటగిరిలుగా అమలు చేస్తున్న నూతన విద్యావిధానంలో పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకుని వచ్చామన్నారు. ఎస్సీ,ఎస్సీ,బీసీ,మైనార్టీలకు,మహిళలకు ప్రభుత్వం లోను, స్థానిక సంస్థల్లోను అత్యధిక ప్రాధాన్య తను ఇచ్చినట్లు తెలిపారు. సీఎం జగన్‌తో పాటుగా మంత్రులు పినిపె విశ్వరూప్, మేరుగ నాగార్జునరెడ్డి, పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి. టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బలపడిన అల్పపీడనం

>> ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారుతోందని, ఇది మరింత బలపడి గురువారం ఉదయానికి నైరుతి బంగాళాఖాతంలో ఉత్తర తమిళనాడు-దక్షిణ కోస్తాంధ్ర తీరాల మధ్య తుఫాన్‌గా రూపాంతరం చెందుతుందని భారత వాతావరణశాఖ హెచ్చరించింది. దీని ప్రభావంతో గురువారం నుంచి మూడు రోజుల పాటు దక్షిణ కోస్తాలోని ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## నేడు విజయవాడలో జయహో బిసి

>> స్పష్టం చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది.56వరకు బిసి,బిసి ఉపకులాల న్యాయం చేసేందుకు ప్రత్యేక ఆర్థికసంస్థలు ఏర్పాటు చేసింది. ఎన్నికలకు ముందు ఏలూరులో బీసీ డిక్లరేషన్ సందర్భంగా ఇచ్చిన ఎన్నో ప్రయోజనాలు కల్పించిన సీఎం జగన్‌కు అభినందనలు తెలుపనున్నది.ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగే బిసి మహాసభకు సంబంధించి బీసీ వర్గాలకు చెందిన రాష్ట్రమంత్రులు,ఎంఎల్‌ఏలు,ఎంఎల్‌సీలు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.వీరికి మద్దతుగా బిసి వర్గాల నాయకులు ఏర్పాట్లుకు స్వయంగా చేస్తున్నారు.సభా ఏర్పాట్లులో వైకాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీనేత విజయసాయిరెడ్డి చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా వివిధ జిల్లాల నుండి వచ్చే వాహనాలను మళ్ళించనున్నామని విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా ఇప్పటికే సమాచారాన్ని వెల్లడించారు.హైదరాబాద్ నుండి విశాఖపట్నం,విశాఖ నుండి హైదరాబాద్ వైపుకు వెళ్ళే భారీ,మధ్య తరహా రవాణా వాహనాల రాకపోకల మళ్లింపులు చేస్తున్నట్లు తెలిపారు.వాహనాలను ఇబ్రహీం పట్నం వద్ద నుండి జి.కొండూరు,మైలవరం,నూజివీడు,హనుమాన్‌జంక్షన్ వైపుకు ఇరువైపులా మళ్ళించబడతాయని స్పష్టం చేశారు.విశాఖ నుండి చెన్నై,చెన్నై నుండి విశాఖ వైపుకు భారీ,మధ్యతరహా వాహనాల రాకపోకల మళ్ళింపులు చేస్తున్నారు.వాహనాలను హనుమాన్‌జంక్షన్ బైపాస్ మీదుగా గుడివాడ,పామర్రు, అవనిగడ్డ,రేపల్లె,బాపట్ల,చీరాల,త్రోవగుంట,ఒంటోలు జిల్లాల మీదుగా ఇరువైపులా మళ్ళించనున్నామన్నారు.గుంటూరు నుండి విశాఖ,విశాఖ నుండి గుంటూరు వైపుకు భారీ,మధ్య తరగతి వాహనాల రాకపోకల మళ్ళింపులు గుంటూరు నుండి విశాఖపట్నం వెళ్లే వాహనాలను బుడంపాడు వద్ద,తెనాలి,వేమూరు, కొల్లూరు,వెల్లటూరు జంక్షన్,పెనుమూడి బ్రిడ్జి మీదుగా అవనిగడ్డ,పామర్రు,గుడివాడ,హనుమాన్‌జంక్షన్ మీదుగా విశాఖకు ఇరువైపులా మళ్ళిస్తామన్నారు.చెన్నై నుండి హైదరాబాద్,హైదరాబాద్ నుండి చెన్నై వైపుకు భారీ,మధ్యతరహా రవాణా వాహనాల రాకపోకలు విషయంలోను జాగ్రత్తలు తీసుకున్నారు.చెన్నై నుండి హైదరాబాద్ వైపుకు వెళ్ళే వాహనాలు మేదరమెట్ల,అద్దంకి,పిడుగురాళ్ళ,నడకుడి,మిర్యాలగూడ,నల్గొండ,నార్కట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళాలని పేర్కొన్నారు.విజయవాడలో వాహనాల రాకపోకల మళ్ళింపులుకు సంబంధించి వివరాలు తెలుపుతూ విశాఖ నుండి వచ్చే ఆర్టీసి బస్సులు రామవరప్పాడు రింగు,మహానాడు జంక్షన్, నోవోటెల్ హోటల్ వద్ద బెంజి సర్కిలు పాత ఫ్లై ఓవర్ మీదుగా,స్క్రూబ్రిడ్జి,వారధి జంక్షన్ నుండి పియన్‌బిఎస్‌కు వెళ్ళాలని తెలిపారు.మచిలీపట్నం నుండి వచ్చే ఆర్టీసి బస్సులు తాడిగడప నుండి 100 అడుగుల రోడ్డు,ఎనికేపాడు,ప్రసాదంపాడు,రామవరప్పాడు రింగు,మహానాడు జంక్షన్,నోవోటెల్ హోటల్ వద్ద బెంజి సర్కిలు పాత ఫ్లై ఓవర్ మీదుగా స్క్రూబ్రిడ్జి,వారధి జంక్షన్ నుండి పియన్‌బియస్‌కు వెళ్ళాలని తెలిపారు.పియన్‌బియస్ నుండి విశాఖ వెళ్ళే ఆర్టీసి బస్సులు,పిసిఆర్ జంక్షన్,ప్రకాశం విగ్రహం జంక్షన్,కుడివైపుకు తిరిగి,పాత గవర్నమెంట్ ఆస్పత్రి రోడ్డు,ఏలూరు లాకులు,జియస్‌రాజు రోడ్డులో సీతన్నపేట సిగ్నల్ జంక్షన్ వద్ద నుండి బిఆర్టీస్ రోడ్డులో శారద కళాశాల జంక్షన్,ఫుడ్ జంక్షన్,పడవల రేవు జంక్షన్,గుణదల,రామవరప్పాడు రింగ్,విశాఖ వైపుకు వెళ్ళాలని తెలిపారు.పియన్‌బిఎస్ నుండి మచిలీపట్నం, గుడివాడ వెళ్ళే ఆర్టీసి బస్సులు పిసిఆర్ జంక్షన్ ఆర్టీసి వై జంక్షన్,చల్లపల్లి బంగ్లా,హనుమాన్‌పేట,ఏలూరు లాకులు,రామవరప్పాడు రింగ్ వద్ద నుండి ఎనికేపాడు జంక్షన్ వద్ద నుండి తాడిగడప 100 అడుగుల రోడ్డు మీదుగా వెళ్ళాలని పేర్కొన్నారు.బెంజి సర్కిల్ నుండి బందరు రోడ్డు మీదాఉగా పిసిఆర్ వైపుకు వెళ్ళే ఆర్టీసి సిటీ బస్సులు బెంజి సర్కిల్ నుండి ఫకీరుగూడెం జంక్షన్,స్క్రూబ్రిడ్జి,వారధి జంక్షన్,పియన్‌బియస్‌కు చేరుకోవాలన్నారు.పియన్‌బిస్ సిటీ బస్ టెర్మినల్ నుండి ఇబ్రహీంపట్నం వెళ్ళే సిటీ బస్సులు పియన్‌బియస్ మధ్య గేటు నెం.5 నుండి రాజీవ్ గాంధీ పార్క్,కనకదుర్గా ఫ్లై ఓవర్,స్వాతి జంక్షన్ నుండి ఇబ్రహీంపట్నం వైపుకు వెళ్ళాలని తెలిపారు.బెంజి సర్కిల నుండి బందరు రోడ్డపై పోలీస్ కంట్రోల్ రూం వరకు,పోలీస్ కంట్రోల్ రూం నునండి బెంజి సర్కిల్ వరకు బిసి గర్జనకు వచ్చే వాహనాలు తప్ప ఏ విధమైన ఇతర వాహనాలను అనుమతించమన్నారు. రూట్ నెం.5లో బిసి మహాసభకు వచ్చే వాహనాలను మాత్రమే అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు.విజయవాడ ఏలూరు రోడ్డు సీతారామపురం సిగ్నల్ జంక్షన్(దీప్తి జంక్షన్) నుండి ఆర్‌టిఏ జంక్షన్ వరకు (ఈట్ స్ట్రీట్ వైపుకు) బిసి మహాసభకు వచ్చే వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు.విజయవాడ శిఖామణి సెంటర్ నుండి చుట్టుగుంట సెంటరు,వాటర్ ట్యాంక్ రోడ్డు లోనికి బందరు రోడ్డు వైపుకు ఏ విధమైన వాహనాలను అనుమతించమని పేర్కొన్నారు. పార్కింగ్‌కు సంబందించి.మంత్రులు,యంపిలు,యంఎల్‌ఏలు, యం యల్‌సిలు, బిసి కార్పొరేషన్ చైర్మన్ల కార్లు సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకోవాలని,ఎన్టీఆర్ జిల్లా,కృష్ణాజిల్లా నుండి వచ్చే బస్సులు పిడబ్ల్యుడి గ్రౌండ్‌లోను,గుంటూరు,పల్నాడు,బాపట్ల,ప్రకాశం, నెల్లూరు,తిరుపతి,చిత్తూరు,అన్నమయ్య,వైఎస్‌ఆర్, నంద్యాల జిల్లాల నుండి వచ్చే బస్సులు సిద్ధార్థ పబ్లిక్ స్కూలు గ్రౌండ్ లోను,కర్నూలు,అనంతపురం,శ్రీ సత్యసాయి జిల్లాల నుండి వచ్చే బస్సులు సిద్ధార్థ మేనేజ్‌మెంట్ గ్రౌండ్ లోను,పార్వతీపురం,మన్యం,అల్లూరి సీతారామరాజు,విశాఖ,అనకాపల్లి,కాకినాడ,తూర్పు గోదావరి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ,పశ్చిమ గోదావరి,ఏలూరు జిల్లాల నుండి వచ్చే బస్సులు బిఆర్‌టిఎస్ రోడ్డులో పార్కింగ్ ఏర్పాట్లు చేసారు. మంత్రులు,యంపిలు,యంయల్‌ఏలు,యంయల్‌సిలు,బిసి కార్పొరేషన్ చైర్మన్ల కార్లు ఇందిరా గాంధి స్టేటడియం ఎదురుగా ఉన్న పోలీస్ గ్రౌండ్‌లో పార్కింగ్ సదుపాయాన్ని కల్పించామని, పోలీస్ కమీషనర్ కార్యాలయం సమీపంలోని సిఎస్‌ఐ చర్చిలో కూడ పార్కింగ్ సదుపాయం కల్పించామని తెలిపారు.విశాఖ వైపు నుండి వచ్చే బస్సులు రామవరప్పాడు రింగ్ వద్ద కుడి వైపుకు తిరిగి గుణదల మీదుగా పడవల రేవు,చుట్టుగుంట,దీప్తి జంక్షన్ వద్ద ఎడమ వైపుకు తిరిగి,పుష్పహోటల్,రెడ్ సర్కిల్,శిఖామణి సెంటర్ మధ్యలో స్టేడియం గేటు నెం.5 వద్ద వాహనాలను దిగి,వారి వాహనాలను శిఖామణి సెంటరు వద్ద ఎడమకు తిరిగి మెట్రో జంక్షన్,చుట్టుగుంట పడవల రేవు,గుణదల,ఇయస్‌ఐ రోడ్డు కటింగ్ వద్ద యు టర్న్ తీసుకొని ఇయస్‌ఐ బస్టాప్ వద్ద ఎడమకు తిరిగి డెంటల్ కాలేజి రోడ్డు,లయోలా కళాశాల మెయిన్ గేటు నుండి కళాశాల మైదానంలో పార్క్ చేసుకోవాలన్నారు.తూరు ్ప,పశ్చిమ గోదావరి వైపు నుండి వచ్చే బస్సులు రామవరప్పాడు రింగ్ వద్ద కుడి వైపుకు తిరిగి గుణదల మీదుగా పడవల రేవు,చుట్టుగుంట దీప్తి జంక్షన్ వద్ద ఎడమ వైపుకు తిరిగి పుష్పహోటల్,రెడ్ సర్కిల్,శిఖామణి సెంటరు మధ్యలో స్టేడియం గేట్-5 వద్ద వాహనాలు దిగి,వారి వాహనాలను శిఖామణి సెంటరు వద్ద ఎడమకు తిరిగి మెట్రో జంక్షన్,చుట్టుగుంట,అల్లూరి సీతారామరాజు వంతెన,గులాబీతోట టర్నింగ్,మధురానగర్ జంక్షన్ వద్ద బిఆర్టీయస్ రోడ్డులో పార్క్ చేసుకోవాలన్నారు.108 అంబులెన్స్,ఇతర అత్యవసర వాహనాలు నగరంలో ఏ మార్గంలోనైనా వెళ్ళవచ్చిన వాటిని అనుమతించాలని సిబ్బందికి ఆదేశాలిచ్చామన్నారు.హైదరాబాదు నుండి వచ్చే కార్యకర్తలు బస్సులు,ఆటోలు కనకదుర్గా ఫ్లై ఓవర్ మీదుగా వచ్చి పియన్‌బియస్,కృష్ణలంక పోలీస్‌స్టేషన్,బందరు కాలువ వంతెన దాటిన తర్వాత బందర్ లాకుల సెంటర్,రాఘవయ్య పార్క్ జంక్షన్,డిసిపి బంగ్లా,స్టేట్ గెస్ట్ హౌస్ మధ్యలో దిగి,వారి వాహనాలను స్వరాజ్య మైదానంలో పార్కింగ్ చేసుకోవాలన్నారు.మచిలీపట్నం,గుడివాడ వైపు నుండి వచ్చే కార్యకర్తల బస్సులు బెంజి సర్కిలు,బందరు రోడ్,డివి మేనార్ జంక్షన్,వెటర్నరీ జంక్షన్,దండమూరి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం వద్ద కార్యకర్తలను దింపి, బస్సులను స్వరాజ్య మైదానంలో పార్క్ చేసుకోవాలని తెలిపారు.గుంటూరు వైపు నుండి వచ్చే కార్యకర్తల బస్సులు కనకదుర్గా వారధి,నేతాజీ బ్రిడ్జి జంక్షన్,స్క్రూబ్రిడ్జి,బెంజి సర్కిలు నుండి ఎడమ వైపుకు బందర్ రోడ్ లోకి ప్రవేశించి వెటర్నరీ జంక్షన్ వరకు వచ్చి అక్కడ దిగి వారి వాహనాలను నేతాజీ బ్రిడ్జి జంక్షన్,స్క్రూబ్రిడ్జి,బెంజి సర్కిలు,నిర్మలా జంక్షన్, పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్,సిథ్ధార్థ పబ్లిక్ స్కూలు గ్రౌండ్ నందు పార్క్ చేసుకోవాలన్నారు. గుంటూరు వైపు నుండి వచ్చే కార్యకర్తల బస్సులు కనకదుర్గా వారధి,నేతాజీ బ్రిడ్జి జంక్షన్,స్క్రూబ్రిడ్జి,బెంజిసర్కిల్ నుండి ఎడమ వైపుకు తిరిగి బందరు రోడ్ లోకి ప్రవేశించి వెటర్నరీ జంక్షన్ వరకు వచ్చి అక్కడ దిగి కుడి వైపుకు తిరిగి బందర్ రోడ్‌లో పివిపి జంక్షన్ వద్ద ఎడమ వైపుకు తిరిగి ఆర్‌ఆర్ దర్బార్ వద్ద కుడి వైపుకు తిరిగి సిథ్ధార్థ పబ్లిక్ స్కూలులో పార్క్ చేసుకోవాలన్నారు.బిసి మహాసభకు వచ్చిన ఏ వాహనాలను నగరంలోని రోడ్లపై నిలపకుండ,ప్రజల రాకపోకలకు అసౌకర్యం కల్గకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ సభలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు బిసి మంత్రులు బొత్స సత్యనారాయణ,జోగి రమేష్,చెన్నుబోయిన శ్రీనివాస వేణుగోపాల్ కృష్ణ(వేణు),పినిపె విశ్వరూప్,కారుమూరి నాగేశ్వరరావు,ధర్మాన ప్రసాదరావులు స్వయంగా చూసుకుంటున్నారు.సభ ప్రాంగణంలో లక్షమంది వరకు కూర్చునేందుకు ఏర్పాట్లు చేసారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:06/12/22

DAY - SINGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 358967
2nd Prize Rs.7000/- 24120
3rd Prize Rs.3500/-
01874 20696 36034 42710 44048
46424 49157 52628 52901 76742
4th Prize Rs.200/-
0602 0853 1042 1255 5689 6652 7044
7048 8248 8354
5th Prize Rs.100/-
1078 1200 1327 1473 2927 7054 7073
7114 9690 9704
6th Prize Rs.50/-
0278 1954 3256 5047 6333 7655 9250
0419 2017 3285 5077 6350 7990 9282
0527 2024 3347 5187 6378 8029 9353
0550 2278 3526 5404 6379 8165 9418
0657 2314 3606 5611 6418 8294 9423
0915 2446 3612 5612 6509 8304 9604
0956 2463 3799 5640 6555 8566 9634
1296 2684 3817 5697 6731 8575 9654
1311 2753 4006 5765 6740 8580 9701
1422 2797 4024 5886 6918 8658 9951
1548 2835 4057 5920 6972 8933
1696 2840 4231 6052 7124 8955
1758 2907 4280 6158 7141 9042
1760 3219 4329 6181 7359 9055
1906 3232 4585 6201 7521 9090

DAY - KUIL SERIES Dr No:164
1st Prize Rs.100000/- 943285
2nd Prize Rs.7000/- 02042
3rd Prize Rs.3500/-
04102 07946 31181 37625 44483
73617 74712 75211 77158 94539
4th Prize Rs.200/-
0080 1285 1577 2639 3876 5812 6469
6497 9477 9504
5th Prize Rs.100/-
0396 1345 3400 5224 5563 6163 6527
7921 9653 9685
6th Prize Rs.50/-
0002 2091 3105 4783 6655 7708 9426
0197 2113 3252 5028 6663 7852 9517
0328 2250 3287 5119 6729 8188 9537
0424 2272 3344 5189 6747 8405 9579
0511 2313 3423 5204 6810 8463 9655
0705 2319 3433 5267 6846 8540 9682
0811 2461 3602 5347 7100 8641 9684
0934 2464 3635 5348 7124 8646 9720
1050 2501 3795 5350 7142 8716 9776
1109 2586 3878 5898 7167 8773 9784
1169 2600 3965 6099 7229 9020
1324 2701 3982 6123 7297 9211
1367 2746 4431 6256 7375 9268
1547 2880 4458 6356 7511 9277
1911 2933 4475 6630 7626 9406

### ROSA DEER SUPER TUESDAY
DrawDate on:06/12/22

DAY - ROSA SERIES Dr No:164
1st Prize Rs.100000/- 897643
2nd Prize Rs.7000/- 81650
3rd Prize Rs.3500/-
04738 06144 16683 17128 24351
31365 35166 50593 57444 73844
4th Prize Rs.200/-
1209 1504 3233 4048 4426 6008 6685
7150 8187 8863
5th Prize Rs.100/-
0324 0364 1330 3251 3644 3721 4885
7641 8142 8213
6th Prize Rs.50/-
0016 1138 2078 4026 5686 7639 8840
0100 1150 2595 4087 5740 7722 8874
0158 1163 2624 4176 5912 7749 9408
0172 1230 2696 4373 5975 7891 9443
0331 1298 2917 4461 6411 7959 9530
0426 1346 2941 4594 6419 7975 9546
0487 1353 2989 4630 6424 8170 9570
0569 1568 2999 4788 6449 8212 9807
0644 1613 3011 4839 6465 8338 9989
0739 1719 3158 4989 6634 8339 9995
0827 1804 3399 4999 6704 8471
0979 1823 3631 5140 6766 8508
1009 1850 3690 5424 7056 8714
1042 1865 3837 5617 7148 8756
1096 1902 3986 5651 7579 8838

DAY - DEER SERIES Dr No:164
1st Prize Rs.100000/- 133754
2nd Prize Rs.7000/- 76355
3rd Prize Rs.3500/-
00458 05854 27618 49605 49897
67746 85213 89980 94597 94632
4th Prize Rs.200/-
1650 2282 2466 3688 4046 4056 4338
6993 7783 8075
5th Prize Rs.100/-
0217 2642 2933 2941 3429 4787 5487
7396 7739 8392
6th Prize Rs.50/-
0156 1379 2900 4165 6266 7586 8620
0207 1400 2926 4377 6325 7619 8758
0278 1466 3169 4385 6336 7630 8855
0383 1475 3195 4582 6479 7777 9354
0454 1510 3247 4685 6529 7877 9431
0519 1658 3343 4690 6614 7880 9482
0634 1853 3409 4831 6638 7891 9729
0927 1860 3459 5027 6690 8004 9817
0960 1861 3474 5206 6694 8150 9859
0992 2259 3537 5240 6890 8166 9900
1089 2267 3705 5544 6931 8292
1097 2394 3736 5671 7027 8383
1262 2665 3786 5837 7259 8402
1267 2817 3911 5994 7419 8415
1378 2879 3970 6127 7444 8511

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:06/12/22

DAY - THANGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 816137
2nd Prize Rs.7000/- 04174
3rd Prize Rs.3500/-
00324 02308 40717 53820 61618
71530 78719 89955 91893 93018
4th Prize Rs.200/-
3198 4428 5727 6745 7089 7129 7160
7735 9806 9993
5th Prize Rs.100/-
0412 0825 1323 1449 3013 3161 4862
5354 5363 6105
6th Prize Rs.50/-
0151 2231 3561 4907 6168 7670 9419
0168 2297 3563 4920 6192 7793 9478
0276 2397 3734 4947 6308 8005 9507
0641 2430 3960 5021 6342 8016 9508
0818 2848 3999 5060 6553 8153 9553
1019 2974 4086 5070 6636 8161 9661
1024 2975 4166 5314 6825 8299 9669
1223 2982 4287 5336 7025 8314 9716
1335 3024 4488 5384 7032 8332 9901
1480 3169 4547 5688 7052 8335 9944
1567 3201 4550 5779 7063 8458
1698 3211 4594 5865 7180 8630
1747 3220 4718 5879 7204 8649
1808 3223 4736 6052 7465 9064
2038 3406 4844 6120 7668 9234

DAY - VAIRAM SERIES Dr No:23
1st Prize Rs.50000/- 252978
2nd Prize Rs.7000/- 52323
3rd Prize Rs.3500/-
01672 05416 09752 52253 54194
74124 87053 88948 89002 91802
4th Prize Rs.200/-
1207 1340 1346 2013 3287 3964 5713
6634 7602 8665
5th Prize Rs.100/-
0256 0660 4092 4112 4712 4746 6709
7882 7916 7973
6th Prize Rs.50/-
0167 1552 3634 5034 6469 7720 9440
0234 1716 3758 5079 6530 7738 9728
0274 1745 3856 5125 6536 7758 9745
0337 1955 3973 5140 6642 7899 9749
0529 1984 4026 5167 6792 8011 9794
0555 2301 4111 5275 6876 8352 9819
0765 2411 4278 5400 7014 8418 9903
0792 2429 4378 5535 7038 8465 9940
0893 2507 4522 5620 7067 8482 9947
1008 2584 4881 5689 7137 8532 9981
1109 2747 4899 5715 7264 8537
1301 3007 4907 5920 7326 8575
1356 3038 4985 5984 7541 8819
1413 3088 5005 6361 7573 9045
1506 3214 5014 6462 7645 9307

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:06/12/22

DAY - NALLANERAM SERIES Dr No:164
1st Prize Rs.50000/- 333750
2nd Prize Rs.7000/- 65572
3rd Prize Rs.3500/-
02857 07998 17663 21209 40183
48526 62352 65159 70809 83573
4th Prize Rs.200/-
0232 1688 1774 2805 3761 4956 5838
7670 7902 8781
5th Prize Rs.100/-
0403 0631 1032 1279 5442 6111 7214
7378 9135 9463
6th Prize Rs.50/-
0020 1334 2133 3204 4881 6648 9253
0075 1335 2179 3309 4921 6797 9291
0147 1364 2389 3535 5214 6823 9383
0186 1366 2429 3552 5934 6836 9605
0265 1388 2540 3568 5981 6961 9656
0289 1397 2638 3622 6096 6985 9683
0301 1409 2777 3692 6107 7598 9693
0371 1628 2816 3937 6109 7997 9730
0412 1678 2841 4036 6113 8108 9776
0491 1805 2849 4213 6178 8116 9934
0707 1873 2881 4341 6207 8374
0931 1998 2949 4492 6428 8507
1027 1999 2975 4532 6489 8735
1051 2001 2979 4777 6524 8845
1265 2023 3148 4782 6573 8904

DAY - MANI SERIES Dr No:23
1st Prize Rs.50000/- 945640
2nd Prize Rs.7000/- 62819
3rd Prize Rs.3500/-
01531 28047 28425 31341 34532
36466 39730 39928 79132 86723
4th Prize Rs.200/-
1437 2051 2176 4205 4320 6816 7396
7679 9205 9612
5th Prize Rs.100/-
0584 1867 2156 3159 5857 7249 7301
8496 9077 9742
6th Prize Rs.50/-
0079 0921 2088 3575 5647 7809 9344
0162 0942 2124 3913 6031 7876 9380
0169 1026 2145 4074 6220 7926 9487
0245 1076 2351 4096 6412 7952 9508
0272 1091 2393 4122 6541 8234 9617
0330 1105 2588 4228 6725 8254 9647
0353 1115 2655 4270 6957 8385 9817
0435 1146 2749 4464 7091 8479 9827
0548 1549 2910 4510 7188 8720 9977
0600 1588 2984 4795 7248 8931 9998
0645 1654 3035 4933 7353 9011
0653 1723 3128 5145 7362 9072
0802 1790 3137 5195 7432 9118
0885 1919 3262 5275 7595 9248
0891 2078 3269 5308 7765 9336

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:06/12/22

DAY - KUMARAN SERIES Dr No:164
1st Prize Rs.50000/- 239672
2nd Prize Rs.7000/- 33752
3rd Prize Rs.3500/-
13525 14671 21261 26964 33968
43444 54350 67580 84582 94626
4th Prize Rs.200/-
0599 2841 3877 4364 4399 5361 5862
6384 8212 8731
5th Prize Rs.100/-
1059 2622 3586 4597 5276 5667 6089
7208 7226 9259
6th Prize Rs.50/-
0282 1391 3424 4575 5971 7473 9152
0365 1628 3441 4737 6040 7488 9182
0424 1957 3460 4919 6283 7533 9263
0528 2031 3461 5054 6329 7652 9402
0651 2087 3510 5056 6403 7724 9478
0744 2093 3739 5079 6451 7840 9579
0810 2148 3764 5196 6513 7874 9675
0918 2377 3817 5393 6567 7899 9815
0949 2686 3869 5497 6705 7923 9825
1004 2703 4045 5503 6949 7989 9958
1019 2730 4071 5693 6969 8137
1060 3220 4371 5698 7114 8193
1149 3243 4396 5794 7179 8612
1287 3344 4406 5880 7194 8779
1345 3405 4557 5963 7347 8877

DAY - VISHNU SERIES Dr No:164
1st Prize Rs.50000/- 632192
2nd Prize Rs.7000/- 52803
3rd Prize Rs.3500/-
18859 25563 26744 29998 40157
49180 53885 65937 76131 99203
4th Prize Rs.200/-
0332 1386 1445 3193 3284 6701 7029
7474 8844 9619
5th Prize Rs.100/-
0543 0730 1300 1886 2679 2790 4917
5557 5858 7892
6th Prize Rs.50/-
0134 1586 3526 5294 6431 7793 8712
0149 1652 3874 5331 6793 8078 8738
0460 1653 3915 5349 6889 8168 8747
0481 1760 3984 5418 6964 8252 9027
0597 1794 4105 5471 6979 8290 9249
0629 1903 4148 5736 6992 8343 9571
0648 1969 4198 5828 6993 8358 9777
0700 2216 4221 5886 7023 8376 9868
1049 2306 4387 5951 7153 8424 9907
1164 2383 4680 5996 7241 8507 9978
1225 2585 4731 6074 7485 8589
1228 2652 4746 6132 7694 8605
1425 2706 4981 6226 7759 8656
1474 2921 5055 6275 7763 8682
1526 2994 5076 6374 7771 8690

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:06/12/22

SWARNALAXMI SERIES Dr No:164
1st Prize Rs.50000/- 859534
2nd Prize Rs.7000/- 72505
3rd Prize Rs.3500/-
15558 26344 37116 37532 48642
59802 61408 72245 83304 94217
4th Prize Rs.200/-
0062 0390 1259 1813 4659 6367 6662
6909 7972 8831
5th Prize Rs.100/-
1791 2181 4757 4785 5404 6285 6371
7655 7830 9452
6th Prize Rs.50/-
0137 1300 2664 4391 5739 7251 8992
0199 1364 2759 4453 5802 7408 8995
0210 1383 2775 4555 5814 7634 9032
0248 1386 2815 4737 5993 7649 9040
0476 1397 2858 4772 6296 7663 9051
0538 1577 2940 4999 6325 7675 9586
0594 1606 2943 5231 6366 7765 9594
0707 1610 3028 5244 6457 7808 9692
0746 1840 3080 5302 6492 8220 9733
0813 1920 3528 5329 6512 8289 9799
0858 1992 3824 5334 6727 8488
0884 2024 4034 5336 6789 8648
0907 2498 4059 5618 6839 8661
1140 2522 4215 5686 6945 8730
1280 2526 4231 5705 7030 8890

DAY - LION SERIES Dr No:23
1st Prize Rs.50000/- 214170
2nd Prize Rs.7000/- 25225
3rd Prize Rs.3500/-
14558 25403 36185 47627 58457
69332 71859 82502 82794 93671
4th Prize Rs.200/-
0249 0484 1819 2145 3920 5551 7404
8666 9147 9701
5th Prize Rs.100/-
0118 3121 5367 5478 5860 6626 7633
8602 8693 9660
6th Prize Rs.50/-
0245 1584 2986 4992 6526 7600 9021
0332 1593 3164 5164 6587 7662 9032
0352 1748 3368 5243 6711 7813 9598
0391 1824 3446 5288 6860 7819 9638
0603 2016 3488 5427 6909 7908 9653
0918 2154 3512 5449 6965 7968 9704
1113 2156 3692 5532 7002 8006 9719
1133 2444 3785 5687 7028 8065 9781
1134 2466 3794 5755 7113 8105 9843
1150 2631 3994 5933 7142 8144 9954
1403 2824 4035 5968 7168 8211
1447 2833 4423 5980 7269 8401
1517 2850 4514 6056 7306 8807
1547 2947 4843 6289 7443 8824
1581 2972 4889 6388 7499 8972

## వారం - వర్జ్యం

**7-12-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి జ్యేష్ఠ

చతుర్దశి ఉ.06-51; కృత్తిక ఉ.10-03

వర్జ్యం తె.03-04 ల 04-46

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

**వృషభం:** కుటుంబ బాధ్యతలు తీరుతాయి. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. చిరు వ్యాపారులకు యథాతథం.

**కర్కాటకం:** సొంతింటి కల నెరవేరుతుంది. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**సింహం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**కన్య:** దేవాలయాలు సందర్శిస్తారు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**తుల:** ఆధ్యాత్మిక చింతన అలవడుతుంది. హోల్ సేల్ వ్యాపారులకు స్వల్ప నష్టం.

**వృశ్చికం:** క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు.

**మకరం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. సాహిత్య సభల్లో పాల్గొంటారు.

**కుంభం:** వ్యవసాయదారులకు బాగుంటుంది. ఆలోచనలు ఫలించే అవకాశం.

**మీనం:** నూతన వ్యక్తులతో పరిచయం. కళాకారులకు సన్మాన యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.06కోట్లు

మరణాలు-66.48 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 163

మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 11

మృతులు -0

# తిరుమల ఘాట్‌రోడ్ల పటిష్టతపై దృష్టి!

## రూ.9కోట్లతో రెండో ఘాట్‌లో రక్షణగోడలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలం కొండల్లో సప్తగిరులపై ఉన్న తిరుమలపుణ్యక్షేత్రానికి చేరుకునేందుకు ప్రధాన రోడ్డుమార్గాలుగా రెండుఘాట్‌రోడ్లు ఉన్నాయి. ఈ ఘాట్‌రోడ్లను ఇప్పటి అవసరాలకు అనుగుణంగా, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేవిధంగా అవసరమైన చర్యలు చేపట్టేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. ఇందుకోసం ఇటీవల జరిగిన పాలకమండలి సమావేశంలో తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌రోడ్డులో రక్షణగోడలు మరింత పటిష్టం చేసి, వాహనాలకు పూర్తి స్థాయి రక్షణ కల్పించే దిశగా నిర్ణయించింది, ఈ అభివృద్ధి పనులకు 9కోట్ల రూపాయలు నిధులు మంజూరుచేస్తూ తీర్మానం చేసింది. కొండపైకి ఉన్న ఘాట్‌రోడ్డు మార్గం సుమారు 18కిలోమీటర్లు. పూర్తిగా దట్టమైన కొండల నడుమ ఏర్పాటుచేశారు. తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్ రోడ్డును 1944లో స్వాతంత్ర్యం రాకముందే అప్పటి బ్రిటీష్ పాలకులు తిరుమలకు వచ్చే భక్తుల అవసరాలకు తగ్గట్లు మొదటిఘాట్‌రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డుపై కూడా ఇప్పటికీ చాలావరకు సుడులుతిరిగే మలుపుల వద్ద వాహనాలకు తగిన రక్షణ కల్పించే రక్షణగోడలు నిర్మాణం అవసరంఉంది. పటిష్టంగా ఇనుపరెయిలింగ్‌లను అమర్చిన టిటిడి వాహనాలు ఢీకొన్నా ఇప్పటికీ కొంతమేరకు అడ్డు కుని నిలువరిస్తోంది. రెండోఘాట్‌రోడ్డుపై టిటిడి ఇంజ



నీరింగ్ అధికారులు గత రెండు సంవత్సరాల క్రిందట రక్షణగోడల ఎత్తు పెంచింది. దీనివల్ల చాలావరకు కొండపైకి వచ్చే వాహనాలు ప్రమాదాలకు గురికాకుండా రక్షణ కల్పిస్తోంది. ఇంకా చాలావరకు ఈ ఘాట్‌రోడ్డుపై రక్షణ గోడలను మరింత పటిష్టం చేసేందుకు తాజాగా టిటిడి పాలకమండలి 9కోట్ల రూపాయలు నిధులు మంజూరుతో పనులు మొదలుకానున్నాయి. భారీ వరదలు వచ్చినా,తుఫాన్‌లు ఏర్పడినా, ప్రకృతివిపత్తులు సంభవిం చినా తట్టుకునేలా రెండోఘాట్‌రోడ్డుపై పటిష్టచర్యలకు సిద్ధమవుతోంది. తిరుమల ఘాట్‌రోడ్లపై ప్రతి మలుపు సుడులుతిరిగేలా ఉంటుంది. వాహనాలు నడిపే వాళ్ళు చాకచక్యంగా వ్యవహరించక తప్పదు.ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా కొండలను ఢీకొనడం, రెయిలింగ్‌లను ఢీ కొని కాల్వలోకి ఒరిగిపోవడం జరుగుతుంది. గత ఏడాది నవంబర్,డిసెంబర్‌లో కురిసిన భారీ వరదలకు కొండ ల్లోంచి వరదనీరు రావడంతో చాలావరకు రోడ్డుపూర్తిగా ధ్వంసమైంది. రక్షణగోడలు కూడా పడిపోయాయి. తిరుమ లకు రవాణా స్తంభించిన విషయం విదితమే. ఇప్పటికే ఐఐటి నిపుణుల హెచ్చరికలు, సూచనలతో రెండు ఘాట్ రోడ్లను పూర్తిస్థాయిలో పటిష్టంగా నిర్మించే దిశగా టిటిడి కార్యాచరణ సిద్ధంచేసింది. గత ఏప్రిల్‌లోనే ఇందుకు టిటిడి ఘాట్‌రోడ్లపై మరమ్మతులు, ఆర్‌సిసిరోడ్లు నిర్మా ణం, క్రాష్‌బారియర్స్ తదితర పనులకు 35కోట్ల రూపా యలు వెచ్చించింది.

తిరుమల మొదటిఘాట్‌రోడ్డుపై చాలావరకు మలుపులు తిరిగే చోట రక్షణగోడలను, రెయిలింగ్‌లను పటిష్టంగా నిర్మించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తు న్నారు. తిరుమల నుంచి తిరుపతికి దిగే సమయంలో మొదట్లోనే నాలుగైదు మలుపులు దాటిన తరువాత మోకాళ్ళపర్వతం వరకు ఉన్న మలుపులు కొంత ఇబ్బంది కరంగా మారాయి. ఘాట్‌లో ఇక్కడ ఆర్టీసిబస్సులు, యాత్రికుల వాహనాలు తిరిగేందుకు (టర్న్ చేసుకోవడానికి) కొంత ఇబ్బందిగా ఉంది. ఇప్పుడు ఘాట్‌రోడ్లను పటిష్టం చేసే దిశగా టిటిడి చర్యలు తీసుకోవడం మాత్రం రానున్న రోజుల్లో ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనే దిశగా ముందుచూపుతో వ్యవహరిస్తున్నారనేది చెప్పవచ్చు.

## రాష్ట్రంలో అత్యధికంగా మాదక ద్రవ్యాలు పట్టివేత

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 2021-22 నడుమ దేశ వ్యాప్తంగా చూసుకుంటే అత్యధికంగా మాదక ద్రవ్యాలను పట్టుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.స్మగ్లింగ్ ఇన్ ఇండియా2021-22 పేరుతో అక్రమ రవాణాలు,మాదక ద్రవ్యాలకు సంబంధించి కేంద్రం ఒక నివేదికను విడుదల చేసింది.ఈ నివేదికను అనుసరించి ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో 18వేల కిలోల మాదక ద్రవ్యాలు, 10008కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు నివేదికలో వివరిం చింది.165టన్నుల ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు నివేదికలో పేర్కొంది. వీటి విలువ రూ.97కోట్లు ఉంటుందని పేర్కొంది.ఇదే సందర్భంలో తెలంగాణాలో 1000కిలోల డ్రగ్స్,మత్తు పదార్థాలు పట్టుబడినట్లు వివరించింది. దేశ వ్యాప్తంగా 2021-22లో కస్టమ్స్ విభాగం రూ.17,394కోట్లు విలువైన డ్రగ్స్,రెవెన్యూ ఇంటిలిజెన్స్ విభాగం రూ.20,064 కోట్లు విలువైన డ్రగ్స్ రూ.1,323 కోట్లు విలువైన బంగారం,విదేశి నగదు స్వాధీనం చేసుకున్నట్లు స్మగ్లింగ్ ఇన్ ఇండియా2021-22 నివేదికలో కేంద్ర ప్రభుత్వం వివరించింది. దేశ వ్యాప్తంగా ఏపీలో డ్రగ్స్, గంజాయి వినియోగంపై దాడులు నిర్వహించే సం దర్భంలో సంబంధిత యంత్రాంగం స్పందించి తీసుకున్న నిర్ణయాల వల్ల ఆశించిన రీతిలో ఫలితాలు లభించాయని కేంద్రం తెలిపింది.ఇందుకు సంబంధించి ఏపీ,తెలంగాణాలతో పాటు దేశమంతటా గంజాయి సాగు,రవాణాకు అవకాశం ఉన్న ప్రాంతాలపై కీలకంగా దృష్టి పెట్టినట్లు కేంద్రం తన నివేదికలో వివరించింది.

## వైస్ ఎంపిపి రామశేషు దారుణహత్య



బరాటం రామశేషు(ఫైల్)

**గార (శ్రీకాకుళం జిల్లా) డిసెంబరు 6 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా, గార మండల వైస్ ఎంపిపి, శ్రీకూర్మం మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ బరాటం రామశేషు మం గళవారం ఉదయం ఆరు గంటలకు హత్యకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రామశేషు దువ్వుపేట దగ్గర ఉన్న తన గ్యాస్ గొడౌన్ దగ్గరకు వెళ్లారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఆయనను అతి దారుణంగా హత్య చేశారు. మెడపై కత్తితో నరకగా ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. పంచాయతీలో మంచి పేరు ప్రతి ష్టలు ఉన్న ఈయన వైసిపి పార్టీలో ఉన్నారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గతంలో కూడా ఈయనపై హత్యాయత్నం జరిగింది. ఈయన మంచి ఉదార స్వభావం కలిగిన వ్యక్తి. ప్రజల దగ్గర మంచి పేరు ప్రతిష్టలు సం పాదించిన వ్యక్తి. ఈయన హత్యతో శ్రీకూర్మంలో విషాద ఛాయలు అలముకు న్నాయి.ఈయన తండ్రి బరాటం నాగేశ్వరరావు సర్పంచ్ గాను, ఎఎంసి చైర్మన్‌గా పదవులు నిర్వహించారు. ఈహత్య పట్ల శ్రీకూర్మంలోని చుట్టుప్రక్కల భయభ్రాం తులవుతున్నారు. వివిధ పార్టీ నాయకులు అక్కడకు చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గార పోలీసులు తెలిపారు.

## కొండలరాయుడి ఆలయంలో నేడు కార్తీకదీపోత్సవం

### రేపు పౌర్ణమి గరుడసేవ



**తిరుమల,డిసెంబరు 6ప్రభాత వార్త ప్రతినిధి:** కొండలరాయుడు ఏడుకొండల శ్రీవేం కటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సాయం త్రం వైభవంగా సాలకట్ల కార్తీక పర్వ దీపోత్సవం నిర్వహిస్తు న్నారు. కార్తీకపౌర్ణమిన సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తిచేసిన తరువాత ఈ దీపోత్సవం జరుగుతుంది. సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 8గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవా యిద్యాలతో ఊరేగింపుగా విమానప్రదక్షణం చేస్తూ, ఆనందనిలయంలో గోవిందు నికి హారతి ఇస్తారు. ఆ తరువాత వరుసగా గర్భాలయంలో అఖండం, కులశేఖర పడి, రాముల వారిమేడ, ద్వారపాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామిసన్నిధి, వకుళమాత, బంగారుబావి, కల్యాణమం డపం, సభఅర, తాళ్ళపాక అర, భాష్యకార్ల సన్నిధి, మహాద్వారం, బేడి ఆంజనేయ స్వామి ,వరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి ఇలా వరుసగా నేతి దీపాలను వెలిగించి ఏడుకొండల్లో కార్తీక దీపశోభ నెల కొల్పుతారు. బుధవారం సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దుచేశారు.కాగా 8వతేదీ గురువారం సాయంత్రం 7గం టలనుంచి 9 వరకు ఆలయ మాఢవీధుల్లో స్వామివారి గరుడసేవ జరుగుతుంది.

## అంతర్ కళాశాల కబడ్డీ పోటీలు ప్రారంభం



కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల మహిళా కబడ్డీ పోటీల ప్రారంభిస్తున్న ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ తదితరులు

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళా ఆటగాళ్ళే రాష్ట్రానికి క్రీడారంగంలో అత్యం త కీర్తిప్రతిష్టలను తీసుకుని వచ్చారని ఉమ్మడి కృష్ణాజిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి సభ్యులి సభ్యులు డాక్టర్ మొండితోక అరు ణ్‌కుమార్ అన్నారు.బ్యాడ్మింటన్,కబడ్డీ.క్రికెట్, హాకీ తదితర క్రీడా రంగాల్లో అత యంత ప్రతిభతో మహి ళలు ఆడి రాష్ట్రానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపును తీసుకుని వచ్చారన్నారు.నందిగామ కెవిఆర్ కాలేజీలో కృష్ణా విశ్వవిద్యాలయం అంతర కళాశాల మహిళా కబడ్డీ పోటీలు మంగళవారం ఆయన ప్రారం భించారు.ఈ సందర్భంగా కళాశాల పాలక వర్గం అధ్యక్షుడు,ప్రముఖ న్యాయవాది యర్రంరెడ్డి బాబురావు అధ్యక్షన జరిగిన సభాకార్యక్రమంలో ప్రసంగిస్తూ మహిళా కబడ్డీలో నందిగామ అంత ర్జాతీయ ఖ్యాతి ఉందన్నారు.ఇక్కడ నుంచి తయా రైన మహిళా కబడ్డీ క్రీడామణులు అంతర్జాతీయ పోటీల్లో రాణించిన ఘట్టాలు మంచి స్మృతుల న్నారు.తిరిగి నందిగామలో మహిళా కబడ్డీ ఆట గాళ్ళు అంతర్జాతీయ స్థాయిలో రాణించడాని సహ కరిస్తామన్నారు.స్థానికంగా మహిళా కబడ్డీతో పాటు విమెన్ క్రికెట్ పట్ల ఆసక్తి ఉన్నవారిని ప్రోత్సహి స్తామన్నారు.పోలీసు రి క్ర్యూట్‌మెంట్‌కు సిద్ధప డుతున్న యువతీ,యువకులకు తాము స్వయంగా శిక్షణా సంస్థను నిర్వహిస్తున్నామన్నారు.ఇక కెవిఆర్ కళాశాల ఎంతో మంది జాతీయ,అంతరా ్తీయ క్రీడాకారులను అందించిందన్నారు.కళాశాల వ్యాయ మ అధ్యాపకుడే జాతీయ స్థాయి క్రీడారుడుగాను, కోచ్‌గాను రాణించడం ముదావహమన్నారు.కళాశాల పాలక వర్గ ఉపాధ్యక్షులు వెచ్చా ఉమామహేశ్వర గుప్తా, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయప్ప, వ్యా యమ విద్యాశాఖ అధిపతి డాక్టర్ వాసిరెడ్డి నాగేశ్వ రరావు,ఆంగ్ల అధ్యాపకులు యు.వాసుదేవరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ పోటీలో విశ్వవిద్యాలయం పరిధిలోని 12 మహిళా కబడ్డీ జట్లు పాల్గొంటున్నాయి,లీగ్ కమ్ నాకావుట్ పద్ధతిలో ఈ పోటీలు జరుగుతున్నాయి,

## ప్రభుత్వంతో చర్చలకు నో అన్న ఉద్యోగ సంఘాలు

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** సీపీఎస్ రద్దు,నూతన పెన్షన్ విధా నంపై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వ సంఘాలను ఆహ్వానించింది.పెన్షన్ విధానానికి సంబంధించి సీపీఎస్‌ను రద్దు చేయాలని,పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ చేసాయి.తమ డిమాండ్‌కు అనుగుణంగా స్పందించకుండా ప్రత్యామ్నయ పెన్షన్ విధానం,తదితర ఆప్షన్‌లంటూ చర్చలకు ఆహ్వానిస్తే వచ్చేది లేదని ఉద్యోగ సంఘాలు తెల్చిచెప్పాయి.ఎన్నికల వాగ్ధానంగా సీఎం జగన్ ఇచ్చిన హామీకి అనుగుణంగా సీపీఎస్ రద్దు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.గతంలో ఇదే అంశంపై ఉద్యోగులు తమ వైఖరిని స్పష్టం చేయడంతో ప్రభుత్వంతో వారి చర్చలు సఫలం కాలేదు.ఈ క్రమంలో రెండునెలల అనంతరం పెన్షన్ విధానంపై నిర్ణయం తీసుకుంటామన్న నేపథ్యంలో పెన్షన్ విధానంపై చర్చిం చేందుకు సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఈ రోజుకు చర్చలకు రావాలని కోరింది.ప్రభుత్వ ఆహ్వానాన్ని సీపీఎస్ ఉద్యోగ సంఘాలు తిరస్కరిం చాయి.పాత పెన్షన్ విధానం(ఓపీఎస్)ప చర్చిస్తేనే సమావేశానికి వస్తామని ఉద్యో గుల సంఘం నాయకుడు బొప్పరాజు వెంకటేశ్వరరావు స్పష్టం చేసారు. ఈ పరి ణామాల నడుమ మంత్రులు బొత్స సత్యనారాయణ,ఆదిమూలపు సురేష్,ప్రభుత్వ సలహాదా రులు నిర్వహించిన సమావేశానికి ఎస్టీయూ,యూటీఎఫ్ ఉపాధ్యాయుల సంఘాలు హాజరయ్యారు.ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల నాయకులు బండి శ్రీనివాసరావు, సూర్యనారాయణహాజరయ్యారు.వారిసైతం ఓపిఎస్‌ను అమలు చేయాలని పట్టుబ ట్టారు.అలా చేస్తేనేభవిష్యత్తులో నిర్వహించే సమావేశాలకు వస్తామని తెల్చిచెప్పారు. సీపీఎస్ రద్దుపై మరో సమావేశాన్ని నిర్వహిస్తామని మంత్రి బొత్స ప్రకటించారు.

## బిసిలకు చంద్రబాబు వెన్నుపోటు

### రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

**సచివాలయం, డిసెంబరు6, ప్రభాతవార్త:** అవినీతికి తావు లేకుండా బీసీల అభి వృద్ధి, సంక్షేమం కోసం వివిధ పథకాల ద్వారా దాదాపు రూ.86 వేల కోట్లును డీబీటీ ద్వారా బీసీలకు జగన్ ప్రభుత్వం అందజేశారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మం త్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తాడేపల్లి వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి కారుమూరి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో బీసీలకు ఏం చేశామన్నది కూడా చెప్పలేక పోతునా ్నరని విమర్శించారు. ఎన్టీ రామారావుకు వెన్నుపోటు పొడిచినట్లుగానే, బీసీలకు కూడా చంద్రబాబు వెన్నుపోటు పొడిచారన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నా 14ఏళ్ల కాలంలో పేదలకు కనీసం ఒక్క ఇంటి స్థలం కూడా ఇవ్వలేద న్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన మూడు సంవత్సరాల్లోనే 31 లక్షలమంది పేదకుటుంబాల వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం అప్పులు చేస్తుందని చంద్రబాబు విమర్శిస్తున్నారు. అదే చంద్రబాబు చేసిన దాదాపు రూ.2.70లక్షలకోట్ల అప్పు ఏం చేశారో తెలియదన్నారు. కానీ ఈ ప్రభుత్వం చేసిన అప్పుకు పక్కగా లెక్కలు ఉన్నాయి, పథకాల ద్వారా నగదు ప్రజల బ్యాంకు ఖాతా ల్లోకి నేరుగా వెళుతుందన్నారు. జయహో బీసీ మహాసభకు గ్రామస్థాయి నుంచి రాజ్యసభ వరకు అన్ని పదవుల్లో ఉన్న దాదాపు 85 వేల మంది బీసీ ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. మహిళలు,బీసీలకు పదువుల్లోతగిన ప్రాతినిధ్యం కల్పించా మన్నారు. అందుకే బీసీల గుండెల్లో సీఎం జగన్ శాశ్వితంగా నిలిచిపోతారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు.

## రూ.3.88కోట్లతో మహిళా సంఘాల జీవనోపాధికి ప్రణాళిక: వెలుగు ఏపిడి శ్రీనివాసరావు

**రాజవొమ్మంగి, డిసెంబరు 6, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, చింతూరు డివిజన్లలో మహిళా సంఘాల జీవనోపాధులు మెరు గుదలకు రూ.3కోట్ల 88 లక్షల 25 వేల రూపా యల వ్యయంతో మేకలు, గెదెలను అందించడానికి ప్రణాళికలను సిద్ధం చేసామని రంపచోడవరం వెలుగు ఏపిడి శ్రీనివాసరావు తెలిపారు. మంగ ళవారం రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య సమావేశం అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి అధ్యక్ష తన జరిగింది. ఈసమావేశానికి వచ్చిన ఆయన ప్రభాతవార్తతో మహిళా సంఘాల బలోపేతానికి చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలను వెల్లడించారు. ట్రైబుల్ సబ్‌ప్లాన్‌లో భాగంగా కె.వి.కే వారి పరిశోధన చేసిన ఉస్మానాబాద్ కు చెందిన మేకలను ఇవ్వనున్నామన్నారు. ప్రతీ మండలానికి 50 యూ నిట్లు వంతున 11 మండలాలకు ఇస్తామన్నారు. ఒక్కో యూనిట్ ధర రూ. 50 వేలు అని తెలి పారు. గోకులం పథకంలో భాగంగా వెలుగు, పశువై ద్యశాఖ సంయుక్తంగా రాజవొమ్మంగి, అడ్డతీగల, గంగవరం మండలాల్లో 151 మంది



గేదెలు ఇవ్వనున్నామన్నారు. ఒక్కో యూనిట్ ధర రూ. 75 వేలు కాగా, వాటిలో రూ.49 వేలు పశువైద్యశాఖ ఇస్తుండగా, మిగతా సొమ్ములు వెలు గు ద్వారా రుణ పద్ధతిలో చెల్లించడానికి ఇస్తున్నట్లు వివరించారు. ఆసరా సర్వేలో 4767 సంఘాల్లో ఉన్న 44,117 మందికి మూడో విడత రుణమాఫీ వర్తిస్తుందన్నారు. అడ్డతీగల, రంపచోడవరం మండల కేంద్రాల్లో 1000 మంది మహిళలు కలిసి ఒక సొసైటీగా ఏర్పడి ఒకొక్కరు రూ.300లు వంతున కలిపి రూ.30 లక్షలుతో చేయూత మహిళా మార్టును ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు. 61 వన్‌ధన్ వికాసకేంద్రాల్లో కొత్తగా వెదురు ఉత్పత్తులుతో వివిధ రకాలు వస్తువులు తయారీ, తాటాకుతో బుట్టలు తయారీ ద్వారా ఇంటివద్దే ఉంటూ జీవనోపాధులకు మెరుగుదల లక్ష్యంగా లేపాక్షి ద్వారా వెలమలకోట, రాకోట, దేవరాపల్లి ప్రాంతాల్లో ఇప్పటికే శిక్షణ ఇప్పించా మన్నారు. 2015 సం.నుండి మహిళా సంఘాలు ద్వారా ట్రైబుల్ సబ్‌ప్లాన్, స్త్రీనిధి, రివాల్వింగ్ ఫండ్ కలిపి రూ.52 కోట్లు రుణాలను వసూలు చేయాల్సి ఉందన్నారు. ప్రతీ మండలం నుండి రూ.1కోటి నగదు వసూలు కావాల్సి ఉందన్నారు. ఈకార్యక్ర మంలో మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి, లింగమ్మ, ఏపియం ఆదినా రాయణ, డిపియం (ఐబి) బి.రాధాఅపర్ణ, ఐటి యాంకర్ లంకా రామరాజు, సిసిలు నిర్మల, ఆదినా రాయణ, పూర్ణిమ, గౌరమ్మ, నానిబాబు, సింహా చలం, సిబ్బంది రాజశేఖర్, అనూష పాల్గొన్నారు.

## జి20కి భారత్ నాయకత్వంపై సిఎం జగన్ హర్షం

**విజయవాడ,డిసెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే ఏడాది భారత్‌లో జరగ నున్న జి20 దేశాధినేతల ప్రతిష్టాత్మక సదస్సుకు భారత్ వేదిక కావటం పట్ల సీఎం వైఎస్.జగన్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ విషయంలో ప్రధాని మోడీకి ఆయన అభి నందనలు తెలియజేసారు.జీ20 సదస్సు సన్నాహకాలు,వ్యూహాల ఖరారులో భాగం గా ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన న్యూఢీల్లీలోని రాష్ట్రపతి భవన్‌లోని అశోకా హాలులో సోమవారం సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లా డుతూ జీ 20దేశాల సదస్సు కోసం చేసే ఏర్పాట్లు దానికోసం జరిగే సన్నాహకాల్లో ఎలాంటి బాధ్యతనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పగించినా నెరవేర్చటానికి సిద్ధంగా ఉన్నామని సీఎం అన్నారు.ఈ జి20 అధ్యక్ష పదవిని భారత్ చేపట్టిన ఈ సందర్భంలో రాజకీయ కోణంలో వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు.అంతర్జాతీయ సమాజం దేశం వైపు చూస్తున్న ఈసందర్భంలో అందరూ ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని సిఎం జగన్ అన్నారు. రాజకీయ పార్టీల మధ్య విభేదాలు సహ జమని, కానీ వాటిని మనవరకే పరిమితం చేసుకుని జీ20 సదస్సు విజయవం తం చేయటానికి అందరూ కలిసికట్టుగా ముందుకుసాగాలన్నారు. సమావేశం ముగి సిన తర్వాత సిఎం జగన్ విజయవాడకు బయలుదేరారు.

## నేడు విజయవాడలో సిఎం జగన్ పర్యటన

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ నరెడ్డి బుధవారం విజయవాడ నగరంలో పర్యటిస్తారు.నగరంలో జరిగే జయహో బీసీ మహాసభలో ఆయన ప్రసంగిస్తారు. సీఎం జగన్ మంగళవారం కడప వెళ్ల వలసి ఉండగా వాతావరణం హెలికాప్టర్ ప్రయాణానికి సహకరించే దిశలో లేదు. దీంతో ఆయన కడప పర్యటనను రద్దు చేసుకున్నారు.ఈ రోజు సాధారణ కార్యకలపాల్లో పాల్గొన్న సీఎం జగన్ రేపు ఉదయానికి తాడేపల్లి నుంచి రోడ్డు మార్గంలో బయలు దేరి,సభ జరిగే ఇందిరా గాంధీ స్టేడియంకు చేరుకుంటారు. సభలో ఆయన కీలక ప్రసంగాన్ని చేస్తారు సీఎం సభకు వస్తున్న సందర ్భంగా ప్రయాణికులు.వాహనచోదకులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుం టు న్నారు. నగరంలో జయహో బిసి మహాసభలో రాష్ట్రమంత్రులు. ఎంపీలు. ఎంఎల్ ఎలు ఇతరులు ప్రసంగిస్తారు.

## శాస్త్రోక్తంగా కృత్తికా నక్షత్ర పూజలు

**శ్రీకాళహస్తి,డిసెంబరు 6ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీ శ్వరాలయంలో మంగళవారం ఉదయం శాస్త్రోక్తంగా కృత్తికా నక్షత్ర పూజలను నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివా సులు,ఆలయ ఇఓ వికెసాగర్‌బాబులు హాజరు కాగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి ప్రసాద్ పూజలు నిర్వహించారు.ప్రతిఏటా ఆలయంలో కృత్తిక నక్షత్రం సందర్భంగా జ్వాలా తోరణం నిర్వహిం చటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో మంగళవారం ఆలయంలో ఉదయం నుంచి నిరంతర పూజా కార్య క్రమాలు నిర్వహించారు.సోమవారం రాత్రి ఆల యంలో శాస్త్రోక్తంగా, స్థానిక సంప్రదాయ ఆచారాల మేరకు అమ్మవారి గర్భగుడి ఎదురుగా బాల దీపా లు నిర్వహించారు.హోమాలు జరిపి ఆలయంలో ఊరేగింపు జరిపి దీపాలను అమ్మవారి ఆలయంలో భద్రపరచారు.ఆ దీపాలతో మంగళవారం రాత్రి ఆలయంలో జ్వాలా తోరణాన్ని వెలిగించారు.

**ప్రత్యేక పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వ హించే జ్వాలాతోరణానికి సంబంధించిన పూజలు మంగళవారం ఉదయం ఆలయంలోని నంది మం డపం ఎదురుగా నిర్వహించారు. ఓ వైపు అధికా రులు, ధర్మకర్తల మండలి సభ్యులు అభిషేక గురు కుల్ వరదా గురుకుల్, ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, నిరంజన్ గురుకుల్ సారథ్యంలో పూజలు నిర్వహించారు. తమిళనాడుకు సరిహద్దుల్లో ఉన్న శ్రీకాళహస్తీశ్వరా లయంలో ఆ రాష్ట్రానికి సంబంధించిన కొన్ని సంప్రదాయాల ఆచారాలు అమలు చేస్తుంటారు. శివయ్యకు జ్వాలాతోరణం ఏర్పాటు చేసి అగ్గితో ఆరాధించే ఒక సంప్రదాయం ఉంది. ఈ మేరకు ఇక్కడి ఆలయంలో 'చొక్కాపి' ఉత్సవాన్ని నిర్వహిం చటం జరుగుతుంది.ఇందుకు సంబంధించిన పూజలు ఉదయం నుంచి నిర్వహించారు. ఆలయ సంప్రదాయంమేరకు పెద్దనంది విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన తాటి మానుకు పూజలు జరిపారు. ఇక్కడ కలశస్థాపన గావించారు. పౌరోహితులు వేద



మంత్రాలను పఠిస్తుండగా ఉపప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్,అభిషేక గురుకుల్స్ వరద గురుకుల్, నిరంజన్ గురుకుల్ పూజలుజరిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబు,పట్టణ ప్రముఖులు శివాజి రావు పాల్గొ న్నారు. ఏర్పాట్లను టెంపుల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివా సరాజు పర్యవేక్షించారు.

## రాజ్యసభలో వైస్ చైర్మన్‌గా విజయసాయిరెడ్డికి అరుదైన అవకాశం

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యసభసభ్యులు,వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు వి.విజయసాయిరెడ్డికి అత్యంత అరుదైన గౌరవం లభిం చింది.రాజ్యసభకు విజయసాయిరెడ్డిని ఉపరాష్ట్రపతి,రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ కడ్ రాజ్యసభ వైఎస్ చైర్మన్‌గా నియమించారు.ఆయనతో పాటుమరో ఏడుగురికి వైఎస్ చైర్మన్‌లో ఫ్యానల్‌లో అవకాశం కల్పించారు.విజయసాయి రెడ్డి రాజ్యసభలో



వివిధంశాలపై కీలకంగా ప్రసంగిస్తూ అనేక సమస్యలు కేంద్రం దృష్టికిని తీసుకుని వెళ్ళారు. వివిధ అంశాలపై పరిపూర్ణ అవగాహనతో ఆయన సభలో చేసిన ప్రసం గాలు ఆయనకు ఉత్తమ పార్లమెంటేరియన్‌కు అభినందనల లభించాయి.సున్నిత సమస్యలను సైతం అత్యంత లౌక్యంగా,చాకచక్యంగా ఆయన ప్రభుత్వ సభకు తీసుకుని వెళ్ళారు.రాజ్యసభలో ఇప్పటికే ఆయన పలు స్టాండింగ్ కమిటీల్లో కీలకంగా వ్యవహరించారు.ఆయన ఆయా పదవులను సమర్ధవంతంగా నిర్వహిం చారు.సభలో అధికార పక్షంతోను, విపక్షాలతో సమతౌలత్య పాటించారు.తనపై నమ్మకంతో ఉపరాష్ట్రపతి,రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కధ్‌కు విజయసాయిరెడ్డి ట్విటర్ వెదికగా ధన్యవాదాలు తెలిపారు.

## రాజ్యాంగ పరిరక్షణతోనే బడుగు బలహీన వర్గాల సంక్షేమం!

### అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, డిసెంబరు 6 ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సమ సమాజ నిర్మాణం కోసం ప్రపంచ మేధావి డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పరిరక్షించబడినపుడే బలహీన వర్గాల సంక్షేమం సాధ్యమని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్య మూర్తి అన్నారు.కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు.మంగళవారం అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదం తో అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వివిధ దళిత సం ఘాల నేతలను కలుపుకుని స్థానిక అంబేద్కర్ భవన్ నుండి ఆర్టీసీ బస్టాండు వద్ద నున్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ చైర్మన్ దుగ్గాని జయరాం, కోశాధికారి కె.మురళి, ఏపి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెంగల్రాయులు,పురుషోత్తం, గోవిందు,సురేంద్ర,మహేష్‌కుమార్,వివిధ విభాగాల దళిత ఉద్యోగ సంఘాల నేతలు మరియు పెద్ద ఎత్తున దళితులు పాల్గొన్నారు.

## ముగ్గురు ఆడపిల్లల తల్లిని బండరాయితో మోది కడతేర్చిన కసాయిలు

### ఇంటి ముందుకు నీళ్లు వస్తున్నాయన్న కారణంతో చెలరేగిన గొడవ
### అమ్మను కోల్పోయిన ముగ్గురు ఆడబిడ్డలు

**కదిరి, డిసెంబరు 6, ప్రభాతవార్త :** కదిరి మున్సి పల్ పరిధిలోని రాయచోటి రోడ్డులో కాపురం ఉం టున్న ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ తేపల్లి మనోజ్ కుమార్ భార్య భూక్యా పద్మావతిబాయి(32)ని మంగళవారం ఇంటి పొరుగే కాపురం ఉంటున్న సొంత చిన్నాన్న కుమారుడ ప్రకాష్‌నాయక్, చిన్నాన్న వేమన్ననాయక్‌లు బండరాయితో మోది దారుణంగా హత్య చేసినట్లు కదిరి పట్టణ సిఐ తమ్మిశెట్టి మధు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు పద్మావతిబాయి, వేమన్ననాయక్‌ల ఇరు కుటుంబాలు ఇరుగుపొరుగే కాపురం ఉంటున్నా రన్నారు. వీరికి తరచూ ఇంటి వద్ద పాత్రలు కడిగే నీరు, బట్టలు ఉతికే నీరు ఇంటి ముందకు వస్తున్నాయన్న కారణాలతో ఇరువురికి తరచూ



కుటుంబ సభ్యులతో పద్మావతి(ఫైల్)

వివాదాలు, ఘర్షణలు జరిగేవన్నారు. అయితే మంగళవారం వారి ఇరువురి మధ్య తీవ్రవాదోప వాదాలు జరిగిన నేపథ్యంలో ప్రకాష్‌నాయక్ ఆవేశం కట్టలు తెంచుకుని ఒక్కసారిగా పద్మావతిపై దాడి చేసి బండరాయితో తలపై మోదాడు. దీంతో ఆమెకు తీవ్ర రక్తస్రావం కాగా హుటాహుటిన చుట్టు పక్కల వారు కదిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలిం చారు. అక్కడ అమె తలకు కుట్లు వేసి అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం బెంగళూరుకు తరలి స్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ప్రస్తుతం హత్యచేసిన తండ్రికొడుకులు పరారీలో ఉన్నార న్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మధు వెల్లడిం చారు. కాగా పద్మావతి, మనోజ్‌కు మార్‌లది ప్రేమ వివాహం. భర్త డ్యాన్స్ మాస్టర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిం చుకుంటున్నాడు. వీరికి ముగ్గురు ఆడపిల్లలు సంతానంగా ఉన్నారు. అందరిక పట్టుమని 10 ఏళ్లు కూడా లేవు తమ తల్లిని మృతి చెందిన విషయాన్ని జీర్ణించుకోలేక ఆ ఆడపిల్లలు తల్లి మృతదేహంపై పడి రోదిస్తుంటే పలువురిని కంటతడి పెట్టించింది.

## అంబేద్కర్‌పై గౌరవం ఉంటే స్మృతీవనంలోని విగ్రహానికి నివాళులర్పించాలి

### ఎపిసిసి ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్ కుమార్

**సచివాలయం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** వైఎస్సార్ సీపీ, బీజేపీ నేతలు తూతూ మంత్రంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం కాదని నిజంగా అంబే ద్కర్‌పై గౌరవం ఉంటే రాజధాని అమరావతిలోని అంబేద్కర్ స్మృతీవనంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించాలని ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రాజధాని అమరావతి పరిధిలోని ఐనవోలు గ్రామంలో ఉన్న అంబేద్కర్ స్మృతీవనం విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకా విజయ్ మాట్లా డుతూ అంబేద్కర్ స్మృతీవనాన్ని అభి వృద్ధి చేయలేని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఏ మొఖం పెట్టుకని అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహిస్తారని మం డిపడ్డారు. రాష్ట్రంలో మూడు రాజధా నులు ఉండాలని డిమాండ్ చేసే వైఎ స్సార్‌సీపీ నేతలు.. మూడు స్మృతీవ నాలు ఉండాలని ఎందుకు అడగడం లేదన్నారు. రాష్ట్రంలో దళిత, బడుగు, బలహీన వర్గాలు ప్రజలు అధికార పార్టీ మాయలోపడి కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలనే ఆలోచనలో వాళ్లే నష్టపోతున్నారనేది గ్రహించలేక పోతు న్నారు. దేశంలో అంబేద్కర్ రాజ్యాం గం కనుమరుగయ్యి మనుధర్మ సిద్ధాంతం అమలయ్యే ప్రమాదం ఉంద న్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షిం చుకోలేకపోతే భారతదేశం అంధకా రంలోకి వెళ్లే అవకాశం ఉందని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు హక్కులను అడుగడుగునా హరిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అడుసుమల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వెలగలేటి కోటేసు, షేక్ రఫీ,జర్రిపోతుల చిరంజీవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్

వార్త

లోకజ్ఞానంతో కూడిన
అనుభవమే అదృష్టం.
-జాన్ లాసెటర్

-మాథ్యూ గ్రీన్

# అరుదైన వృక్షసంపదను కాపాడుకోలేమా?

ఎన్ని చట్టాలు చేసినా,ఎంత మంది అధికారులను నియమించినా, మరెన్ని సార్లు హెచ్చరించినా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్రచందనం తరలిపోతూనే ఉంది. పట్టుబడిన స్మగ్లర్లపై కేసులు నమోదు చేస్తూనే ఉన్నారు. జైళ్లకు పంపుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాల్పులకు కూడా వెనుకాడడం లేదు. అయినా ఇవేమీ ఈ స్మగ్లింగ్‌ను ఆపలేకపోతున్నాయి. అరుదైన ఎర్రచందనం, వృక్ష సంపదను కాపాడేందుకు ఏకంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అవసరమైన హంగులు కొన్ని కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది రాత్రింబవళ్లు శక్తిమేరకు కృషి చేస్తూనే ఉన్నారు. ఏకంగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏమాత్రం వెరవడం లేదు. అప్పుడప్పుడు తాత్కాలికంగా ఇది ఆగినట్లు కన్పించినా ఇటీవలదాడుల్లో బయటపడుతున్న ఎర్రచందనం దుంగలు, పట్టుబడుతున్న స్మగ్లర్లు ఈ విషయం చెప్పకనే చెబుతున్నాయి. కొన్ని సందర్భాల్లో స్మగ్లర్ల వద్ద తుపాకులు లాంటి మారణాయుధాలు కూడా అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. గతవారంలో చిత్తూరు జిల్లాలో పోలీసులు పటిష్టమైన వలపన్ని వెంటాడి కీలకమైన ఇద్దరు స్మగ్లర్లను పట్టుకోవడంతోపాటు వాహనాలు, కోట్లాది విలువైన ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. పాత్రధారులే తప్ప సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. కూలికోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూలగొడుతున్న తమిళనాడుకు చెందిన కూలీలు ఎప్పుడూ పట్టుబడుతున్నారే తప్ప వీరిని ఈ పనిలోకి దించుతున్న అసలు పెద్దలను బయటకు తేలేకపోతున్నారు. ఆయా ప్రాంతాల్లో ఎవరిని అడిగినా ఈ ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరిది ఉందో కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. అయినా పాలకపెద్దలు ఆవైపు దృష్టిసారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నం చేయడం ప్రయోజనం లేకుండాపోతున్నది. ఈ ఎర్ర చందనానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో మాత్రమే ఈ ఎర్రచందనం వృక్షాలు విస్తరించి ఉన్నాయి. వీటిని 1973లో అరుదైన వృక్షజాతుల జాబితాలో సైడ్స్( కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎన్‌డేంజర్డ్ స్పెసీన్)లోకి చేర్చారు. దీనివల్ల ఎర్రచందనం దుంగల ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో పరిమితంగా ఉన్న ఈ వృక్షాలను సంరక్షించేందుకు వెసులుబాటు కల్పించారు.వాస్తవంగా చూస్తే ఈ ఎర్ర చందనానికి మనదేశంలో పెద్దగా గిరాకీ లేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. కానీ చైనా, జపాన్ దేశాల్లో మాత్రం ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అది అంతకంతకు పెరుగుతుండడంతో, కోట్లాది రూపాయల ఆదాయం వస్తుండడంతో ఎర్రచందనం దుంగల స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్ర మార్గాల ద్వారా దేశ సరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త కొత్త వ్యూహాలను అనుసరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు పొందుతున్నారు. చెన్నై, ముంబాయి, కొచ్చి తదితర రేవులద్వారా సరుకు రవాణా ఓడల ద్వారా తరలిపోతున్నది. రోడ్డు మార్గాన కూడా వదిలిపెట్టడం లేదు. ఢిల్లీ, ఛండీగడ్‌లోని గోదాముల్లో దాచిన సరుకును ఒకవ్యూహం ప్రకారం నేపాల్‌కు తరలిస్తున్నారు. అక్కడి నుంచి చైనాకు రవాణా అవుతున్నది. ఇదేకాదు మణిపూర్, మిజోరం రాష్ట్రాలనుంచి కూడా ఈ అక్రమ రవాణా జరుగుతున్నది. అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి.ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో రైతుల ద్వారా ఎర్రచందనం మొక్కలను పెంచేకార్యక్రమం చేపడుతున్నా అవి ఆశించిన తీరులో నాణ్యతలేదని చెప్తున్నారు. ఈ చెట్లు శేషాచలం, వెలుగొండ అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణాలు ఏమోఇప్పటికీ మన శాస్త్రజ్ఞులు కనుగొనలేకపోతున్నారు.కొన్నివందల సంవత్సరాలుగా శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నా తెలియడం లేదు.1700 సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం చెట్లను దేశంలోని వివిధప్రాంతాలతో పాటు తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పరీక్షలు చేశారు. అక్కడ కూడా సత్ఫలితాలు ఇవ్వలేదు. చెట్లు పెరగడం లేదు. పెరిగినా కావలసిన నాణ్యత లభించడం లేదు. ఇక ఈ చెట్లకు ఇంత విలువ ఎందుకు వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారు? అన్న విషయంలో ఇప్పటికీ స్పష్టతలేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదనే ప్రచారం జరిగినా ఆ తర్వాత అది తప్పు అని తేలిపోయింది. అణుఇంధనం తయారీలోనూ, శృంగార సామర్థ్యం పెంచే మందుల్లోనూ వీటిని వాడుతున్నారని ఊహాగానాలు వెలువడుతున్నాయి.జపాన్ కానీ, ఇటు చైనాకానీ వీటినితాము ఎందుకు కొంటున్నామో? ఎందుకు ఉపయోగిస్తున్నామనేది మాత్రం బయటపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. అంతర్జాతీయ బయో డైవర్సిటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనం ఏడెనిమిది కోట్ల రూపాయల వరకు ఉంటుందంటున్నారు. అందుకే రాయలసీమలోని మాఫియాముఠాలు,కొందరు ఫ్యాక్షన్ నేతలు ఇంకొందరు రాజకీయవాదులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికితోడు అటవీ,పోలీసు శాఖలో కొందరుసిబ్బంది స్మగ్లర్లతో కుమ్మక్కవుతున్నారు. చట్టంలోని లొసుగులు కూడా స్మగ్లర్ల పాలిట వరాలుగా మారుతున్నాయి. అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ఎర్ర చందనం అక్రమ రవాణాను నిరోధించడానికే ఏర్పాటు చేసిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ విభాగం రకరకాల సమస్యలతో కుదేలవుతున్నది.ఇప్పటికైనా పాలకులు ప్రపంచంలో ఎక్కడాలేని అరుదైన ఈ వృక్షసంపదను సంరక్షించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

క్రమశిక్షణ, సౌశీల్యం, అంతర్‌దృష్టి, మానవీయత, కరుణ మొదలైన గుణాలు లోపించిన నాయకుల చేతుల్లో రాజకీయాలు ఉండడం కంటే అసలు రాజకీయాలే లేకపోవడం ఎంతో మేలు.



రామ్ మనోహర్ లోహియా

సినీ నటులు ముఖానికి రంగు పూసుకుని అవసరమున్నప్పుడు మాత్రమే నటిస్తారు. కాని రాజకీయ నాయకులు ఎల్లవేళలా నటిస్తారు.



కోన ప్రభాకరరావు

## ప్రజావాక్కు

### పొగడ్తలతో సరి?

**దేశప్రధాని,** భారత రాష్ట్రపతి రాష్ట్రపర్యటనలకు వచ్చిన సందర్భాల్లో రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల శక్తి సామర్థ్యాలను పొగుడుతూ ప్రసంగాలు చేస్తున్నారు.అయితే రాష్ట్రంఎనిమిది సంవత్సరాలు గడిచినా విభజన గాయాల నుంచి ఇంకా కోలుకోని పరిస్థితి ఉంది.విభజనలో తీరని అన్యాయంజరిగింది.ముఖ్యంగా రాష్ట్రానికి రాజధాని అంటూ లేకుండా విభజించి గాలికి వది లేశారు. ఇందుకు రాష్ట్రాన్ని ఏకపక్షంగా విభజించిన కేంద్రమే బాధ్యత వహించాలి.ప్రధాని అమరావతి రాజధానిగా శంకుస్థాపన చేశారు. రాష్ట్రపతి ఏకంగా అమరావతి జాతీయ వారసత్వ సంపద అని కీర్తించారు. మరిఈరోజు అమరావతి పరిస్థితి ఏమిటి? ఈ సమస్య అమరావతి రైతులదికాదు,రాష్ట్ర ప్రజలది.దేశానిది కూడా.అసంబద్ధ నిర్ణయాలతో లేని అధికారాలతో, దుర్బుద్ధితో రాష్ట్రపాలకుల ప్రజావ్యతిరేక నిర్ణయాలను కేంద్రంకట్టడి చేయకుండా రాజకీయప్రయోజనాలే ముఖ్యంగా చోద్యం చూస్తోంది. ఇందుకు కేంద్రపాలకులు పూర్తి బాధ్యత వహించాలి. అమరావతేరాజధాని అంటున్న బిజెపినేతలు అమ రావతిలో కేంద్ర కార్యాలయాల నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదు?

-జి.కృష్ణ, ఏలూరు జిల్లా

### ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో బూతులా?

**తెలంగాణలో** పీపుల్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు లక్ష్యంగా పని చేస్తున్నామనిపోలీసుశాఖ ఉన్నతాధికారులు చెప్తున్నారు. అయినా కొందరు తీరుతో అదివిమర్శలకు దారితీస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీ సులు వాహనదారులు, ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఇష్టంవచ్చినట్లు బూతులు తిడుతున్నారు.వాహనదారుల నుంచి బండ్ల తాళాలు లాక్కుంటున్నారు. ఆ అధికారం మాకుంది అని కరాకండిగావ్యవహరిస్తున్నారు.సిఐ,ఎస్పై స్థాయిఅధికారులు మంచిగా మాట్లాడుతున్నా కిందిస్థాయి వారితో ఇబ్బందిగా ఉంది.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### విద్యార్థులూ తరలిపోతారు?

**రాష్ట్రంలో** ప్రభుత్వసభలకు,ముఖ్యమంత్రి పర్యటనలకు, గర్జనలకు బలవంతంగా పాఠశాలలను మూయిస్తున్నారు. మరోవైపు ఉపాధ్యాయులు పాలకుల వ్యాఖ్యలకు నిరంకుశ విధానాలకు మనోవేదనకు లోనవుతున్నారు. మధ్యాహ్నభోజనం నాసిరకం వంటలతో అనారోగ్యం పాలవుతున్నారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమలతో పాటు విద్యార్థులు కూడా ఇతరరాష్ట్రాలకు పోవాల్సిన దుస్థితి తీసుకు వచ్చారు మన ఘనాపాటి పాలకులు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఫుట్‌బాల్‌లో మనమెక్కడ?

**ప్రపంచ** దేశాలన్నీ ఫుట్‌బాల్ జ్వరంతో ఊగిపోతున్నాయి. కానీ జనాభాలో ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉన్న ఇండియాకు మాత్రం ఫుట్‌బాల్ టోర్నమెంటులో ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరం.ఈదుస్థితికి కారణం మనదేశంలో ఫుట్‌బాల్‌కు సరైన ప్రోత్సాహం లేకపోవడమే. ఫుట్‌బాల్ క్రీడకు కానీ, ప్లేయర్లకు కానీ సరైన ఆదరణ లభించడం లేదు. ప్రస్తుతం ఖతర్ దేశంలో జరుగుతున్న ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో భారతదేశంకన్నా చిన్నవైన చాలా దేశాలు పాల్గొంటున్నాయి. జనాభాపరంగా ఆర్థికవృద్ధిపరంగా చాలా దేశాల కంటె ఎంతో ముందంజలో ఉన్న మనం పట్టుమని పదిమంది గట్టి ఫుట్‌బాల్ ఆటగాళ్లను తయారు చేయలేకపోతున్నాం. ఫుట్‌బాల్ ఆడగలిగిన ప్రతిభా నైపుణ్యాలు ఉన్న ఆటగాళ్ల మన దేశంలో లేరనుకోవడానికి వీలు లేదు. కాకపోతే అటువంటివారిని గురి_ంచి తగిన శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లుగా తయారు చేయడంపై మన ప్రభుత్వ ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు.

- జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### అతితెలివి ఢిల్లీలో చూపండి!

**చంద్రబాబుకు** కర్నూలులో హైకోర్టు ఇష్టం ఉందా లేదా? అని మంత్రి బుగ్గన అడగడం హాస్యాస్పదంగా ఉంది. ప్రజలు అధికారం మీకుఇచ్చారు.చంద్రబాబుకు ఇవ్వలేదు.హైకోర్టు నిర్ణయం చంద్రబాబు పరిధిలో లేదు. రాష్ట్ర లోకాయుక్త కార్యాలయం కర్నూల్‌లో పెట్టారు. చంద్రబాబుని అడిగి, ఆయన ఆమోదంతో పెట్టారా? విభజన హామీలు సాధించడంలో పూర్తిగా విఫలమై ఇలా వెకిలి చేష్టలకు వ్యర్థ ప్రేలాపనలకు దిగారు. మీ ప్రతాపం ఢిల్లీలో చూపాలి. ఆ గర్జన సభలు ఢిల్లీలో జరిపితే మీ బండారం మరింత బయటపడుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మహిళలకు రక్షణ కల్పించాలి

**ఇటీవలి** కాలంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయి. పని చేసే ప్రదేశాలలో, ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు, కళాశాలల్లో చదివే విద్యార్థినులకు రక్షణ లేకుండా ఉంది. మహిళలు, బాలికలకు ప్రమాదకరపరిస్థితులుఎదురైతే ఏవిధంగాతమను తాము రక్షించుకోవాలో అవగాహన కల్పించాలి.అదే విధంగా మహిళలపై దాడులుచేస్తే విధించే శిక్షణలను విస్తృతంగా ప్రచారం చేయాలి. పనిచేసే ప్రదేశాలలో మహిళలపై ఇతర ఉద్యోగులు, పై అధికారుల నుండి వేధింపులు జరగకుండా చూడాలి. పని చేసే కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులకు రక్షణ కమిటీలు ఏర్పాటు చేసి వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి.

-తోట యోగేందర్, నల్గొండజిల్లా

# ధన రాజకీయ నిర్మూలనే అవినీతి అంతానికి మార్గం!

ప్రభుత్వాలు అనుకుంటే అవినీతిని రూపుమాప లేవా! కానీ అసలైన అవినీతి రూపం ఇక్కడే రాజకీయ ముసుగు ధరించింది. అటువంటి రాకీయాలు సాగినప్పుడు అవినీతి అంతం అయ్యేదెలా? ధన రాజకీయాలతో హోదాను అనుభవించాలని కోట్లకు కోట్లు ఖర్చుపెట్టే ధన రాజకీయాలు సాగుతుంటే ఇక నీతికి స్థానం ఎక్కడుంటుంది. నాయకత్వం అనేది కొనుక్కుంటేనో, అమ్ముడుపోతేనో పార్టీలు ఫిరాయిస్తేనో వచ్చే హోదా కాదు. రాజకీయ నాయకత్వం వహించే వారు ప్రజలకు కల్పించాల్సిన భరోసా నాయకత్వం ఓ గొప్ప బాధ్యత సమాజాన్ని తనవారుగా ప్రేమిస్తూ ఈ సమాజ స్థితిని ఉన్నతంగా మార్చే అవకాశం. నేటి స్వార్థ రాజకీయాలలో ఈ సమాజం ఎటు పోతున్నా పట్టించుకో కుండా స్వార్థ రాజకీయాలు చేసే మానవత్వం లేని తాత్కాలిక లాటరీల మాదిరిగా పదవులు కొనుగోలు చేసే నాయకత్వం వల్ల ప్రజల స్థితి ఏమాత్రం మారలేకపోతుంది. ప్రజల చుట్టూ తిరిగే వారే నిజమైన నాయకులు.

**సంపత్ గడ్డం**

అవినీతి నేడు అనేక రూపాల్లో బుసలు కొడుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజల చావుల మీద, వారి శ్రమతో కూడిన చెమట చుక్కల ధార మీద అందమైన భవంతిలా నిర్మాణమైన నన్నెవ్వరూ ఏం చేయలేరు అన్నట్లుగా దర్జాగా కూర్చుంది. ప్రభుత్వ పథకాలు అందాలంటే లంచం, మన భూమి మన పేరు మీదకు మార్చాలంటే లంచం. ఇలా ఒక్కటేంటి లంచానికి అనేక రూపాలు ఉన్నాయి. ఆ లంచమే నేడు పేద, సామాన్య ప్రజల బతుకుల పీకనొక్కుతూ ఊపిరితీస్తున్నాయి. లంచానికి బలైపోయిన వాళ్లతోపాటు, లంచం ఇవ్వలేక అధికారులపై దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి. అవినీతికి పాల్పడడంలో వారూ వీరూ అని ఏం స్పష్టంగా చెప్పలేం. నేటి సమాజంలో అటెండర్ నుంచి పై స్థాయి అధికారుల దాకా లంచాలకు రుచి మరిగినవారే. అడ్డదారిలో ఎలాగైనా సరే మన పని అయిపోతే చాలు అనుకునే పౌరుల అత్యుత్సాహం కూడా అవినీతి పెరిగిపోవడానికి మరింత కారణమని చెప్పవచ్చు. ప్రభుత్వాల చేత పనిచేయించుకోవడం ప్రజల బాధ్యత. కానీ నేడు ఆ ప్రజల హక్కుకు లంచాల రూపంలో ఫీజు చెల్లించనిదే పనులు కాని దుర్భర పరిస్థితిలో ఉన్నాం. అయితే అవినీతిని నిర్మూలించడానికి అనేక సంస్థలు పనిచేస్తున్నప్పటికీ నీతి మాత్రం గెలవడం లేదు. ఎప్పుడూ ఓడిపోతూనే ఉంది.ప్రభుత్వాలు అనుకుంటే అవినీతి అంతం కాదా? వాస్తవానికి ప్రభుత్వాల్లో పనిచేసే ఉన్నతాధికారులే లంచాలకు రుచి మరిగారనడానికి సందేహం లేదు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం వచ్చిన తరువాత లంచాలు విపరీతంగా పెరిగిపోయాయి. కొన్ని బహిరంగంగా తెలిసినా, మరికొన్ని అంతర్గతంగా నిత్యం జరుగుతున్నాయి. దర్యాప్తు సంస్థల్లో పని చేసిన వారు సైతం గతంలో అవినీతి ఊబిలో పట్టుబడిన సంఘటనలు ఉన్నాయి. ప్రభుత్వాలు అనుకుంటే అవినీతిని రూపుమాపలేవా! కానీ అసలైన అవినీతి రూపం ఇక్కడే రాజకీయ ముసుగు ధరించింది. అటువంటి రాకీయాలు సాగినప్పుడు అవినీతి అంతం అయ్యేదెలా? ధన రాజకీయాలతో హోదాను అనుభవించాలని కోట్లకు కోట్లు ఖర్చుపెట్టే ధన రాజకీయాలు సాగుతుంటే ఇక నీతికి స్థానం ఎక్కడుంటుంది. నాయకత్వం అనేది కొనుక్కుంటేనో, అమ్ముడుపోతేనో పార్టీలు ఫిరాయిస్తేనో వచ్చే హోదా కాదు. రాజకీయ నాయకత్వం వహించే వారు ప్రజలకు కల్పించాల్సిన భరోసా నాయకత్వం ఓ గొప్ప బాధ్యత సమాజాన్ని తనవారుగా ప్రేమిస్తూ ఈ సమాజ స్థితిని ఉన్నతంగా మార్చే అవకాశం. నేటి స్వార్థ రాజకీయాలలో ఈ సమాజం ఎటు పోతున్నా పట్టించుకోకుండా స్వార్థ రాజకీయాలు చేసే మానవత్వం లేని తాత్కాలిక లాటరీల మాదిరిగా పదవులు కొనుగోలు చేసే నాయకత్వం వల్ల



ప్రజల స్థితి ఏమాత్రం మారలేకపోతుంది. ప్రజల చుట్టూ తిరిగే వారే నిజమైన నాయకులు. సుదీర్ఘకాలం ప్రజాక్షేత్రంలో పనిచేసే వారికే ప్రజాసమస్యలు, బాధ్యతలపై స్పష్టమైన అవగాహన ఉంటుంది. వారు ఎక్కడ ఉన్న ప్రజలకు ఉపయోగపడుతూనే ఉంటారు. పదవుల్లో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ఈ సమాజం పక్షాన బాధ్యతగా ఉంటారు. ప్రస్తుతం నేటి ప్రస్తుత పరిస్థితులలో రాజకీయ సామాజిక బాధ్యత అన్న సంగతిని అటు పాలకులు, ఇటు పార్టీల అధినేతలు మరిచిపోయారనిపిస్తోంది. ప్రజాస్వామ్య విలువలు తెలిసిన నాయకుల కంటే సూట్ కేసుల్లో డబ్బులు అప్పచెప్పి టికెట్లు తెచ్చుకొని రెడీమేడ్ నాయకులు రోజురోజుకు తయారవుతున్నారు. జనంలో నుంచి జనం కోసం పుట్టిన నాయకులు కాకుండా ధనం నుంచే ధనం ఉంటే చాలు అధికారం దక్కించుకోవచ్చనే నాయకుల వల్ల రోజురోజుకు ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయి. ఒకప్పుడు ప్రజాసేవ కోసం రాజకీయాలు చేస్తే అది కాస్త నేడు రాజకీయ హోదా అనుభవించడానికే ఎక్కువ మంది అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. ఎన్నికల సమయానికి రెడీమేడ్‌గా సూట్‌కేసులతో అధినేతలను ప్రసన్నం చేసుకొని పార్టీ టికెట్ సంపాదించి రాజకీయ హోదాను అనుభవిస్తున్నారు. ప్రజాసేవ చేయాలనే సదుద్దేశంతో ఉన్న సామాన్య, మధ్యతరగతి వారు కనీసం సర్పంచిగా కూడా పోటీ చేయాలంటే భయపడేలా స్వచ్ఛమైన నాయకత్వం, జనాదరణ ఉన్న నాయకులు ధన రాకీయాల ముందు వంచనకు గురవుతున్నారు. రాజకీయం పెత్తనం చెలాయించడానికో హోదా అనుభవించడానికి మాత్రమే కాదు. రాజకీయం అంటే ఉద్యోగం కాదు. నిస్వార్థ సేవ. అటువంటి సేవ రాజకీయాలు నేడు ఖరీదైపోయాయి. నాయకుల కనుసన్నల్లో మెదిలినోళ్లకే సంక్షేమ పథకాల్లో ముందు వరుసలో అవకాశాలు ఇవ్వడం లాంటి వివక్షను ఆయా రాజకీయ నాయకులు నాయకత్వం వహించే చోట పక్షపాత ధోరణిని అవలంభిస్తున్నారు. ఇదంతా సామాజిక బాధ్యతను విస్మరించే నాయకుల పరిస్థితి. ఏళ్ల తరబడి జెండాలు మోసిన కార్యకర్తలు, అలాగే రెడీమేడ్ నాయకులను భుజాన మోస్తూ బలవుతున్నారు. అటువంటి స్వార్థ వారసత్వ రాజకీయాలను మార్చి గుణాత్మక విలువలతో కూడిన రాజకీయ నాయకత్వాన్ని ఏర్పాటు చేయడంలో యువత చైతన్యం కావాల్సిన అవసరం ఉంది. అలాగే యువతకు రాజకీయాలలో అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతీ రాజకీయ పార్టీ తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలా కాకుండా ధనబలం, కలిగిన రెడీమేడ్ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడం వల్లనే నేడు స్వాతంత్ర్య భారతదేశం ఇంకా అభివృద్ధిలో అంతంత మాత్రంగానే. ఇతర దేశాలతో పోల్చిచూస్తే కన్పిస్తుంది. ధనం ఉన్నోళ్లకు కాకుండా ప్రజల పట్ల విశ్వాసంగా ఉన్న వారికి రాజకీయాల్లో భాగస్వాములను చేసినప్పుడే మానవత్వపు సేవ నాయకత్వం ఏర్పడుతుంది. రాజకీయాలను అడ్డం పెట్టుకొని కోట్లకు పడగలెత్తుతూ కోట్ల రూపాయల ధనం వెదజల్లుతూ రాజకీయాల్లో లబ్ధి పొందాలని చూసే ధన రాజకీయాలను ఓడించినప్పుడే అవినీతిని అంతం చేయగలుగుతాం. ఆ దిశగా ప్రతీ పౌరుడు ముందుగా బాధ్యతగా సాగాల్సిన అవసరం ఉంది. ●

# రోడ్డు భద్రత పాటిస్తేనే మనుగడ



ఐ.ప్రసాదరావు

రోడ్డు భద్రతతోనే జీవుల మనుగడ ముడిపడి ఉంది. రోడ్ల పరిశుభ్రత, చెట్ల పెంపకం,రక్షణ సౌకర్యాలు వంటివి పరిసరాలను కాపాడుతాయి. పటిష్టమైన సిగ్నల్ వ్యవస్థ, వేగ నియంత్రణ ద్వారా పలు ప్రాణాలను కాపాడగలం. 2021 లెక్కల ప్రకారం 4,03,116రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇవి అన్నీ మానవ,జంతు మరణాలకు కారణమవుతున్నాయి. పర్యావరణానికి,కాలుష్యానికి కారణమవుతోంది. కొన్ని వాహనాలద్వారా టాక్సిక్ మెటల్స్ అనగా సీసం, మెర్క్యూరీ, కాడ్మియం, హైక్సా యాలెంట్ క్రోమియం వంటివి ఉండుట వల్ల పర్యావరణానికి కీడు కలుగుతుంది. ప్రమాదాల మూలంగా కొన్ని రసాయనాలు, ఫ్లూయిడ్స్ ఈ ప్రమాదాల్లో రోడ్ల మీద ప్రవహించడం ద్వారా భూఉపరితం, భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయి. భారీ ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాలను రోడ్డు పక్కన వదిలి వేయడం వల్ల వ్యర్థాలుగా మారి పర్యావరణ కాలుష్యం పెరుగు తుంది. అలాగే కాలం చెల్లిన వాహనాలు కూడా పలురకాల ప్రమాదాలు తెచ్చి పెడుతున్నాయి.2025నాటికి మనదేశంలో 22.5మిలియన్ల వాహనాలు ఆయుష్షు తీరేవిగా అనగా కాలం చెల్లినవిగా ఉండబోతున్నాయి. తేలిక, భార రహిత వాహనాలకు భారత్ నిలయంగా మారుతోంది. 2021లో జాతీయ ఆటో మొబైల్ స్కేపేజీ పాలసీ అమలులోకి వచ్చినా, నేటికీ అనేక బాలారిష్టాలు ఎదుర్కొంటున్నది. ప్రమాదాలకు గురైన వాహనాలను సరైన పద్ధతిలో రీసైక్లింగ్ చేయడం లేదు. రోడ్డు పక్కన వదిలివేయడం ఆనవాయితీగా వస్తోంది. అన్ సైంటిఫిక్ మెథడ్ ద్వారా ధ్వంసం చేస్తున్నారు. ముఖ్యంగా ఆయిల్స్,కూలెంట్స్,పగిలిన గాజు వ్యర్థాలు, వాహనాలు, పలుభాగాలు భూ ఉపరితలాన్ని కమ్మేస్తూ, కాలుష్యం పెరుగుతుంది.ముఖ్యంగా భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు, పర్యావరణ పరిరక్షణ



రెండింటికీ అవిభాజ్య సంబంధంఉందని గుర్తించాలి. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం 'అతివేగం' 2020లో జరిగిన ప్రమాదాల్లో సుమారు 91,239ప్రమాదాలు అతివేగం కారణంగా జరిగాయి అనితెలిపారు. 69.3శాతం మరణాలు సంభవించాయి. గత ఐదు సంవత్సరాలుగా రోడ్డుప్రమాదాలను పరిశీలిస్తే సుమారు 60శాతం ప్రమాదాలు అతివేగం కారణంగా జరిగాయి.గంటకు 10 కి.మీ వేగం తగ్గించి వాహనాలు నడిపితే సుమారు 12 నుంచి 18 శాతం ఇంధన ఆదా చేయవచ్చు అని నివేదికలు చెబుతున్నాయి.కర్బన్ ఉద్గారాలు, నైట్రోజన్ ఆక్సైడ్, పర్టిక్యులేట్ మేటర్ (పి.ఎమ్) తగ్గుతుంది. ఈ అంశంపై ఇటీవల అమస్టర్డామ్‌లో సర్వేచేయగా 100కి.మీనుంచి 80కి.మీ వాహన వేగం తగ్గించగలిగితే సుమారు 15 శాతం వాయుకాలుష్యం తగ్గుతుంది అని తెలిపారు. 120 కి.మీ వేగంతో జాతీయ రహదారిపై ప్రయాణం చేయడంద్వారా గాలికి వ్యతిరేకదిశలో ప్రయాణం చేయడంవల్ల ఇంధనం ఎక్కువగా ఖర్చుచేస్తున్నారు. అందుచేతనే 96.5కి.మీ వేగంతో ప్రయాణిస్తే 25శాతం ఇంధన ఆదా చేయవచ్చు. కావున ఇటీవల ప్రపంచ దేశాలు వాహన వేగం నియంత్రణకు ప్రయత్నాలు ముమ్మరంచేశారు. 'వేల్స్' ప్రభుత్వం 80కి.మీ వేగానికి వాహనాలను నియంత్రణ చేసింది. ఇక మన దేశంలో 'సేవ్ లైఫ్ ఫౌండేషన్' పరిసరాల రక్షణకు,వేగ నియంత్రణకు ప్రయత్నాలు చేస్తున్నారు. 'జీరో ఫెటలిటీ కారిడార్' ముంబై మార్గంలో అమలుచేయడం ద్వారా 52శాతం మరణాలు తగ్గాయి. ఇక ఇటీవల ప్రభుత్వాలు గ్రీన్ కారిడార్ పేరిట అడవుల్లో కూడా రహదారులు నిర్మించడం వల్ల పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉంది. అభివృద్ధి పేరిట అడవుల్లో జంతువులు జనావా సాలకు వచ్చి, చాలా మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కోకొల్లలుగా చూస్తున్నాం. పులులు, చిరుత, ఏనుగులు, వ్యవసాయ భూముల్లో సంచరిస్తూ ఇటీవల ప్రాణ, ఆస్తి నష్టం కలుగచేస్తున్నాయి. రోడ్డు నిర్మాణ సమయంలో సిగ్నల్ వ్యవస్థలో అప్పుడప్పుడు ఆసెబెస్టాస్ వాడుతున్నారు. ఇదీ పర్యావరణ కాలుష్యం పెరగడానికి కారణం అవుతుంది. దీనికి ప్రత్యామ్నాయంగా అల్యూమినియం కాంపోజిట్ ప్యానెల్స్ వాడటానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ విధంగా పర్యావరణ పరిరక్షణలో పలు విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పౌరులు, ప్రభుత్వాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ●

# అట్టడుగు వర్గాల ఆవిష్కరణలకు పెద్దపీట వేయాలి

**అలేఖ్య**

నేటి అంతర్జాల యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో మునుపెన్నడూ చూడని పురోగతిని నేటి తరం చూస్తోంది. కృత్రిమ మేధ, యంత్ర అభ్యాసన ఐటీ, రాబోట్లు, బిగ్ డేటా వంటి అనేక అంశాలను నేటితరం నేర్చుకుంటోంది. ఈ ఆధునిక శాస్త్రాల ఆధారంగా రూపొందించబడిన, అనేక ఆధునిక వస్తువులు, ఆధునిక సేవలు, ఆధునిక ఆవిష్కరణలను ధనిక వర్గం ఈపాటికే వినియోగించుకుంటూ ఉండగా సగటు మనిషి మాత్రం వీటికి దూరంగానే ఉంటున్నాడు అన్నది నిజం. మన దేశం ప్రపంచంలోనే అత్యధిక జనాభాగల దేశం మాత్రమే కాదు, అత్యధిక సమస్యలున్న దేశం కూడా మనదే కావడం అత్యంత విచారకం. ఇప్పటికీ మన దేశంలో ఎంతోమంది పేదవాళ్లు కూడు, గుడ్డ, ఆవాసం, ఆరోగ్యం రక్షిత మంచినీరు, కాలుష్యం లేని వాతావరణం వంటి ప్రాథమిక అవసరాలు కూడా అందుబాటులో లేక బాధపడుతూ ఉన్నారు. వీటన్నిటినీ పరిష్కరించడానికి సరైన పరిష్కారాలు మన దగ్గర లేవా అంటే ఉన్నాయని సమాధానం వస్తుంది.శాస్త్రసాంకేతిక రంగాలలో నేడు లభ్యమవుతున్న ఆధునిక అంశాలను వీటి పరిష్కారానికి ఉపయోగించుకున్నట్లయితే వీటికి తేలికగానే మనం పరిష్కార మార్గాలు చూపవచ్చు. కానీ వీటికి పరిష్కారాలు చూపే ఆధునిక సేవలు,ఆధునిక పద్ధతులను ఎంతో మంది మన దేశంలోని పేదవాళ్లకు అందుబాటులో ఉన్నాయి అనేదే ఇక్కడ ప్రశ్న. మన దేశంలోని అనేక సమస్యలకు అత్యంత చవకైన, అవసరమైన, నమ్మదగిన పరిష్కార మార్గాలు కూడా అనేకమంది అట్టడుగు వర్గాలకు చెందినవారి నుండి సాధ్యమవ్వటం చూస్తూ ఉంటే మనకు ఆశ్చర్యం వేయక మానదు. వీరందరూ పెద్ద పెద్ద చదువులు చదివి పరిశోధనలు చేసే శాస్త్రవేత్తలు కాదు. వీరు కేవలం తమకు వారసత్వంగా వచ్చిన విషయపరిజ్ఞానం ద్వారా ప్రకృతిలో లభ్యమయ్యే వనరుల సహాయంతో తమ చుట్టూ అలుముకున్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతున్నారు. కాశ్మీర్‌కి చెందిన ముస్తక్ అహ్మద్ రూపొందించిన మడత పెట్టగల గ్యాస్‌సిలిండర్లను మోసుకెళ్లగల వాహనం, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ధరంవీర్ కాంభోజు రూపంలో ఉపయోగకారి అయిన ఆహార శుద్ధి యంత్రం, మిట్టి కూల్ అనబడే మట్టితో రూపొందించిన రిఫ్రిజిరేటర్ వంటివన్నీ కూడా అట్టడుగు వర్గాలకు చెందిన వ్యక్తులు రూపొందించినవే ఒకప్పుడు ధరంవీర్ ఢిల్లీలో రిక్షా నడుపుకునే కార్మికుడు. కానీ ఇప్పుడు తన ఆహార శుద్ధి యంత్రాన్ని ఎంతో మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అమ్మడం ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించడమే కాకుండా కోట్ల రూపాయలను ప్రతి ఏడాది ఆర్జించడానికి సహాయపడుతున్నాడు. అంతేకాకుండా అతను రూపొందించిన ఆహార శుద్ధి యంత్రం నేడు అనేక దేశాలకు ఎగుమతి చేయబడుతోంది.ఏదైనా ఒక ఆవిష్కరణ సాధ్యం కావాలన్నా,ఆ ఆవిష్కరణ వాస్తవ రూపం దాల్చి వాణిజ్యపరంగా విజయవంతమై మార్కెట్లో అమ్ముడు పోవాలన్నా మన సాంకేతిక శాస్త్రవేత్తలు ఓ పెద్ద విధానాన్నివివరిస్తారు. సాంకేతిక సంస్థలు ఇంకుబేటర్లు స్టార్టప్‌లు సహాయం చేసే బ్యాంకులు మార్కెట్లో వస్తువుకు ప్రచారం వంటి అనేక అంశాలు ఈ విధానంలో ఇమిడి ఉన్నాయి. కానీ వీటన్నిటికీ అతీతంగా గ్రామీణ ప్రాంతంలో ప్రాథమిక విద్యకు కూడా నోచుకోని సామా



జికంగా ఆర్థికంగా వెనకబడిన అట్టడుగు వర్గాల నుండి కొత్త కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతూ సమాజంలోని సామాన్యులకు ఇవి అందుబాటులోకి రావటం చూస్తూ ఉంటే మన శాస్త్రవేత్తల విధానాలను వీళ్ల సవాలు చేస్తున్నాట్లు కనపడుతుంది. కనీసం పాఠశాల విద్య కూడా లేనివీరు తయారు చేసిన అనేక ఆవిష్కరణలను చూసి పెద్ద పెద్ద మేధావులు శాస్త్రవేత్తలు సైతం ఆశ్చర్యపోతున్నారు. కాకపోతే వీడి ఆవిష్కరణకు ఆ సాంకేతికత జోడైతే మరింత నాణ్యమైన సమర్థవంతమైన వస్తువులు సామాన్య మానవులకు అందుబాటులోకి రాగలవు. సమాజానికి అవసరమైన ఆవిష్కరణలను కనుగొనటం నేడు కొత్తేమీ కాదు. 70వ దశకంలోనే శాస్త్రవేత్తలు విజ్ఞాన శాస్త్ర ఫలాలు గ్రామీణ ప్రాంతాల్లోని అక్కడి వర్గాలకు చేరటం లేదని గుర్తించారు. గ్రామీణ ప్రాంతాల్లోనివారి అవసరాలు ప్రత్యామ్నాయ సాంకేతిక అవసరాన్ని వీరు గుర్తించారు. భారతీయ విజ్ఞాన సంస్థకు చెందిన ఏకేయన్ రెడ్డి అస్త్ర అనే సంస్థను స్థాపించి, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల అవసరాలు తీర్చడానికి శాస్త్ర సాంకేతిక రంగాలను ఆ దిశగా మళ్లించే ప్రయత్నం ప్రారంభించారు. ఆయన రూపొందించిన అత్యధిక సామర్థ్యంతో తక్కువ ఇంధనంతో పనిచేసే వంటపొయ్యిని ఇప్పటికీ కర్ణాటకలోని మారుమూల ప్రాంతాల్లో ఎంతోమంది ఉపయోగిస్తున్నారు. అదేవిధంగా 80వ దశకంలో రాజీవ్‌గాంధీ మార్గదర్శకత్వంలో రైల్వే రిజర్వేషన్ కంప్యూటరీకరణ, గ్రామీణ ప్రాంతాలకు టెలిఫోన్ సౌకర్యం, వాతావరణ పరిశోధనకు సూపర్ కంప్యూటర్ వినియోగం వంటివి విజయవంతంగా అమలుపరచడం జరిగింది. మన దేశంలోని సి డాట్ రూపొందించిన డిజిటల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజిలు అత్యధిక జనాభాగల భారతదేశం అంటే వాటి అవసరాలు చేపట్టగలుగుతోంది. అప్పటివరకు విదేశాల నుండి దిగుమతి చేసుకున్న టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల అవసరాలను తీర్చలేకపోయాయి. దీనికి ముఖ్యకారణం అత్యధిక వేడిని తట్టుకోలేకపోవడం. అదేవిధంగా ఒకేసారి ఎక్కువ మంది ఫోన్లు చేయడం వల్ల నెట్‌వర్క్ ఆగిపోవడం వంటి సమస్యలకు అవి పరిష్కారం చూపలేకపోయాయి. అక్షయతకు విద్యుత్తును అవి వాడటం వల్ల పరిసరాలు త్వరగా వేడెక్కి పాడైపోవడం వల్ల వాటిని వినియోగించడానికి ఎయిర్ కండిషనర్లు వంటి అదనపు పరికరాలు అవసరమయ్యాయి. కానీ దేశీయంగా సిడాట్ రూపొందించిన డిజిటల్ ఎక్స్ఛేంజిలు అతి తక్కువ విద్యుత్తును ఉపయోగించడం వల్ల 50 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పని చేయటం ప్రారంభించాయి. మన దేశ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఎంతోమంది చదువుకొని మేధావులు తమ మెదడులకు పదును పెట్టి కొత్త కొత్త ఆవిష్కరణలను కనుగొంటూనే వున్నారు. కాకపోతే వీరెవరూ వెలుగులోకి రావట్లేదు. ఇటువంటి వారిని వెలుగులోకి తీసుకొచ్చి, వారి ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగాల మద్దతును ఇచ్చి వారిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. 90వ దశకంలోనే ఐఐయం అహ్మదాబాద్‌కు చెందిన అనిల్‌గుప్తా ఈ బృహత్తర కార్యక్రమానికి పూనుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో వున్న నిజమైన ఆవిష్కర్తలను గుర్తించి వారి ఆలోచనలకు ఒక రూపాన్ని ఇచ్చి వారిని పారిశ్రామికులుగా తీర్చిదిద్దడం మొదలు పెట్టారు. భారత ప్రభుత్వ సహాయంతో అనిల్ గుప్తా గ్యాన్ అనే పేరుతో అట్టడుగు వర్గాల ఆవిష్కర్తల సమూహాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత అవసరం తీర్చడానికి పూనుకున్నారు. మన దేశంలోనే అంతర్జాతీయంగా పేరుపడ్డ శాస్త్ర సాంకేతిక సంస్థలు పరిశోధనా సంస్థలు అక్కడి వర్గాల ఆవిష్కర్తలకు తమ సంస్థల్లో చోటు కల్పించి వీరి ఆలోచనలకు మరింత పదును పెట్టగలిగితే వీరి నుంచి సమాజానికి అవసరమైన మరెన్నో కొత్త కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయి అనటంలో ఏ సందేహం లేదు. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## సైబర్ హ్యాకర్లు ఐసిఎంఆర్‌పై ఆరువేలసార్లు దాడులు



**న్యూఢిల్లీ, డిసెంబరు6:** దేశ రాజధానిలోని ప్రఖ్యాత ఆసుపత్రి ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగి సర్వర్లు డౌన్ అయిన విషయం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. రెండు వారాలు గడుస్తున్నా పూర్తిస్థాయిలో సర్వర్లు పని చేయడం లేదు. ఇప్పుడు మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. దేశంలోని అత్యున్నత వైద్య వ్యవస్థలే లక్ష్యంగా దుండగులు సైబర్ దాడులకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఎయిమ్స్ తర్వాత భారతీయ వైద్య పరిశోధన మండలి పై సైబర్ దాడికి యత్నించారు హాకర్స్. ఐసిఎంఆర్ వెబ్‌సైట్‌పై సుమారు 6 వేల సార్లు దాడి చేశారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఐపి అడ్రస్ ద్వారా ఆన్‌లైన్‌లో ట్రేస్ చేయగా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న హాంకాంగ్‌కు చెందిన ఐపిగా తేలిం దన్నారు అధికారులు. అయితే అప్డేటెడ్ ఫైర్‌వాల్, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవటం ద్వారా ఐసిఎంఆర్ వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురికాలేదని స్పష్టం చేశారు అధికారులు. హ్యాకర్స్ 6 వేల సార్లు ప్రయత్నించినా వారి దుశ్చర్య ఫలించ లేదన్నారు. మరోవైపు ఢిల్లీ ఎయిమ్స్ ముందు ఉన్న సఫ్దార్ గంజ్ ఆసుపత్రిపై డిసెంబర్ 4న సైబర్ దాడి జరిగింది. అయితే ఎయిమ్స్‌తో పోలిస్తే నష్టం తక్కువే నని అధికారులు తెలిపారు. ఒక రోజంతా తమ సర్వర్ పని చేయలేదని ఆసుపత్రి వైద్యులు బిఎల్ శెర్వాల్ తెలిపారు. ఎన్ఐసి కొన్ని గంటల్లోనే సేవలను పునరుద్ధరించినట్లు చెప్పారు.

# ఆందోళనలకు దారితీసిన కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు వివాదం

## మహారాష్ట్ర నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలే లక్ష్యంగా దాడులు



**బెంగళూరు, డిసెంబరు6:** కర్ణాటక, మహారాష్ట్రల మధ్య సరిహద్దు వివాదం మరింత ముదిరింది. సరిహద్దు ప్రాంతం బెళగావిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కర్ణాటక రక్షణ వేదిక ఆధ్వర్యంలో బెళగావిలో ఆందోళనలు చేపట్టారు. ఈ క్రమంలో మహారాష్ట్ర నంబర్ ప్లేట్స్ ఉన్న వాహనాలే లక్ష్యంగా దాడులు చేపట్టారు ఆందోళనకారులు. ఓ లారీ అద్దాలు పగులగొట్టిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్య మాల్లో చక్కర్లు కొడుతోంది. పోలీసులు రంగంలోకి దిగి ఆందోళనకారులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. కర్ణాటక రక్షణ వేదిక్‌కు చెందిన ఆందోళనకారులు సుమారు 400 మంది కర్ణాటక జెండాలు పట్టుకుని ధార్వాడ్ జిల్లా నుంచి బెళగావికి వెళ్లి నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే మహా రాష్ట్ర వాహనాలపై రాళ్లు రువ్వారు. పుణె నుంచి బెంగళూరు వెళుతున్న ఓ లారీ విండ్‌షీల్డ్, అద్దం ధ్వంస మైంది. ఈ క్రమంలో భారీగా బలగాలను మోహరించింది ప్రభుత్వం. అయినప్పటికీ పోలీసుల మాట పట్టించుకోకుండా రోడ్లపై బైఠాయించారు. మహారాష్ట్ర, కర్ణాటక మధ్య 21 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. సరిహద్దు గ్రామాల వద్ద వెయ్యి మందికి పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు 1960లో భాష ఆధారంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మరాఠీ మెజారిటీ ప్రాంతాన్ని కర్ణాటకకు తప్పుగా ఇచ్చారని మహారాష్ట్ర వాదిస్తోంది. దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్లింది మహారాష్ట్ర. ప్రస్తుతం రెండు రాష్ట్రాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇదిలా ఉంటే మహారాష్ట్రలో తమకు చెందిన కొన్ని గ్రామాలు ఉన్నాయని కర్ణాటక ఇటీవల పేర్కొంది. దీంతో వివాదం మరింత ముదిరింది. మహారాష్ట్రకు చెందిన మంత్రులు చంద్రకాంత్ పాటిల్, శంభురాజ్ దేశాయ్‌లు బెళగావిలో పర్యటించేందుకు సిద్ధమయ్యారు. అయితే వారి పర్యటన శాంతిభద్రల సమస్య తలెత్తేలా చేస్తుందని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై హెచ్చరించటంతో తమ పర్యటనను రద్దు చేసు కున్నారు. సరిహద్దు వివాదంపై ఈ ఇరువురు మంత్రులను కోఆర్డినేటర్లుగా నియమించింది మహారాష్ట్ర. వారం క్రితం సైతం బెళగావిలో ఓ కళాశాల ఉత్సావాల్లో సరిహద్దు వివాదం తెరపైకి వచ్చింది. ఓ విద్యార్థి కర్ణాటక జెండాను ప్రదర్శించడంతో మరాఠీ విద్యార్థులు అతడిపై దాడి చేశారు.

## ప్రపంచంలో 65.06 కోట్ల మందికి కరోనా 66.48 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, డిసెంబరు 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 65.06 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.48 లక్షలమంది చనిపోయారు. మరో 37,125 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 62.74 కోట్లవరకూ నమోదుకాగా మరో 1.65కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప్‌దేశాల్లో 23.93 కోట్లమందికి వైరస్‌సోకి 19.64 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 23.35 కోట్లవరకూ నమోదుకాగా మరో 38.73లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.95 కోట్లమందికి కరోనాసోకి 15.66 లక్షలమందిచనిపోయారు. మరో 8698 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 11.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.15 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 20.04కోట్లమందికి కరోనాసోకి వారిలో 15 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 79.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికాలో మొత్తం 6.54 కోట్లమందికిపైగా కరోనా కేసులునమోదుకాగా 13.37 లక్షల మంది చనిపోయారు.

రికవరీలు 6.32కోట్లకు పైగా నమోదుకాగా మరో 8,36,930 మంది పరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,125 మంది చని పోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,35,854 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.31కోట్లవరకూ కరోనా బాధితులున్నారు.

## అఫ్ఘానిస్థాన్‌లో బస్సుపై బాంబుపేలుడు ఏడుగురు చమురు కార్మికులు మృత్యువాత

**కాబూల్, డిసెంబరు 6:** ఉత్తర అఫ్గానిస్థాన్‌కు చమురు కార్మికులను తీసుకెళ్తున్న ఓ వాహనం వద్ద మంగళవారం సంభవించిన బాంబు పేలుడు కారణంగా ఏడుగురు వ్యక్తులు మృత్యువాత పడ్డారని పోలీసులు తెలిపారు. బల్క్ ప్రాంతానికి చెందిన ఓ బస్సు చమురు కార్మికులను హైరతన్‌కు తరలిస్తుండగా మంగళవారం ఉదయం 7 గంటలకు ఈ పేలుడు సంభవించిందని ఉత్తర బల్క్ ప్రాంతానికి చెందిన పోలీసు అధికార ప్రతినిధి మహమ్మద్ అసిఫ్ వజేరీ తెలిపారు. కాగా మరోచోట మజారే షరీఫ్ వద్ద జరిగిన మరో పేలుడులో ఆరుగురు వ్యక్తులు గాయపడ్డారని ఆయన అన్నారు. బాంబు పేలుడుకు సంబంధించిన కారణాలు వెంటనే తెలియరాలేదని, ఈ పేలుడు ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, బాంబుపేలుడు ఘటనకు బాధ్యుడైన వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారని పోలీసు ప్రతినిధి వజేరీ తెలిపారు. హైరతన్ పట్టణంలోని అఫ్గానిస్థాన్ ప్రధాన రద్దీ ప్రాంతాల్లో బల్క్ ప్రాంతం ఒకటని, ఈ ప్రాంతం ఉజ్బెకిస్థాన్ సరిహద్దుల్లో ఉంటుంది. ఈ ప్రాంతం నుంచి మధ్య ఆసియాకు రైలు, రోడ్డు మార్గాలు అనుసంధానమై ఉన్నాయి.

## సామాజిక అసమానత్వం డిజిటల్‌లోనూ ఉంది: ఆక్స్‌ఫామ్ నివేదిక

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** కులం, మతం,లింగం,ప్రాంతం కారణంగా దేశంలో నెలకొన్న అసమానతలు డిజిటల్ సాంకేతికత లభ్యతలోనూ ఆందోళనకరంగా కనిపిస్తున్నాయని ఆక్స్‌ఫామ్ ఇండియా తాజా నివేదికలో వెల్లడైంది. ఇండియా ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ 2022:డిజిటల్ డివైడ్ పేరుతో ఈ నివేదికను వెల్లడించారు. దీని ప్రకారం... 2021లో దేశంలో ఫోన్లు ఉన్న పురుషులు 61 శాతం కాగా, మహిళలు 31 శాతం మాత్రమే. డిజిటల్ లభ్యతను పరిశీలించినపుడు మహిళలకన్నా పురుషులకు అధికంగా ఉంది. పట్టణవాసులు, ఉన్నత కులాలు, వర్గాలవారికి అధికంగా లభ్యమవుతోంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ(సిఎంఐఇ) 2018 జనవరి నుంచి 2021 డిసెంబర్ వరకు నిర్వహించిన ఇంటింటి సర్వే ప్రాథమిక సమాచారాన్ని ఈ నివేదిక విశ్లేషించింది. ముఖ్యంగా ఇంటర్నెట్ యాక్సెస్, మొబైల్, కంప్యూటర్, తదితర అంశాలపై సేకరించిన గణాంకాలను పరిగణనలోకి తీసుకుంది. దీంతోపాటు జాతీయ నమూనా సర్వే(ఎన్ఎస్ఎస్) వివరాలనూ ఈ నివేదిక కోసం తీసుకున్నారు. సామాజిక వర్గాల్లో చూస్తే..జనరల్ కేటగిరీలో 8 శాతం మందికి కంప్యూటర్, ల్యాప్‌టాప్ అందుబాటులో ఉంది. ఎస్‌టిల్లో ఒక్క శాతం, ఎస్‌సిల్లో రెండు శాతం మందికి అందుబాటులో ఉంది. వేతనజీవులైన శాశ్వత ఉద్యోగుల్లో 95 శాతంమంది వద్ద ఫోన్ ఉండగా, నిరుద్యోగులు, ఉద్యోగాన్వేషణలో ఉన్నవారిలో 50 శాతంమంది వద్దే ఫోన్ ఉంది. గ్రామీణ జనాభాలో కరోనాకు ముందు 3 శాతం మంది వద్దే కంప్యూటర్ ఉండగా, ఆ తర్వాత అది ఒక్క శాతానికి తగ్గింది. పట్టణాల్లో 8 శాతంమంది వద్ద కంప్యూటర్ ఉంది. మొబైల్ ఇంటర్‌నెట్‌ను వినియోగిస్తున్న పురుషుల కన్నా మహిళలు 33 శాతం తక్కువగా ఉన్నట్లు పేర్కొంది. జిఎస్ఎంఎ మొబైల్ జెండర్ గ్యాప్ నివేదిక 2021ని ఆక్స్‌ఫామ్ ఉటంకించింది.



## పిల్‌కక్షిదారునికి సుప్రీం రూ.లక్ష జరిమానా

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసి కోర్టు సమయం వృధాచేసారన్న అభియోగాలపై ఒక కక్షిదారునికి సుప్రీంకోర్టు లక్షరూపాయలు జరిమానా ఖర్చులుకింద చెల్లించాలని ఆదేశించింది. ఒక నాయకుడిని మతాధిపతిగాను, లేదా పరమాత్మగాను ప్రకటించాలని కక్షిదారుడు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసారు. పిటిషనర్‌స్వయంగా కోర్టుకు హాజరయి శ్రీశ్రీ అనుకుల్ చంద్రను ఆధ్యాత్మిక గురువుగా పౌరులు ఆమోదించేవిధంగా మార్గదర్శకాలు జారీచేయాలని కోరారు. రాజ్యాంగంలోని 32వ అధికరణం కింద ఆయన కోర్టులో పిటిషన్‌వేసారు. ఈఅధికరణం వ్యక్తులు, పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షించేందుకు పొందుపరిచిందని తెలిసిందే. భారత్ ఒక లౌకికవాద దేశమని, భారత పౌరులు దేనినైనా విశ్వసించవచ్చుని, వారిని ఒత్తిడిచేసి ఫలానా మత నాయకుడినే విశ్వసించాలని చెప్పకూడదని, ఆయన్ను పరమాత్మ అని అత్యున్నత ఆధ్యాత్మిక గురువు అని ఎలా చెప్పగరని, మీకు నమ్మకం ఉంటే మీరు విశ్వసించవచ్చని సుప్రీం చురకలువేసింది. అయితే ఇతరులను ఆయన్నే నమ్మాలని ఒత్తిడిచేయడం వీలుపడదని, ఇతరులను మీ భావాల్లో పాల్గొనాలనకూడదని జస్టిస్ ఎంఆర్‌షా పిటిషనర్‌కు చీవాట్లు పెట్టారు. పిటిషనర్ తన పిటిషన్‌ను చదివి వినిపించేందుకు సిద్ధం అవుతుండటంతో జస్టిస్ షా జోక్యంచేసుకుని కోర్టుఉన్నది ప్రసంగాలు వినేందుకు కాదని ఆగ్రహించారు. మేం మీపై ఖర్చులు విధిస్తున్నాం. ఇలాంటిప్రజా ప్రయోజన వ్యాజ్యాలతో ఇతరులు కూడా ఇకపైవచ్చేందుకు సంకోచిస్తారని అందువల్ల పిటిషనర్ లక్ష రూపాయలు ఖర్చులకింద నాలుగువారాల్లోపు చెల్లించాలని బెంచ్ ఆదేశించింది.

పిటిషనం క్షమాపణలను కూడా పరిగణనలోనికి తీసుకోలేదు.



## చట్టాలపై అమెరికా సర్కారుకు 'మెటా' హెచ్చరిక

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ఫేస్‌బుక్, ఇన్‌స్టా, వాట్సాప్‌ల మాతృసంస్థ మెటా ఓ చట్టం విషయంలో అమెరికా ప్రభుత్వానికే హెచ్చరికలు జారి చేసింది. ఈ చట్టం అమల్లోకి వస్తే అక్కడి మీడియా సంస్థలు ఫేస్‌బుక్‌లో షేర్ చేసే కంటెంట్ ఫీజు విషయంలో బలంగా బేరమాడే అవకాశం లభిస్తుంది. ఈ నేపథ్యంలో తాము వార్తా సంస్థలకు ట్రాఫిక్‌పెంచేందుకు సహకరిస్తున్నా మని మెటా చెబుతోంది. ఫేస్‌బుక్‌లో కంటెంట్ పోస్టు చేయడం వాటి ప్రయోజనాలకు అనుకూలంగా ఉంటుందని పేర్కొంది. గతంలో ఇలాంటి చట్టాన్ని ఆస్ట్రేలియా కూడా ప్రవేశపెట్టింది. అప్పట్లో ఆస్ట్రేలియా మీడియా సంస్థల వార్తలను ఫేస్‌బుక్ కొన్నాళ్లు సస్పెండ్ చేసింది. తాజాగా ఇటువంటి చట్టాన్నే అమెరికాలో పరిశీలిస్తున్నారు. దీనిని జెసిపిఎ పేరిట మిన్నెసోటా సెనేటర్ యామీ క్లోబౌషర్ కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు అన్ని విభాగాల నుంచి మద్దతు లభించింది. సోషల్ మీడియా సంస్థలకు ఫీజు విషయంలో సమష్టిగా డిమాండ్ చేయడానికి ఈ చట్టం వార్తా సంస్థలకు అవకాశం కల్పిస్తుంది. సోషల్ మీడియా సంస్థలకు వచ్చే వాణిజ్య ప్రకటనల ఆదాయంలో వార్తా సంస్థలు భారీ వాటా కోరే అవకాశం ఉంది. ఇప్పటికే వార్తల నుంచి ఫేస్‌బుక్ భారీ ఎత్తున ఆదాయాన్ని పొందుతోందని మీడియా కంపెనీలు ఆరోపిస్తున్నాయి. కరోనా సమయంలో వార్తా సంస్థలు ఆదాయం లేక ఇబ్బంది పడుతుంటే మెటా మాత్రం భారీగా ఆర్జించింది. మరోవైపు మెటా వాదనలు దీనికి భిన్నంగా ఉన్నాయి. ఇప్పటికే వార్తా సంస్థల వీక్షకుల సంఖ్యను తాము గణనీయంగా పెంచుతున్నట్లు చెబుతోంది. మెటా ప్రతినిధి ఆండీ స్టోన్ మాట్లాడుతూ జాతీయ భద్రతా చట్టంలో భాగంగా అసమగ్రంగా పరిశీలించిన జర్నలిజం బిల్లును కాంగ్రెస్ ఆమోదిస్తే గనుక మా వేదికపై నుంచి అమెరికాకు సంబంధించిన వార్తలను తొలగించే విషయాన్ని పరిశీలించాల్సి వస్తుంది అని హెచ్చరించింది. ఫేస్‌బుక్‌లో మొత్తం షేర్ చేసే వార్తల నుంచి లభించే ఆదాయం అతి స్వల్పమని మెటా వెల్లడించింది. తాజాగా అమెరికాలో పెద్ద టెక్ కంపెనీల ఆధిపత్యాన్ని కట్టడి చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న చాలా చట్టాల్లో ఇది కూడా ఒకటి. అమెరికన్ ఎకనామిక్ లిబర్టీస్ ప్రాజెక్టు పరిశోధకుడు మాట్ స్టోలర్ స్పందిస్తూ మీడియా సంస్థలకు మెటా సజీవంగానే తినేస్తోందని వ్యాఖ్యానించారు.

ఏకచత్రాధిపత్యం ప్రజాస్వామ్యాలకు ఎంత ప్రమాదకరమో అమెరికా కాంగ్రెస్‌ను బెదిరించేందుకు మెటా చేస్తున్న యత్నాలు తెలియజేస్తున్నాయి అని పేర్కొన్నారు.




## జాల్వార్ నుంచి భారత్‌జోడో యాత్ర పునఃప్రారంభం

**ఝాల్వార్, డిసెంబరు 6:** రాజస్థాన్‌లోప్రవేశించిన రాహుల్ గాంధీ భారత్‌జోడోయాత్ర ఝాల్వార్ సమీపంలోనిఖేల్‌సంకుల్‌నుంచి ప్రారంభం అయింది. రాజస్థాన్ మాజీ డిప్యూటిసిఎం సచిన్‌పైలట్ అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు ఈయాత్రలో రాహుల్‌గాంధీకి తోడుగా పాదయాత్రలో పాల్గొన్నారు. రాజస్థాన్‌లోప్రవేశించిన సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ ఏర్పాటుచేసిన స్వాగత వేదికపై రాహుల్‌తోపాటు గెహ్లోత్, సచిన్‌పైలట్‌లు కలిసి గిరిజన కళాకారులతో నృత్యంచేయడం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. అనంతరం జాల్వార్‌లో గాంధీ మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్‌లను తూర్పారబట్టారు. కాంగ్రెస్ అనేది మహాత్మాస్థాపించిన పార్టీ అని అంతేకానీ సావర్కర్; నాథూరామ్ గాడ్సేలు స్థాపించిన పార్టీ కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మహాత్మాగాంధీ పార్టీ అని నొక్కిచెప్పారు. ఎలా కష్టపడిపనిచేయాలో మాకు పూర్తిగా తెలుసునని చెప్పారు. ఆదివారం ఉదయమే కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్ర రాజస్థాన్‌కు చేరింది. ఈసందర్భంగానే గెహ్లాత్, పైలట్ వర్గీయులమధ్య పోస్టర్‌వార్ పతాకస్థాయికి నడిచింది. ముఖ్యమంత్రి వర్గీయులు పైలట్ వర్గీయులు ఏర్పాటుచేసిన పోస్టర్లస్థానంలో తమవి ఏర్పాటుచేసేందుకు ఉపక్రమించడంతో ఘర్షణ మొదలయింది. ఇప్పటికే పాదయాత్రను రాజస్థాన్‌లో విజయవంతంచేసేందుకు ఎఐసిసి నేత కెసివేణుగోపాల్ పార్టీశ్రేణులతోసమావేశం నిర్వహించారు. ఆయనపర్యటన జరిగిన వెనువెంటనే ఈ ఘర్షణ నమోదుకావడం గమనార్హం. గెహ్లోత్; పైలట్‌లు చేయిచేయి కలిపి పార్టీశ్రేణుల్లో తమమధ్య సమైక్యత ఉందన్న సంకేతాలు పంపించినా ఆదివారం నాటి పోస్టర్‌వార్ వారిమధ్యఅంతరాలు అలాగే కొనసాగుతున్నాయని తేలింది. ఈనెల3వ తేదీనే పైలట్ ఒక విడియోను విడుదలచేస్తూ పార్టీశ్రేణులు ప్రజలు విరివిగా రాహుల్ భారత్‌జోడోయాత్రలోపాల్గొనాలని పిలుపునిచ్చారు.

## తల్లి గర్భాన్ని సాగు భూమిగా చూడలేం

### బద్రుద్దీన్ అజ్మల్‌పై అసోం సిఎం ఆగ్రహం

**డిస్పూర్, డిసెంబరు 6:** హిందూ పురుషులు అక్రమ సంబంధాలు పెట్టుకుని, 40 యేళ్ల దాటిన తర్వాత పెళ్లి చేసుకుంటారని, అందుకే హిందూ జనాభా పెరగడం లేదని అస్సోం ఎంపీ ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ వ్యాఖ్యానించిన విషయం విదితమే. ముస్లిం పురుషులు 21 యేళ్ల దాటగానే పెళ్లి చేసుకుంటారని, హిందువులు కూడా ఇదే అనుసరించాలని హితవు పలికారు. సారవంతమైన భూమిలో విత్తనాలను నాటితే మంచి ఫలితాలను ఆశించవచ్చని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి గర్భాన్ని వ్యవసాయ క్షేత్రంగా చూడలేమని హిమంత అన్నారు. ఎక్కువ మంది పిల్లలను కనాలని చెప్పడం మహిళలను అవమానించడమేనని చెప్పారు. ఓ బహిరంగసభలో హిమంత మాట్లాడుతూ, ముస్లింల ఓట్లు తనకు అవసరం లేదని, కానీ అజ్మల్ చెపుతున్న మాట వినొద్దని మీకు సూచిస్తున్నానని అన్నారు. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలను కనొద్దని హితవు పలికారు. అప్పుడే మీ పిల్లలను మంచి క్రీడాకారులుగా, డాక్టర్లుగా, ఇంజినీర్లుగా ఉన్నతమైన వ్యక్తులుగా పెంచవచ్చని చెప్పారు. మహిళలు పిల్లలను కనే కర్మాగారాలు అని నమ్మించడానికి అజ్మల్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. హిందూ మహిళలు ఎంత మంది పిల్లలను కనాలి అని చెప్పే హక్కు అజ్మల్‌కు లేదని అన్నారు. పిల్లలను పెంచేందుకు అజ్మల్ డబ్బు చెల్లించేందుకు సిద్ధంగా ఉంటే తాను కూడా 10 మంది పిల్లలను కంటానని చెప్పారు.



## పుట్టబోయే పిల్లలకు బాంబు,గన్, శాటిలైట్‌పేర్లు

### ఉత్తర కొరియా ప్రజలకు అధ్యక్షుడు కిమ్ తాజా ఆదేశాలు


**ప్యోంగ్యాంగ్,(ఉత్తరకొరియా),డిసెంబరు 6:** నియంతపోకడలతో నిత్యం ప్రపంచదేశాల దృష్టిలో పడుతున్న ఉత్తరకొరియా నియంత అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ తాజాగా ప్రజలు తమకు పుట్టబోయే పిల్లలకు కూడా గన్, బాంబ్, క్షిపణి వంటిపేర్లు పెట్టాలని ఆదేశాలు జారీచేసారు. ఎలాంటి బట్టలు వేసుకోవాలి, ఎలా జీవించాలి ఏం తినాలి అనేది కూడా ఇక్కడ కిమ్ ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. బాంబులు తుపాకులపై తనకు ఉన్న అతిప్రేమను దేశప్రజలపై రుద్దుతున్న కిమ్ తాజాగా తమకు పుట్టే పిల్లలకు బాంబు,గన్, శాటిలైట్ వంటి దేశభక్తికలిగిన పేర్లనుపెట్టాలని తల్లితండ్రులను ఆదేశించారు. ఈ ఆదేశాలు పాటించకపోతే తీవ్రపరిణామాలు ఎదుర్కోనాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇదేసమయంలో ఇప్పటికేపెట్టిన పేర్లను కూడా మార్చాలని తల్లితండ్రులను అధికారులు ఒత్తిడిచేస్తున్నారు. తల్లితండ్రులు తమ పిల్లలకు దేశభక్తితో సైద్ధాంతికంగాపేర్లుపెట్టాలని స్పష్టంచేసారు. అంతకుముందు దక్షిణకొరియాలో ఉపయోగించినపేర్లను పోలి ఉండే ఎరీ అంటే లవ్డ్‌వన్, సుమి అంటే సూపర్‌బ్యూటీ వంటివి ఉత్తరకొరియాలో కూడా అనుమతించారు. తాజాగా పిల్లల పేర్లు మార్చకపోతే ప్రజలు జరిమానాలు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నియమాన్ని పాటించడంలో వైఫల్యాన్ని సోషలిస్టు వ్యతిరేకంగాపరిగణించి జరిమానా విధించేందుకు కిమ్‌నిర్ణయించినట్లు అంతర్జాతీయ పత్రికలు కథనాలుప్రచురించాయి. పోక్2 అంటే బాంబు, చుంగ్‌సిమ్ అంటే విధేయత, యూసాంగ్ అంటే ఉపగ్రహం వంటిపేర్లను పిల్లలకు పెట్టాలని తల్లితండ్రులను ఆదేశించారు. ఉత్తర,దక్షిణకొరియాలమధ్య ఉద్రిక్తతలనేపథ్యంలో ఈ ఆదేశాలు జారీచేసారు. గత ఏడాది దివంగత ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఇల్ పదో వర్ధంతి సందర్భంగా 11 రోజులసంతాపదినాలుప్రకటించారు. ఇందులోభాగంగా నవ్వడం, షాపింగ్‌చేయడం, మద్యపానం నిషేధించినట్లు నివేదికలు వచ్చాయి. మద్యపానం, పుట్టినరోజులు జరుపుకోకూడదు. బహిరంగంగా నవ్వడం, ఏడవడం కూడా వీల్లేదు. ఎలాంటి వేడుకలు నిర్వహించకూడదని, వాటిలో పాల్గొనకూడదని ఆదేశాలుజారీ అయ్యాయి. చివరికి ఇంట్లో ఎవ్వరైనాచనిపోయినా కన్నీళ్లు రాకూడదని హుకుంజారీచేసారు. అంతేకాకుండా తాజాగా దక్షిణకొరియాకు చెందిన ఒక చలనచిత్రం చూసారని ఇద్దరు పిల్లల్ని తాజాగా ఉత్తర కొరియాలో కాల్చి చంపేయడం కింగ్ నియంతృత్వానికి పరాకాష్ట అని చెప్పుకోవచ్చు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 163, మృతి ఒక్కరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,73,783

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 163 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,73,783 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,38,805 మంది కోలుకోగా 4345 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,633కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,999కి చేరగా,79,87,314 మంది వరకు కోలుకున్నారు. 1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,737కి చేరింది. అందులో 67,53,662 మంది కోలుకున్నారు. 71,504మంది మరణించారు.

## ఆశిష్‌మిశ్రా సహా 13 మందిపై అభియోగాల విచారణ 16వ తేదీ విచారిస్తామని లఖింపూర్ కోర్టు వెల్లడి



**లఃంపూర్, డిసెంబరు 6:** రాష్ట్రంలోని లఃంపూర్‌ఖేరిలో రైతులపైకి తన కాన్వాయిని పోనివ్వడంద్వారా రైతులు ఇతరుల మరణాలకు కారకుడుగా అభియోగాలు నమోదుచేసిన కేంద్ర మంత్రి కుమారుడు ఆశిష్‌మిశ్రా మరో 13 మందిపై కోర్టు విచారణకు సమ్మతించడంతోపాటు వారిపై అభియోగాలను కూడా నమోదుచేసింది. గత ఏడాది 2021 అక్టోబరులో లఃంపూర్‌ఖేరిలోని టికునియాలో జరిగిన సంఘటనలో నలుగురు రైతులు చనిపోయారు. కేంద్రహోంశాఖ సహాయ మంత్రి అజయ్‌కుమార్‌మిశ్రా కుమారుడు ఆశిష్‌మిశ్రా ఈసంఘటనలో ప్రధాన నిందితుడుగా తేల్చారు. జిల్లా ప్రభుత్వ కౌన్సెల్ అరవింద్‌త్రిపాఠి మాట్లాడుతూ కోర్టు అదనపు జిల్లాజడ్జి సునీల్‌కుమార్‌వర్మ ఈనెల 16వ తేదీ విచారణకు నిర్ణయించినట్లు తెలిపారు. హత్య, హత్యాయత్నం, దాడులు, ఆయుధ చట్టం ఇతరత్రా కేసులు వీరిపై నమోదయ్యాయి. మిశ్రాతోపాటుమ రో 13 మందిపై కేసులు నమోదు చేసారు. నలు గురు రైతులు, ఒక జర్నలిస్టు ఈ సంఘటనలో చని పోయారు. మంత్రి కాన్వాయ్‌ని వేగంగా పోనీయడమే ఇందుకు కారణం అయింది. అశిష్ మిశ్రా, నందన్‌సింగ్ బిస్త్ మరికొందరిని ఎంవి చట్టం, ఐపిసి, ఆయుధ చట్టాలకింద కేసులునమోదుచేసారు. ఖర్త్రి జిల్లాకోర్టు ఈనెల ఐదవ తేదీ మిశ్రా దాఖలుచేసిన డిశ్చార్జి పిటిషన్‌ను కొట్టివేసింది. సుప్రీం కోర్టు బెంచ్ జస్టిస్ బిఆర్‌గవాయి, బివి నాగరత్న గతనెల11వతేదీ దాఖలయిన విచారణచేపట్టి బెయిల్ దరఖాస్తుపై విచారణను ఉపసంహరించుకున్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతపురం జిల్లా పర్యటన

## నాలుగు రోజులు జిల్లాలోనే మకాం - రోజుకు రెండు నియోజకవర్గాల్లో పర్యటన - పార్టీ బలోపేతానికి చర్యలు

**అనంతపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో:** వైసీపీ సీనియర్‌నేత, రీజనల్ కోఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతపురం జిల్లాలో నాలుగు రోజులపాటు తిష్టవేయనున్నారు. నియోజకవర్గాల్లో తిరిగి పార్టీ బలోపేతంపై ఆరా తీయనున్నారు. రోజుకు రెండు నియోజకవర్గాల చొప్పున పర్యటించనున్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాష్ట్ర క్యాబినెట్‌లోనే కీలకం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి



అత్యంత సన్నిహితుడుగా ఉంటారు. ఈ నేపథ్యంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతపురం జిల్లా పర్యటన చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 9వ తేదిన కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లో, 10వ తేదిన గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గాల్లో, 11వ తేదిన తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోనూ, 12వ తేదిన రాప్తాడు, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించనున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నేతలు నియోజకవర్గ పరిశీలకులతో కలిసి నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించనున్నారు. పార్టీలో చిన్న సమస్యను కూడా వదలకుండా ఫోకస్‌పెట్టేందుకు మంత్రి సన్నద్ధమవుతున్నారు. ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని రాజకీయంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో టిడిపి, వైసీపీ అభ్యర్థుల ఎంపికకు సన్నద్ధం అవుతున్నాయి. ప్రభుత్వాన్ని ముందుగానే రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నట్లు ప్రచారం కూడా సాగుతోంది. ఈ పరిస్థితుల్లో ఇటు టీడీపీ, అటు వైసీపీ వివిధ సర్వే నివేదికలను ముందు పెట్టుకుని అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తున్నట్లు తెలియవచ్చింది. అందులో భాగంగా రీజనల్ కోఆర్డినేటర్ హోదాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ బలోపేతం పేరుతో నియోజకవర్గాల వారీగా పర్యటిస్తున్నప్పటికీ నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల ఎంపికకు ఓ నివేదికను సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఇచ్చే అవకాశం లేకపోలేదు. పార్టీ బలోపేతం కోసమే పర్యటిస్తున్నానని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెబుతున్నప్పటికీ నియోజకవర్గాల్లో ప్రస్తుతం పార్టీ పరిస్థితి, ఎమ్మెల్యేల పనితీరుపై ఫోకస్ పెట్టే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వైసీపీని ప్రజలకు మరింత దగ్గర చేశాయని, రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీకి మంచి ఆధరణ లభిస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేసేందుకే కృషి చేస్తున్నామని, ఇందులోభాగంగా రీజనల్ కోఆర్డినేటర్‌గా అనంతపురం జిల్లాపై ముందుగా దృష్టి సారిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నాలుగు రోజులపాటు అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్నట్లు, ప్రతి నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేసి వచ్చే ఎన్నికల్లో మరింత భారీ మెజార్టీతో విజయవం సాధించడమే లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు.

నియోజకవర్గాల్లో పార్టీ పరంగా ఎటువంటి సమస్యలు మా దృష్టికి వచ్చినా, వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. పార్టీ ముఖ్య నాయకులు ఈ సమావేశాలకు హాజరై పార్టీ బలోపేతానికి మరింత శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన వెల్లడించారు.

# హోంగార్డుల ఆత్మగౌరవాన్ని పెంచింది వైఎస్ జగన్మోహనరెడ్డి మాత్రమే



హోంగార్డులతో కరచాలనంచేస్తున్న ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

## - జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో హోంగార్డులు పడుతున్న ఇబ్బందులను గమనించి అధికారంలోకి రావటంతోనే వారి జీతాలను రూ.18 వేల నుండి రూ.21 వేలకు పెంచి వారి పురోభివృద్ధికి కృషిచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాత్రమేనని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్ అండ్ బి అతిధిగృహంలో మంగళవారం నిర్వహించిన హోంగార్డుల 60వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ హోంగార్డుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుందన్నారు. వారి జీవన విధానాన్ని మెరుగుపర్చేందుకు పోలీస్‌శాఖలో సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాలలో 15 శాతం, ఏపి ఎస్‌పి పోలీసు శాఖలో 20 శాతం రిజర్వేషన్లు కల్పించటం జరిగిందన్నారు. అలాగే ప్రమాదాలకు గురైన వారికి రూ.5 లక్షలు, మృతి చెందిన వారికి రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించారన్నారు. స్థానిక సిఐ అడపా నాగమురళి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, పట్టణ ఎస్ఐ బివి రామారావు, చిల్లకల్లు ఎస్ఐ సిహెచ్ చినబాబు, వైసిపి నాయకులు ఏ శ్రీకాంత్, హోంగార్డులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయస్ఫూర్తితో పరిపాలన

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భావజాలాన్ని పునికిపుచ్చుకున్న సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తన పరిపాలనలో బలమీన వర్గాలకు సమన్యాం అందిస్తూనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ప్రభుత్వవిప్ ఉదయభాను అన్నారు. డాక్టర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు.

అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, వైసిపి నాయకులు ఏ శ్రీకాంత్, లాహోరి బద్దునాయక్, గుంజ లక్ష్మణ, గోగుల వెంకయక్య, బూడిద నరసింహారావు, కన్నమాల శామ్యూల్, నాగభూషణం, తన్నీరు నాగేంద్ర, సాదుపాటి రాజు, కాశీ కిషోర్, పూసల పుల్లారావు, కాటగాని నరసింహారావు, ఖాదర్‌బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో జెసి సోదరులకే ఛాన్స్

## తండ్రులే బరిలో దిగాలని చంద్రబాబు ఆదేశాలు - వేడెక్కుతున్న టిడిపి రాజకీయాలు



జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** వచ్చే ఎన్నికల్లో జెసి సోదరులనే బరిలో దింపాలని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పార్టీలో అంతర్గతంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలియవచ్చింది. ఈ ఎన్నికలు హోరాహోరీగా జరగనున్నందున అనంతపురం పార్లమెంట్ నుంచి జెసి దివాకర్‌రెడ్డి, తాడిపత్రి అసెంబ్లీ నుంచి జెసి ప్రభాకర్‌రెడ్డిని బరిలో దింపాలని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు ఈ మేరకు జెసి సోదరులకు కూడా తెగేసి చెప్పినట్లు టీడీపీలో చర్చ జరుగుతోంది. ఈ ఎన్నికల్లో కొడుకుల బదులు తండ్రులను బరిలోకి దింపితేనే బాగుంటుందని టీడీపీ విజయావకాశాలు మెరుగవుతాయని టీడీపీ అంతర్గత సర్వేల్లో వచ్చిందని ఆ మేరకు జెసి సోదరులనే వచ్చే ఎన్నికల్లో బరిలో దింపి వైసీపీ తడాఖా చూడాలని పార్టీ అధినేత చంద్రబాబునాయుడు యోచిస్తున్నట్లు తెలియవచ్చింది. 2019 ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్ నుంచి టిడిపి అభ్యర్థిగా జెసి పవన్‌రెడ్డి, తాడిపత్రి టిడిపి అభ్యర్థిగా జెసి అస్మిత్‌రెడ్డిలు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో తమ బదులు జెసి సోదరులు ఇద్దరు కొడుకులను బరిలో దించారు. యువకులుగా వారినే ప్రోత్సహించాలని ఇటు జెసి దివాకర్‌రెడ్డి, అటు జెసి ప్రభాకర్‌రెడ్డి నిర్ణయం తీసుకుని వారికి టికెట్లు వచ్చే విధంగా చేశారు. అయితే వైసీపీ గాలిలో 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి తలారి రంగయ్య చేతిలో జెసి పవన్‌రెడ్డి ఓడిపోయారు. అదే విధంగా తాడిపత్రి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి కేదిరెడ్డి పెద్దారెడ్డి చేతిలో జెసి అస్మిత్‌రెడ్డి ఓడిపోయారు. రాబోయే ఎన్నికల్లో కూడా తాడిపత్రి నుంచి జెసి అస్మిత్‌రెడ్డి పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఆ మేరకు వీలును బట్టి తాడిపత్రి నియోజకవర్గంలో జెసి అస్మిత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. ఇదే సమయంలో జెసి పవన్‌రెడ్డి అనంతపురం అర్బన్ లేదా అనంతపురం పార్లమెంట్ నుంచి పోటీ చేయాలని ఆశించారు. వచ్చే ఎన్నికల్లో అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని జెసి పవన్‌రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. అనంతపురం కేంద్రంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. అయితే కొద్ది కాలంగా జెసి పవన్‌రెడ్డి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. జెసి పవన్‌రెడ్డి వర్గంకూడా కార్యకలాపాలు సన్నగిల్లాయి. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు జెసి పవన్‌రెడ్డిని పిలిపించుకుని అనంతపురం అర్బన్‌లో మీరు జోక్యం చేసుకోవద్దండి, మీకు అండగా నేనుంటాను పార్టీ తరుపున మీకు ఏం చేయాలో నాకు తెలుసు అంటూ చెప్పడం వల్ల తప్పనిసరి పరిస్థితుల్లో జెసి పవన్‌రెడ్డి మిన్నకుండిపోయినట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. జెసి దివాకర్‌రెడ్డికి కూడా ఇదే తరహాలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నచ్చజెప్పడం వల్ల విలేకర్ల సమావేశాలకు, పార్టీ కార్యక్రమాల్లో స్తబ్దతగా ఉన్నారు. మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి అప్పుడప్పుడు తాడిపత్రి నియోజకవర్గంలో పర్యటించడం మినహా పార్టీ కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొనడం లేదని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో జెసి పవన్‌రెడ్డి రాజకీయాలకు దూరంగాఉండటం చర్చనీయాశంగా మారింది. రాబోయే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేస్తాడో.. లేక పోటీ చేయడో అన్నది చర్చనీయాంశంగా మారింది. తాజాగా టీడీపీలో జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే అనంతపురం లోక్ సభ నుంచి జెసి దివాకర్‌రెడ్డి, తాడిపత్రి నియోజకవర్గం నుంచి జెసి ప్రభాకర్‌రెడ్డి బరిలో దింపేందుకే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఓ నిర్ణయానికి వచ్చాడని ప్రచారం సాగుతోంది. ఇదే నిజమైతే తాడిపత్రిలో జెసి ప్రభాకర్‌రెడ్డికి పోటీగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైసీపీ తరుపున బరిలో దిగే అవకాశం ఉంది. టీడీపీ అభ్యర్థిగా జెసి దివాకర్‌రెడ్డి బరిలో దిగితే వైసీపీ అభ్యర్థిగా ఎవరిని బరిలోకి దింపుతారన్నది ఇప్పుడే చెప్పలేం. అనంతపురం ఎంపిగా ఉన్న తలారి రంగయ్య కళ్యాణదుర్గం లేదా గుంతకల్లు ఎమెల్యే స్థానానికి పోటీ చేయాలని వైసీపీ టికెట్టు ఆశిస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో వైసీపీ అభ్యర్థిగా అనంతపురం పార్లమెంట్‌కు ఎవరుంటారన్నది తేలాల్సి ఉంది. అనంతపురం పార్లమెంట్‌కు 2019లో తలారి రంగయ్య(వైసీపీ), 2014లో జెసి దివాకర్‌రెడ్డి(టిడిపి), 2009లో అనంత వెంకటరామిరెడ్డి (కాంగ్రెస్), 2004లో అనంత వెంకటరామిరెడ్డి (కాంగ్రెస్), 1999లో కాలవ శ్రీనివాసులు (టిడిపి), 1996లో అనంత వెంకటరామిరెడ్డి (కాంగ్రెస్), 1991లో అనంత వెంకటరెడ్డి (కాంగ్రెస్), 1989లో అనంత వెంకటరెడ్డి (కాంగ్రెస్), 1984లో డి.నారాయణ స్వామి(టిడిపి) ఎంపిలుగా ఎన్నికయ్యారు.

# జగ్గయ్యపేట మున్సిపాల్టీలో 40 వసంతాల వేడుక

**జగ్గయ్యపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాల్టీగా అవతరించిన నాలుగు దశాబ్దాలు అయిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైసిపి కౌన్సిలర్లు వేడుక జరిపారు. చైర్మన్ ఛాంబర్‌లో కేక్‌కట్‌చేసిన రాఘవేంద్ర అందరికి



జగ్గయ్యపేట మున్సిపాల్టీ 40 వసంతాల వేడుకలో కేక్‌కట్‌చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పాల్గొన్న వైసిపి కౌన్సిలర్లు.

పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ పంచాయితీగా గుర్తింపు పొందక ముందే జగ్గయ్యపేట పంచాయితీగా ఈస్టిండియా కంపెనీ గుర్తించిందని, జగ్గయ్యపేటకు రెండు వేల ఏండ్లకు పైబడిన చరిత్ర, సాహితీ-సాంస్కృతిక వైభవం, స్వాతంత్రోద్యమ పోరాట పటిమ, మానవీయతతో కూడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు. జగ్గయ్యపేటను మోడల్ మున్సిపాల్టీగా తీర్చిదిద్దే క్రమంలో స్థానిక ఎంఎల్ఏ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తొడ్పాటుతో విశేషమైన పరిశ్రమ జరుగుతుందన్నారు. త్వరలోనే రాష్ట్రం యావత్తు జగ్గయ్యపేట కీర్తిని గమనించి దృష్టిసారించే పరిస్థితులు వస్తాయని ధీమా వ్యక్తంచేశారు. తాము మున్సిపల్ పరిపాలన పగ్గాలు చేపట్టి ఒక సంవత్సర కాలం గడిచిందని, ఈకాలంలో దాదాపు రూ.13 కోట్ల నిధులు అభివృద్ధి పనులకు ఖర్చుచేశామని, ఇందుకు ప్రభుత్వవిప్ ఉదయభానే కారకులని పేర్కొంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఆధునాతన డ్రైనేజీ వ్యవస్థ, పటిష్టమైన రోడ్లు, సుందరీకరణ, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దటం, డస్ట్‌బిన్ ఫ్రీ సిటీ, ఊరచెర్వు ఆధునీకరణ పనులను విజయవంతంగా నిర్వహించటం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావుతోపాటు పలువురు వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.



పురస్కారం పొందిన విద్యార్థి మేడిశెట్టి సాయికిరణ్‌ను అభినందిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

# ప్రతిభావంతమైన విద్యార్థి పురస్కారం అందుకున్న సాయికిరణ్

## అభినందించిన ప్రభుత్వవిప్ ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన విద్యార్థి మేడిశెట్టి సాయికిరణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభావంతమైన విద్యార్థి పురస్కారాన్ని పొందటం గొప్ప విషయమని, పేదరికం చదువుకు, ప్రతిభకు అడ్డుకాదని నిరూపించాడని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు.

తల్లి కళావతి కుట్టు వృత్తితో కుమారుడిని చదివించగా విజ్ఞాన్ విద్యాలయంలో పదవ తరగతి, జెఆర్‌సిలో ఇంటర్‌మీడియట్, విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాలలో బిఏ తృతీయ సంవత్సరం చదువుతున్న సాయికిరణ్ ఎన్‌సిసిలో బి, సి సర్టిఫికెట్లు పొందటంతోపాటు ప్రభావంతమైన విద్యార్థి పురస్కారానికి-2022 ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసి పలు దశల్లో రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీ ద్వారా ప్రథమస్థానం పొంది జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో మదనపల్లెలో సర్టిఫికెట్‌తోపాటు లక్ష రూపాయల నగదును సిఎం జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా స్వీకరించాడు. మంగళవారం సాయికిరణ్ ప్రభుత్వవిప్ ఉదయభానును కలుసుకోగా ఆయన అభినందించి సత్కరించారు.

# బెంగుళూరు- విజయవాడ నగరాల మధ్య రూ.19,200కోట్లు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం

## ఇక తగ్గనున్న రెండు నగరాల నడుమ ప్రయాణం భారం

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ,బెంగుళూరు మధ్య ప్రయాణం సమయం ఇకపై భారీగా తగ్గనుంది.ఇందుకు వీలు కల్పిస్తూ ఈ రెండు నగరాల నడుమ ఎక్స్‌ప్రెస్ హైవేను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని రానున్నది.ఆ మేరకు జాతీయ రోడ్డు రవాణా ప్రాధికార సంస్థ పూర్వరంగాన్ని నిర్వహించనున్నది.రూ.19,200 కోట్ల నిర్మాణ అంచనాలతో నిర్మించనున్న ఈ రోడ్డుకు కేంద్ర రవాణా శాఖ సుముఖతను వ్యక్తం చేసింది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగాను వెల్లడించారు.భారత మాల పరియోజన్ పెజ్2 పథకం పరిధిలో రోడ్డు నిర్మాణం జరుగుతుంది.విజయవాడ,బెంగుళూరుల మధ్య 663 కిలో మీటర్లు దూరం ఉంది.ఈ భారీ దూరపరిధిలో ప్రయాణం సాధారణంగా 12 నుంచి 14 గంటలు పడుతుంది.

అయితే నూతన ఎక్స్‌ప్రెస్ హైవేను ఏర్పాటు చేస్తే కేవలం ఆరు గంటల్లోపు విజయవాడ నుంచి బెంగుళూరు వెళ్ళడానికి అవకాశం ఏర్పడుతుంది.బె ంగుళూరు-కడప- విజయవాడల మధ్య వెళ్ళే ఈ వేగవంతమైన జాతీయ రహదారిని ఏర్పాటు చేయడం ద్వారా రెండు ప్రధాన నగరాల నడుమ ప్రయాణ సమయం బాగా కలిసి వస్తోంది.ఈ ప్రాజెక్టును మొత్తం 14 ప్యాకేజీల్లో పూర్తి చేయనున్నారు.ఇప్పటికే వీటిలో 4 ప్రాజెక్టుల కోసం కేంద్రం బిడ్స్‌ను ఆహ్వానించారు. మొత్తం నిర్మాణానికి సంబంధించి జాతీయ రోడ్డు రవాణా ప్రాధికార సంస్థ 40శాతం డబ్బులు వ్యయం చేస్తుండగా.మిగతా 60శాతం కంట్రాక్టర్స్ వ్యయం చేస్తోంది.

# చెరువులో పడి తండ్రీ, కొడుకు మృతి

## - గ్రద్దగుంటలో విషాదం

**ఓజిలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు చెరువులో పడి తండ్రి కొడుకు మృతిచెందిన సంఘటన ఓజిలి మండలం గ్రద్దగుంటలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు ఓజిలి మండలం గ్రద్దగుంట గ్రామానికి చెందిన అలిమిలి చెంగయ్య (62) వ్యవసాయం చేసుకుంటూ,





గేదెలను మేపుకొని జీవనం సాగిస్తున్నాడు. అదే క్రమంలో సోమవారం ఉదయం గేదెలను మేతకు తీసుకెళ్లి సాయంత్రం సమయంలో గేదెలను కడిగేందుకు చెరువులోకి దించాడు. వాటిని కడిగే క్రమంలో కాలు జారి చెరువులో పడిపోయాడు. గేదెలు మాత్రం యధావిధిగా ఇంటికి చేరుకున్నాయి. కుటుంబసభ్యులు చెంగయ్య కోసం ఆరా తీయగా సాయంత్రం సమయంలో చెరువులో గేదెలను శుభ్రం చేస్తూ కనిపించాడని పలువురు గొర్రెల కాపరులు తెలియజేశారు. ఈ నేపథ్యంలో బెంగళూరులో ఉన్న చెంగయ్య కుమారుడు అలిమిలి నాగార్జున (32)కు సమాచారం ఇవ్వడంతో తెల్లవారుజామున స్వగ్రామానికి చేరుకున్నాడు. తన తండ్రిని కాపాడుకుంటానంటూ చెరువులోకి దిగి వెతుకుతున్న క్రమంలో గుంతలో పడి ఊపిరాడక మృతిచెందాడు. సమాచారం అందుకున్న నాయుడుపేట సీఐ వైవీ సోమయ్య, ఓజిలి తహశీల్దార్ డి.లాజరస్, ఓజిలి, దొరవారిసత్రం ఎస్ఐలు డి.ఆదిలక్ష్మి, జె.తిరుమలరావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్‌సిబ్బంది, గజ ఈతగాళ్ళు, రెవెన్యూ సిబ్బంది సహకారంతో కలువపూల మధ్యలో ఇరుక్కొని ఉన్న మృతదేహాలను గుర్తించి బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరు తున్నారు. ఓజిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అధికారుల వెంట వీఆర్ఓ యోహాన్, పంచాయతీ కార్యదర్శి రేణుక, పోలీసు సిబ్బంది ఉన్నారు.



రైల్వేలో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

# అంబేద్కర్ మహోన్నత వ్యక్తి

## - రైల్వేలో ఘనంగా మహనీయుని వర్ధంతి

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** దేశ ప్రజలు పరస్పర గౌరవంతో, స్వేచ్ఛ, స్వాతంత్రాలతో పరోపకారం పరిడవిల్లేలా కలిసి మెలిసి జీవనం సాగించాలని, వసుధైక కుటుంబ దృక్పథాన్ని తన రాజా ్యంగం ద్వారా సమాజానికి అందించిన గొప్ప మహానీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. డా.అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను రైల్వే శాఖ గౌరవప్రదంగా మహా పరినిర్వాన్ దివస్ పేరిట ఘనంగా నిర్వహించింది. స్థానిక రైల్వే ఇన్స్‌ట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి, అదనపు డిఆర్‌ఎం మురళీ కృష్ణ, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, గతీ-శక్తి చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ మొహ్మద్ అదీబుర్ రహిమాన్, అలాగే స్థానిక అంబేద్కర్ పార్కులో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో సీనియర్ డిఎంఇ గంగాచార్యులు, సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు కుందా ప్రదీప్ బాబు, ప్రశాంత్ కుమార్, మల్లికార్జున, మురళీకృష్ణ, నవీన్‌కుమార్, చక్రధరన్, వెంకటేష్‌నాయక్, రైల్వేకార్మిక సంఘాలు ప్రతినిధులు ప్రభాకర్, విజయకుమార్, మస్తాన్ వలి, మల్లికార్జున, సాయిబాబా, మురళీ కృష్ణ, కిశోర్‌కుమార్, డివిజనల్ కేంద్రంలోని ఆయా కార్మిక సంఘాల బ్రాంచిల ప్రతినిధులు, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్లేడుతో దాడి ఘటనలో చికిత్స పొందుతూ వైద్యవిద్యార్థిని మృతి

పెదకాకాని.డిసెంబర్6,ప్రభాతవార్త:పెదకాకాని మండల పరిధిలోని తక్కెళ్ళపాడుగ్రామంలో ఎంబిబిఎస్ విద్యార్థిని తపస్విపై సర్జికల్ బ్లేడుతో జా ్ఞనేశ్వర్ అనే వ్యక్తిదాడికి పాల్పడ్డాడు.ఈఘటనలో విద్యార్థినికి తీవ్రగాయాలయ్యాయి.యువతి కేకలు విని స్థానికులు ఆమెను గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ మంగళవా రం తపస్వి మృతిచెందింది.అనంతరం పంచనామ నిర్వహించి.తంపస్వి మృతిదేహాన్ని వారి కుంటుబం సభ్యులకు అందించారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



● కలెక్టర్లు, డిఎంహెచ్‌ఒలతో మంత్రి హరీశ్‌రావు విడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జనవరి 18 నుంచి ప్రారంభించనున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జిల్లా కలెక్టర్లు, జిలాలన వైద్యాధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవం కోసం జిల్లా కలెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో మంత్రి హరీశ్‌రావు మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుంచి విడియోకాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నుంచి కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, డైరక్టర్ పబ్లిక్‌హెల్త్ డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొనగా.. హైదరాబాద్ నుంచి వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు జనవరి 18 నుంచి ప్రారంభించనున్న రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంలో అందరు ప్రజాప్రతినిధుల భాగస్వా మ్యంతో ముందుకు వెళ్లాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఎంతో మేలుచేసే ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల్లోని అధికారులు ఉత్సాహంగా పాల్గొనాలని, ఎక్కడా నిర్లక్ష్యం వహించకూడదన్నారు. మొదటి విడత కంటి వెలుగు 8 నెలలు జరిగిందని.. కానీ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం 100 పనిదినాల్లో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం కంటివెలుగు కార్యక్రమంలో పాల్గొనే టీమ్‌ల సంఖ్యను పెంచినట్టు మంత్రి హరీష్ స్పష్టం చేశారు. మొదటి విడతలో 827 బృందాలు పనిచేయగా.. ఇప్పుడు 1500 టీమ్‌లను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రాష్ట్రంలోని ప్రజలకు పరీక్షలను నిర్వహించి 30 లక్షల రీడింగ్ గ్లాసెస్, 25 లక్షల ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఉంటాయన్నారు. పరీక్షలు చేసిన నెల రోజుల్లోనే ప్రిస్క్రిప్షన్ అద్దాలను పంపిణీ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ. 200 కోట్లు మంజూరు చేసిందన్నారు. రోజువారీ వైద్య సేవలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కంటి వెలుగుకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ అధికారులతో చర్చించి ప్లాన్ చేసుకోవాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. జిల్లాలో మైక్రోప్లానింగ్ పూర్తి చేసుకోవాలన్నారు. ఏ రోజు ఎక్కడా క్యాంపు నిర్వహించాలో పకడ్బందీగా కార్యా చరణను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో 5 శాతం బఫర్ టీమ్స్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయిలో 10 క్వాలిటీ కంట్రోల్ టీమ్‌లు, జిల్లాల్లో ఒక క్వాలిటీ కంట్రోల్ టీమ్ ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. 960 మంది వైద్యులను వారం రోజుల్లోగా నియామకం చేయనున్నట్టు మంత్రి తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు.

## బిసీలకు అండదండగా జగన్ ప్రభుత్వం: ఎంపి విజయసాయిరెడ్డి

**అమరావతి, డిసెంబర్6, ప్రభాత వార్త ప్రతినిధి:** దేశంలో బీసీ కులాల జనగణన డిమాండ్‌కు, పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీలు, అత్యున్నత న్యాయవ్యవస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించటాన్ని వైకాపా పూర్తి మద్దతు తెలుపుతుందని ఎంపి, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.. ఈమేరకు మంగళవారం పలు అంశాలను ప్రస్తావించారు. ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో జీరో అవర్‌లో తానుతొలిసారిగా లేవనెత్తే అంశం ఇదేనన్నారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధిని ప్రోత్సహించటమే భారతదేశం వంటి సంక్షేమ రాజ్యాల ముఖ్య కర్తవ్యమని అన్నారు. వెనుకబడిన కులాలే వెన్నెముక అన్న నినాదంతో బుధవారం విజయవాడలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో వైకాపా ఆధ్వర్యంలో నిర్వహించనున్న జయహో బిసి మహాసభకు సంబంధించిన ఏర్పా ట్లను పార్టీకి చెందిన ముఖ్య నేతలతో కలిసి మంగళవారం సాయంత్రం విజయసాయిరెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటుకు సంబంధించిన పలు సూచనలు, సలహాలు అందించారు.

చంద్రబాబు ప్రధాని వెనుక పరిగెత్తుకుంటూ వెళితే సంస్కారం కొద్దీ ఆయన పలకరిం చారని, బాబు చేసిన హేళన, తిట్టిన తిట్లు మర్చిపోయేంత మతిమరుపు ఆయనకు లేదని అన్నారు. నిమిషం ఎదురుగా నిల్చుంటే ఎల్లో మీడియా ఎన్నోకట్టు కథలు అల్లుతోందని అన్నారు.

## రూ.6,800 కోట్లతో థర్మల్ ప్లాంట్‌కు టెండర్లు

సింగరేణి సిఎండి శ్రీధర్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** సింగరేణి ఆధ్వర్యంలో 6,800 కోట్ల రూపాయలతో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు సంబంధించి టెండర్ ప్రక్రియ జరుగుతోందని ఆ సంస్థ సిఎండి శ్రీధర్ తెలిపారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్లాంటు నిర్మాణం పనులు జనవరి నుండి ప్రారంభించాలని సూచించారు. ఇందుకు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ ప్లాంట్‌ను జైపూర్ వద్దగల 1200 మెగావాట్ల ప్లాంటు ఆవరణలో నెలకొల్పబోతున్నట్లు చెప్పారు.

కాగా ఇప్పటికే నిర్మాణంలో ఉన్న 15 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటను వచ్చే మార్చి నాటికి ప్రారంభించాలన్నారు. వీటిలో తొలి 5 మెగావాట్ల యూనిట్‌ను ఈ నెలాఖరుకే ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మూడో దశలో 66 మెగావాట్లను జూన్‌కు పూర్తి చేయాలని పేర్కొన్నారు. అలాగే పర్యావరణ హిత చర్యలో భాగంగా థర్మల్ ప్లాంట్‌లో 700 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఫ్లు గ్యాస్ డీసల్ఫరైజేషన్ యూనిట్ నిర్మాణం పనులు సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

## మంత్రి మల్లారెడ్డి ఏం మాట్లాడినా వివాదాస్పదమే

● ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలి

● రెడ్డి జాగృతి, రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మంత్రి మల్లారెడ్డి ఏం మాట్లాడినా వివాదా స్పదమే అవుతుందని, ఆయనకు మంత్రిగా కొనసాగే అర్హత లేదని వెంటనే ఆయన్ను మంత్రివర్గం నుంచి తొలగించాలని రెడ్డి జాగృతి, రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, జాతీయ అధ్యక్షుడు కాంతల నారాయణరెడ్డి, ఉమెన్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు నూకల పద్మారెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లారెడ్డి ఇటీ వల మాట్లాడుతూ రెడ్డి అమ్మాయిలు కోడళ్లుగా వస్తే కిట్టీ పార్టీలు, పబ్‌లు, ఇతర పార్టీలంటూ తిరుగతారని, రెడ్డి అమ్మాయిలను కోడలిగా చేసుకోవద్దని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఇది కేవలం రెడ్డిల విషయమే కాదని.. హిందూ వ్యవస్థలోని కోడలు వ్యవస్థను కించపరిచారన్నారు. దీనిపై వెంటనే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్ ఇటీవల మహబూబ్‌నగర్ మీటింగ్‌లో మల్లారెడ్డిని టైగర్ మల్లారెడ్డి అన్నారని ఆయన ప్రవర్తనలో ఎక్కడ టైగర్‌లా ఎక్కడ కనిపించిందో చెప్పాలన్నారు. మల్లారెడ్డి ప్రవర్తన వల్ల ఇతర రెడ్ల ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు. భవిష్యత్‌లోనూ మల్లారెడ్డి వంటి వ్యక్తులను గెలిపించవద్దని రెడ్డి జాగృతి తరఫున పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రెడ్డి జాగృతి మహిళా అధ్యక్షు రాలు మంజులారెడ్డి, గీతారెడ్డి, దేవిరెడ్డి విజితారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి, పద్మారెడ్డి తదితరులు

## భూగర్భ జలశాఖలోని నాన్‌గెజిటెడ్ పోస్టులకు నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి అనితారామచంద్రన్

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని భూగర్భ జల శాఖలోని నాన్ గెజిటెడ్ పోస్టుల కోసం నేటి(బుధవారం) నుంచి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 28 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూగర్భ జల శాఖలోని గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ నవంబర్ 29న రెండు నోటిఫికేషన్లను జారీ చేసిన విషయం తెలిసిందే.

## సింగరేణి ఎన్నికలు ఇప్పట్లో సాధ్యం కాదు

లేబర్ కమిషనర్ వద్ద సంస్థ అధికారుల స్పష్టీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు సంఘానికి ఎన్నికలు జరిపే విషయమై ఇప్పట్లో సాధ్యం కాదని ఆ సంస్థ అధికారులు స్పష్టం చేశారు. ఇప్పుడు ఎన్నికలు నిర్వహించినట్లయితే బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని కేంద్ర కార్మిక శాఖ డిప్యూటీ చీఫ్ కమిషనర్ వద్ద సింగరేణి అధికారులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా బొగ్గు అవసరాలు అత్యవసరం కావడంతో అందుకు తగినట్లుగా ఉత్పత్తిపై దృష్టిసారించాల్సి ఉందని పేర్కొన్నారు. మరో మూడు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఎన్నికలు నిర్వహిస్తే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల్లో వెనుకబడి పోతామని సింగరేణి అధికారులు తెలిపారు. ఇక మిగిలిన నాలుగు నెలలే బొగ్గు ఉత్పత్తికి కీలకమని వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసిన తదుపరి ఎన్నికలు నిర్వహించేందకు తమకు ఎటువంటి అభ్యంతరం లేదని లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

## అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు.. ఓ వ్యవస్థ

మాజీ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు, ఆయన ఒక వ్యవస్థ అని మాజీ ఎంపి మల్లు రవి అన్నారు. మంగళవారం రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గాంధీభవన్‌లో నివాళులు అర్పించారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్, సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, కుమార్‌రావు, అధికార ప్రతినిధి కల్వ సుజాత, అల్లం భాస్కర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా మాట్లాడేందుకు రాజ్యాంగ హక్కు కల్పించిందన్నారు. దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన నాయకులు అంబేద్కర్ దేశంలో మోడి ప్రజల హక్కులను హరిస్తున్నారు. దేశంలో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ రంగాలకు ప్రైవేటు పరం చేస్తూ రిజర్వేషన్స్ నీరు గారుస్తున్నారు. వీటిన్నింటినీ వ్యతిరేకిస్తూ రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్ర చేపట్టారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ మోడి, కెసిఆర్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఏకం కావాలన్నారు.

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులను పూర్తిస్థాయిలో పొందేందుకు ఐక్యం పోరాడాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి పోరాటం జరపాలి. సిద్దిపేటలో డబుల్‌బెడ్ ఇల్లు రాలేదని ఒక ఎస్టీ యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. సెల్ఫీ వీడియోలో తనకు జరుగుతున్న అన్యాయం వివరిస్తూ ప్రాణాలు వదిలారు. డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరులో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యంగా వల్లనే ఇలాంటి ఆత్మహత్యలు జరుగుతున్నాయి. కెసిఆర్ ఇప్పటికైనా డబులన బెడ్ రూం ఇళ్ల మంజూరులో అవతకవలపై సమీక్ష చేయాలి ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పోడు భూములకు ప్రభుత్వం గుంజుకుంటుందన్నారు. కెసిఆర్ జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో ఓపెనింగ్‌లకు వెళుతూ ఎన్నికలు ప్రచారం చేసుకుంటున్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎస్సీ రిజర్వు అయినా నాన్ ఎస్సీని చైర్మన్ చేయడం సరికాదు. ఎస్సీ రిజర్వు స్థానంలో నాన్ ఎస్సీకి ఎలా పదవి ఇస్తారు. దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ పక్షాన ఆందోళన చేపడతామన్నారు.

## దేశవ్యాప్తంగా 10 వేల థియేటర్ల నిర్మాణం

కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఎంటర్‌టైన్‌మెంట్ రంగాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా 10 వేల థియేటర్లను నిర్మించనుంది. కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలోని సిఎస్‌సి ఇ గవర్నెన్స్ సర్వీసెస్ దేశంలోని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ థియేటర్లను ఏర్పాటు చేయనుంది. అక్టోబర్ సినిమాస్ సంస్థతో కలిసి 2024 సంవత్సరం చివరి నాటికి గ్రామీణ ప్రాంతాల్లో ఈ 10 వేల సినిమా థియేటర్లను ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ, సిఎస్‌సి ఇ గవర్నెన్స్ దీనికి సంబధించి అక్టోబర్ సినిమాస్ సంస్థతో ఒప్పందం చేసుకున్నాయి. అతి తక్కువ ధరకే థియేటర్‌ను కట్టించేలా ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో భాగంగా గ్రామీణ నప్రాంతాల్లో 100 నుండి 200 సీటింగ్ సామర్థ్యంతో ఉన్న చిన్న సినిమా థియేటర్లను ప్రారంభించాల్సి ఉంటుంది. 2023 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 1,500 థియేటర్లు, 2024 సంవత్సరం చివరి నాటికి మరో 10 వేల థియేటర్లను నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యాలను నిర్ధారించింది. ఇందులో యువత, వ్యాపారవేత్తలతో పాటుగా, ఆసక్తి కలిగిన వారిని కూడా భాగస్వామ్యం చేయనుంది. ఈ మేరకు అక్టోబర్ సినిమాస్ సంస్థ ఒక ఆఫర్‌ను కూడా ప్రకటించింది. కేవలం 21 వేల రూపాయలు చెల్లించి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కేవలం 15 లక్షల రూపాయల్లో థియోటర్ కట్టిస్తామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం సహకారాన్ని అందించనుందని తెలిపింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం ఒక ప్రకటనను కూడా విడుదల చేసింది. ఇప్పటికే దీనికి సంబంధించి 5 వేల మంది ఆసక్తి చూపిస్తూ రిజిస్టర్ చేసుకున్నారని వెల్లడించింది. మీలో ఎవరికన్నా థియోటర్ కట్టాలి అని ఆసక్తి ఉంటే వాళ్లు వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపింది.



పంజాగుట్ట చౌరస్తాలో దీక్ష చేస్తున్న మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

## పంజాగుట్ట సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహం పెట్టాల్సిందే

పునఃప్రతిష్ట కోసం చెన్నయ్య నిరాహారదీక్ష .. అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** పంజాగుట్ట సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టేవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని పంజాగుట్ట చౌరస్తాలోని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి విగ్రహ పునఃప్రతిష్టకోసం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు అడ్డు కుని వారిని అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లా డుతూ తాము దీక్ష చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిం చారు. మూడు సంవత్సరాల క్రితం అంబేద్కర్ విగ్రహాన్ని పోలీసులు, మున్సిపల్ అధికారులు కలిసి ధ్వంసంచేసి డంపింగ్ యార్డ్‌లో పడివేశారని అప్పటి నుంచి పంజా గుట్ట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం పునఃప్రతిష్టకోసం ఎన్నో పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. అంబేద్కర్ విగ్రహం పునః ప్రతిష్టించే వరకు అన్ని సంఘాలను కలుపుకుని పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షలో మాలమహానాడు రాష్ట్ర జనరల్ సెక్రటరీ మన్నే శ్రీధర్‌రావు, నల్గొండ జిల్లా అధ్యక్షుడు మధుబాబు, పంజాగుట్ట విగ్రహ కమిటీ అధ్యక్షుడు పుణ్య భానుప్రకాశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాడల వినయ్‌కుమార్‌తోపాటు తెలంగాణ, ఎపి రాష్ట్రాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న పద్మాచారి, సురేష్‌కుమార్, సయ్యద్ తదితరులు

## ప్రభుత్వ ఉద్యోగులపై ఉద్దేశపూర్వక వేధింపులు సరికాదు

తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పద్మాచారి

**హైదరాబాద్, డిసెంబరు 6,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులపై అవినీతి నిరోధకశాఖ ఉద్దేశపూర్వకంగా వేధింపులకు గురిచేయడం సరికాదని తెలంగాణ ఉద్యోగుల సంఘం సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు పద్మాచారి అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ జల్పల్లి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, ఆయన కుటుంబసభ్యులపై ఏసీబీ అధికారులు తీరు అమానుషమని అన్నారు. ఈఏడాది జూలై మొదటి వారంలో జల్పల్లి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్ ఇంటిపై ఏసిబి అధికారులు తనిఖీ చేపట్టారని, అక్రమంగా ప్రవీణ్‌కుమార్‌తోపాటు ఆయన భార్య ఇతర కుటుంబసభ్యులపై భౌతిక దాడులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ పేరిట ఇలాంటి వేధింపులకు పాల్పడటం విచారకరమన్నారు. చట్టం పరిధిలో చర్యలు తీసుకోవాలి కానీ వ్యక్తిగత కక్షలతో వేధింపులకు పాల్పడమేంటని ప్రశ్నించారు. తనిఖీలు చేపట్టిన క్రమంలో ఆయన ఇంటిలో ఐదుకోట్లు దొరకాయంటూ తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. ప్రవీణ్ కుమార్‌పై చేసిన ఆరోపణలు ఇప్పటివరకు నిరూపించలేదని, నేటికి ఆకేసు తేలకపోవడంతో వేతనాలు లేక వారి కుటుంబసభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తనకు జరిగిన అన్యాయంపై పోలీసులను ఆశ్రయిస్తే ఫిర్యాదు కూడా తీసుకోలేదని ..దీంతో విధిలేని పరిస్థితుల్లో న్యాయ స్థానాన్ని ఆశ్రయించారన్నారు. అవినీతికి పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటే తమకు అభ్యంతరం లేదని అదే సమయంలో ఉద్దేశ పూర్వకంగా వేధింపులకు పాల్పడితే ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిన వారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సురేష్‌కుమార్, సయ్యద్, కృష్ణమూర్తి, డాక్టర్ త్రివిక్రం తదతరులు పాల్గొన్నారు.

## పిల్లలే దూరమైతే ఇక నా బతుకెందుకు?

భర్త వేధింపులు తట్టుకోలేక పుట్టింట్లో మహిళ ఆత్మహత్య

● భర్త ఇంటి ముందు బంధువుల ధర్నా

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 6, ప్రభాతవార్త:** 'పిల్లలే నాకు దూరమైతే నేనెం దుకు బతకాలి.. ఇంకెందుకు నా బతుకంటూ' బాగ్‌లింగంపల్లికి చెందిన గృహిణి పుట్టింట్లో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. భర్త వేధింపులు కారణంగానే ప్రాణాలను కోల్పోయిన విషయాన్ని మృతురాలు సూసైడ్ నోట్ ద్వారా తెలుసు కున్న బంధువులు, తల్లిదండ్రులు కూతురు మృతదేహంతో బాగ్‌లింగంపల్లిలోని సంజీవయ్యనగర్ బస్తీలో భర్త ఇంటి ముందుకు వచ్చి ఆందోళనకు దిగారు. 10 యేళ్ల కింద వివాహం జరిగి ఇద్దరు పిల్లలు కలిగినా, తరచూ శారీరకంగా, మానసికంగా వే ధింపు లకు గురిచేస్తున్నారని, చివరకు బిడ్డలను సైతం దూరం చేయడంతో మాన సికంగా కుంగిపోయిన ఆ మహిళ తీవ్రమనోవేదకు గురై ఆత్మహత్యకు పాల్పడింది. వివరాలు ఇలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం అంతమ్మ గూడకు మల్లయ్య-సత్యమ్మ పెద్ద కుమార్తె శ్రీలత(30)కు పదేళ్ల కింద బాగ్‌లింగం పల్లికి చెందిన గడ్డం సాగర్‌తో వివాహమైంది. వీరికి చెర్రి(7), హానీ(6) ఇద్దరు పిల్లలు ఉన్నారు. డీజే సౌండ్ సిస్టమ్‌లో పనిచేసే సాగర్ బిజెపి నేత సతీష్‌కు స్వయానా అన్నయ్య. కొన్నేళ్లుగా భర్త సాగర్ మద్యానికి అలవాటుపడి భార్య శ్రీలతను శారీరకంగా మానసికంగా వేధిస్తున్నట్లు తెలుస్తోంది. అదనపు కట్నం తీసుకురావాలంటూ తీవ్ర ఇబ్బందులకు గురిచేసినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, అమ్మ వద్దకు వెళితే చనిపోతారనీ, అమ్మకు దెయ్యం పట్టిందంటూ పిల్లలను తండ్రి సాగర్ భయభ్రాంతులకు గురిచేసినట్టుగా తెలుస్తోంది. ఈ నేథ్యంలో ఇటీవల శ్రీలత పుట్టింటికి వెళగా.. పిల్లలను నా వద్దనే ఉంటారు, నీకు విడాకులు ఇస్తున్నా అంటూ ఓ న్యాయవాది నోటీసు పంపినట్టుగా సమాచారం. ఆ నోటీసును కోర్టు నుంచి వచ్చిన విడాకులుగా భావించిన శ్రీలత తీవ్రభయాందోళనకు గురైనట్టు తెలుస్తోంది. పిల్లల కోసమే ఇన్నాళ్లు బతికాను, ఇక పిల్లలే దూరమైతే నేనెందుకు బతకాలే... నా బతుకెందుకు అంటూ ఇంట్లో ఎవరూ లేని సమయంలో (పుట్టింట్లో) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. చిక్కడపల్లి ఎసిపి యాదగిరి, స్థానిక సిఐ ఎన్.సంజయ్‌కుమార్, ఎస్ఐ వెంకటరమణి, సిహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, సిహెచ్.నాగరాజు, కిరణ్‌కుమార్, లలిత, ఎ.సందీప్‌రెడ్డి, అభిలాష, శశిపాల్‌రెడ్డితోపాటు భారీగా మహిళా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.


గడ్డం శ్రీలత (ఫైల్)


**భర్త ఇంటి ముందు బంధువుల ఆందోళన**

మంగళవారం ఉదయం ఐదున్నర గంటల నుంచి ఆరు గంటల మధ్య ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న శ్రీలత మృతదేహానికి స్థానిక పోలీసులు భువనగిరి ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం శ్రీలత మృతదేహంతో బాగ్‌లింగంపల్లి సంజీవయ్య నగర్‌లోని గడ్డం సాగర్ నివాసం ముందు తల్లిదండ్రులు, బంధువులు సాయంత్రం4 గంటల నుంచి రాత్రి వరకు ఆందోళన చేస్తూనే ఉన్నారు. శ్రీలత మరణానికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలంటూ

# నేడు రాజ్‌భవన్ ముట్టడి

దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని




**హైదరాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) దేశవ్యాప్తంగా ఉద్య మించనున్నట్టు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు తెలిపారు. అందులో భాగంగా నేడు(బుధవారం) తెలంగాణ రాష్ట్రంలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఎన్ బాల మల్లేష్, తక్కల్లపల్లి శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్దూమ్ భవన్‌లో మీడియాతో తెలిపారు.

గవర్నర్ వ్యవస్థతో ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన నాయకులను గవర్న ర్లుగా నియమించుకుని వారికి ఉపయోగపడేలాగా చేసుకుంటున్నారని విమర్శిం చారు. తెలంగాణ గవర్నర్‌గా కొనసాగుతున్న తమిళిసై సౌందరరాజన్ తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉండగా.. గవర్నర్‌గా నియమించారని గుర్తు చేశారు. ఇలా పార్టీలకు చెందిన నేతలను గవర్నర్లుగా నియమించడంతో రాజ్యాంగ వ్యవస్థలు దెబ్బతింటున్నాయని అన్నారు.

రాజ్యాంగబద్ధంగా నియమితులైన గవర్నర్లు రాజ్యాం గాన్ని కాపాడటం కోసం పనిచేయకుండా.. వారు ఏ పారీ వారైతే ఆ పార్టీకి అను కూలంగా వ్యవహారిస్తున్నారని అన్నారు. గవర్నర్లతో ప్రభుత్వాలకు, న ప్రజలకు ఏ రకంగానూ ఉపయోగం లేదన్నారు. అందుకే గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు(బుధవారం) రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ నెల 19న నిర్వహించాలని పార్టీ నిర్ణయించినట్టు తెలిపారు. జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 3, 4 తేదిల్లో ఢిల్లీలో సీపీఐ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయన్నారు. జాతీయ కార్యవర్గ సమావేశంలో గవర్నర్ల వ్యవస్థ రద్దు కోసం ఆందోళన కార్యాక్రమాలను నిర్వ హించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ నెల 26న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. అలాగే జనవరి 26న రాజ్యాంగ పరిరక్షణ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

## బర్త్‌డే స్పెషల్‌గా థియేటర్లలోకి 'నారప్ప'



విక్టరీ వెంకటేష్ బర్త్‌డే కానుకగా డిసెంబర్ 13న 'నారప్ప' సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లోని థియేటర్లలో విడుదల చేస్తున్నారు. వెంకటేష్ హీరోగా సురేష్ ప్రొడక్షన్స్, వి క్రియేషన్స్ నిర్మాణంలో శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వం లో ఈచిత్రం రూపొందింది.. నారప్ప లాక్‌డౌన్ పరిస్థితుల నేపథ్యంలో ఓటిటిలో విడు దలైన బిగ్గెస్ట్ హిట్‌ను అందు కుంది. అయితే నారప్పను బిగ్‌స్క్రీన్‌పై చూడాలని ఆశపడ్డారు అభిమానులు, అపుడు థియేటర్లలో విడుదల కాకపోవటంతో నిరాశ పడ్డారు. ఇపుడు నారప్ప థియేటర్లలో విడుదల కానుండటంతో అభిమానుల్లో పండుగ వాతావరణం నెలకొంది.. ఓటిటిలో విడుదలైన సినిమాను థియేటర్లలో విడుదల చేయటం ఇదే తొలిసారి.. దీంతో విక్టరీ వెంకటేష్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## 'సెల్ఫీష్' ప్రారంభం



రౌడీబాయ్స్ చిత్రంతో హీరోగా అందరి హృదయాలను కొల్లగొట్టిన హీరో ఆశిష్ నటిస్తున్న ద్వితీయ చిత్రం సెల్ఫీష్.. విశా ల్ కాశీని దర్శకుడిగా పరిచ యం చేస్తూ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ, మరో ప్రముఖ నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మోస్ట్ పాపులర్ అండ్ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. నిర్మాత మాట్లాడుతూ ఈచిత్రంలో హీరో ఆశీష్ పూర్తి మాస్ లుక్‌లో స్టైలిష్‌గా కన్పిస్తారు..వైవిధ్యమైన కథతో తెరకెక్కుతున్న పూర్తి యూత్ ఫుల్ లవ్‌స్టోరీ అన్నారు..

## మా కెరీర్‌కు బ్రేక్ ఇచ్చే సినిమా

### ప్రియా వడ్లమాని, అయేషా ఖాన్

వికాస్ వశిష్ట, ప్రియ వడ్లమాని, చైతన్యరావ్, అయేషా ఖాన్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం ముఖచిత్రం.. ఈసినిమాలో హీరో విశ్వక్‌సేన్ ఓ కీలకపాత్రలో నటిస్తున్నారు. సందీప్ రాజ్ కథ, స్క్రీన్‌ప్లే , మాటలు అందిస్తున్నారు ఈచిత్రాన్ని నిర్మాత ఎస్‌కెఎన్ సమర్పణలో పాకెట్ మనీ పిక్చర్స్ పతాకంపై ప్రదీప్ యాదవ్, మోహన్ యల్ల నిర్మిస్తున్నారు. ఈసినిమా తో గంగాధర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమా ఈనెల 9న విడుదల అవుతోంది. ఈసందర్భంగా హీరో యిన్లు ప్రియా వడ్లమాని, అయేషా ఖన్ మాట్లాడారు. ప్రియా వడ్లమాని మాట్లాడుతూ, నేను ఇప్పటిదాకా ఐదు సినిమా ల్లో నటించానని, ఈ చిత్రంలో రెండు విభిన్న పాత్రల్లో నటించానని అన్నారు. అందులో ఒకటి విజయవాడకు చెందిన ఓ చిన్న టౌన్ అమ్మాయి.. తను అమాయకురాలు.. సిటీలైఫ్ ఆమెకు తెలియదు. అలాంటి అమ్మా యి ఒక పేరున్న డాక్టర్ ను పెళ్లిచేసు కుంటుం ది.. మరో క్యారెర్టర్ చాలా రఫ్ అండ్ టఫ్‌గా



ఉండే సిటీ అమ్మాయి పాత్ర.. ఆమె మాయా ఫెర్నాండెజ్.. ఈచిత్రంలో ఒక మంచి సందేశాన్ని చూపిస్తున్నామని అన్నా రు. మన రియల్ లైఫ్‌లో చాలా సార్లు విన్న కథే అన్నారు. ఇప్పటి దాకా తెరపై ఇలాంటి పాయింట్‌ను ఎవరూ తెరకెక్కించ లేదని అన్నారు. హీరోయిన్ అయేషాఖాన్ మాట్లాడుతూ, ఈసినిమాలో సిటీ గర్ల్ మాయా ఫెర్నాండెజ్ పాత్రలో నటించాను.. లైఫ్‌లో ఎలా ఉండాలనే విషయంలో కంప్లీట్‌గా అవేర్‌నెస్ ఉన్న అమ్మాయి.. దేనికీ కాంప్రమైజ్‌కాకుండా తను అనుకున్న పనిచేస్తుంటుంది.. అన్‌కాంప్రమైడ్డ్ గర్ల్ .. నాకు తెలుగులో ఇదే తొలిసినిమా అన్నారు. మొదటి చిత్రంలోనే ఓ డిఫరెంట్ రోల్ దొరకటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈసినిమా మాకు మంచి పేరుతెచ్చిపెడుతుందని భావిస్తున్నామని అన్నారు. మంచి చిత్రంలో భాగమవటం సంతృప్తిగా ఉంది.. ప్రియాతో కలిసి కొన్నిసీన్స్ చేశాను.




## ఇంట్లో పెళ్లి సంబంధాలు చూస్తున్నారు..

**దాదాపు రెండు దశాబ్దాలుగా స్టార్‌హీరోయిన్‌గా కెరీర్ కొనసాగిస్తున్నారు తమన్నా.. ఆమె నటించిన తాజా చిత్రం 'గుర్తుందా శీతాకాలం'.. యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే రొమాంటిక్ ఎంటర్‌టైనర్ గా రాబోతోంది. చినబాబు, ఎంఎస్ రెడ్డి సమర్పణలో శ్రీ వేదాక్షర ఫిలింస్, నాగశేఖర్ మూవీస్, మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై యంగ్ హీరో సత్యదేవ్, తమన్నా జంటగా నటిస్తున్నారు. నాగశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈనెల 9న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ తమన్నా మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే..**

రీమేక్ సినిమాలో నటించటం అనేది నాకు కొత్త కాదు.. కానీ ఒరిజినాలిటీని మిస్‌కాకుండా చాలెంజ్‌గా తీసుకుని చేస్తాను. ఎందుకంటే వాళ్లు అప్పటికే క్యారెక్టర్లు చేసి ఉంటారు కాబట్టి చూసే ప్రేక్షకులకు బోర్‌కొట్టకుండా ఆ క్యారెక్టర్ చేయటం చాలెంజింగ్‌గా తీసుకున్నాం.. మిగతా సినిమాలతో చూస్తే లవ్ స్టోరీస్‌ల్లో నటించి ప్రేక్షకులను ఇంప్రెస్ చేయటంకొంచెం కష్టమే. కానీ ఈసినిమాలో నేనుచేసిన ఎమోషన్స్ క్యారెక్టరైజేషన్ ఆకట్టుకుంటాయి.. సినిమానుపోలిన సినిమాలు వస్తుంటాయి.. కానీ అందులో ఏదో కొత్తపాయింట్ ఉంటుంది. అందులో కూడ కొత్త ఎమోషన్స్ కొత్తపాయింట్‌ను పేక్షకులకు చెబుతున్నాం. సత్యదేవ్‌తో నటించటం చాలా సంతోషంగా ఉంది.. తను నటించిన ఉమామహేశ్వర ఉగ్ర రూపస్య సినిమా చూసిన తర్వాత ఆయన యాక్టింగ్ చాలా నాచురల్‌గా అన్పించింది. తనతో చేయాలని ఇంట్రెస్ట్ కలిగింది.. ఆ తర్వాత ఈసినిమా ఆఫర్ రావటంతో ఆ కోరిక తీరుతూ ఇద్దరం కలిసి మంచి ఎమోషన్ పండించటానికి అవకాశం దొరికింది.. హీరోల్లో పెద్ద హీరో,చిన్న హీరో అనే తేడాలు చూడను.. ఎవరితోనైనా గానీ నేను సినిమాను సినిమాగానే చూస్తాను. అయితే సినిమా కథ బాగుం డాలి.. ఆ సినిమా ఆడియెన్స్‌కు నచ్చాలని కోరుకుం టున్నాను.. ఇందులో నేను స్టార్ హీరోయిన్ మిగతావాళ్లు కొత్త వాళ్లని ఎపుడూ అనుకోను.. నా క్యారెక్టర్ వరకు నేను న్యాయం చేయాలని చూస్తాను.. అయితే డైరెక్టర్ నాగశేఖర్‌గారు కూడ యాక్టర్ కావటంతో మాకు ఈజీ అయ్యింది.. ఇప్పటి వరకు నేను యాక్టర్, డైరెక్టర్ అయిన వారితో సినిమాలు ఎపుడూ చేయలేదు.. తను యాక్టర్ కావటంతో క్యారెక్టర్స్, ఎమోషన్స్ చాలా కరెక్ట్‌గా అర్థం చేసుకుని మాతో చేయించారు. ఓటిటిలు వచ్చిన తర్వాత రీమేక్ చిత్రాల ప్రభావం తగ్గినా మంచిసినిమా ఎపుడొచ్చినా చూడ్డానికి ఆడియెన్స్ ఎపుడూ రెడీగా ఉంటారు. ఇపుడు నేను కూడ ఓటిటిలకు వర్క్‌చేస్తున్నాను. యాక్టింగ్ పరంగా నాకు ఇంకొక ఫ్లాట్‌ఫామ్ దొరికిందని ఫీలవుతున్నాను.. గుర్తుందా శీతాకాలం సినిమాను గీతాంజలి సినిమాతో పోలు స్తున్నారు. అదినాకు చాలా సంతోషంగా ఉంది.. ఒక క్లాసిక్ సినిమాతో మా సినిమాను పోల్చినపుడు ఆ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మేం రీచ్ అవుతాం అనే నమ్మకంతో ఉన్నాం. జనరల్‌గా అందరి ఇళ్లలో అమ్మాయిలకు పెళ్లిగురించి ప్రెజర్ ఉన్నట్టే మా ఇంట్లో కూడ నన్ను ఎప్పట్నుంచో అడుగు తున్నారు , పెళ్లి సంబంధాలు చూస్తున్నారు.. ఇపుడే నేను ఏ నిర్ణయం తీసుకోలేదు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్, రూమర్స్ గురించి ఎక్కువగా ఆలోచించను.. ఎందుకంటే అది వారి పార్ట్‌ఆఫ్ లైఫ్.. నటించటం అనేది మా లైఫ్.. సోషల్‌మీడియాలో వచ్చే మీమ్స్‌ను అంత సీరి యస్‌గా తీసుకోను.. భాషతో సంబంధం లేకుండా మంచి కంటెంట్ ఉన్న ప్రతి కథకు న్యాయం చేయటానికి ప్రయత్నిస్తాను.. నా దగ్గరకు వచ్చే కథలను కూడ నేను సీనియారిటీని పక్కన బెట్టి నటిగా నటించటానికి ప్రయత్నిస్తాను.. ఈ ఏడాది ఎఫ్3 తర్వాత ఇపుడు గుర్తుందా శీతాకాలం.. రిలీజ్ అవుతోంది.. దీని తర్వాత చిరంజీవిగారితో భోళాశంకర్.. ప్రాజెక్టు చేస్తున్నాను. అలాగే ఓటిటిలో మూడు ప్రాజెక్టులు చేస్తున్నాను.మలయాళంలో మొదటిసారిగా బాంద్రా సినిమా చేస్తు న్నాను.. ఈసినిమాతో మలయాళం ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నా.



**నేను ఇండస్ట్రీకి వచ్చి 17 సంవత్సరాలు అయ్యింది. ఇప్పటి వరకు నాకు సినిమాపై ఉన్న క్రేజ్ తగ్గలేదు. ఫస్ట్ వచ్చినపుడు సినిమాపై నాకు ఎలాంటి ప్యాషన్ ఉందో ఇపుడు అదే ప్యాషన్‌తో ఉన్నాను..**

## 'దాస్ కా ధమ్కీ' ఫస్ట్‌సింగిల్



విశ్వక్‌సేన్ తన తొలి పాన్‌ఇండియా చిత్రం దాస్‌కా ధమ్కీ. టైటిల్‌రోల్‌లో నటించటంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో ఆయన కన్పించనున్నారు. ట్రైలర్ కు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. తాజాగా ఫట్ ట్యాపింగ్ నంబర్‌తో సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. హిందీ వెర్షన్‌లో ఆల్మోస్ట్ దిల్ కా పథ మిలా పాటను రానా దగ్గుబాటి విడుదల చేశారు. తెలుగు వెర్షన్‌లో ఆల్మోస్ట్ పడిపోయిందే పిల్ల..పను సిద్దు జొన్నలగడ్డ రిలీజ్ చేశారు. పాట కోసం విదేశీ లొకేషన్స్‌లో షూట్ చేశారు. విశ్వక్‌సేన్ స్టైలిష్ డాన్స్ మూమెంట్స్,నివేధా పేతురాజ్ గ్లామ్ టచ్ థియేటర్లలో ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉన్నాయి. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్న చిత్రంలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటించింది. ఫిబ్రవరి 17న తెలుగు,తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.

## తెలుగు ప్రేక్షకులకు థాంక్స్

### -హిట్2 సక్సెస్ మీట్‌లో నాని

హిట్ ది ఫస్ట్ కేస్ అనే క్రైమ్ థ్రిల్లర్‌తో దర్శకుడిగా తెరంగేట్రం చేసి టైటిల్‌కు తగ్గట్టే హిట్ సాధించారు శైలేష్ కొలను.. ఇపుడు ఆయన హిట్ యూనివర్స్ నున రూపొందించారు. అందులో భాగంగా హిట్ సినిమాకు ప్రాంచైజీగా రూపొందిన మరో చిత్రం హిట్2.. ఈచిత్రం డిసెంబర్2 న విడుదలై సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది.. ఈ క్రమంలో యూనిట్ విజయోత్సవ వేడుకను నిర్వహించింది.. నాని మాట్లాడుతూ, సినిమా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ అన్నారు. వాల్ పోస్టర్ టీంకు థాంక్స్ అన్నారు. పావని శ్రద్ధగా, కోమలి వర్షగా చక్కగా నటించారన్నారు. ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్, ఎడిటర్ గ్యారీ, కెమెరామెన్ వెంకట్ వంటి వారు దొరకటం మా అదృష్టం అన్నారు. సినిమాలోని వయొలెన్సను మీనాక్షి తన అందంతో బ్యాలెన్స్ చేసిందన్నారు. శ్రీనాథ్ చక్కగా నటించారన్నారు. సుహాస్ అద్భుతంగా నటించాడని అన్నారు. మంచి



చిత్రాలు తీస్తే తెలుగు ప్రేక్షకులు చూస్తారు అని మరోసారి నిరూపించారన్నారు. అడివిశేష్ మాట్లాడుతూ, రిలీజ్‌కు ముందు రోజుఫ్యామిలీ, ఫ్రెండ్స్‌కు సపరేట్‌గా షో వేశామన్నారు. ఎవ్వరూ ఏమీ చెప్పలేదు అన్నారు. సోషల్‌మీడియాలో రివ్యూలు వచ్చేస్తున్నాయన్నారు. కానీ ట్విస్టులు ఎవ్వరూ రివీల్ చేయలేదన్నారు. ఉదయం నుంచి ఫోన్ మోగుతూనే ఉందన్నారు. మహేష్‌బాబు గారివి మూడు కాల్స్ ఉన్నాయని, వెంటనే నేను కాల్ చేశానని అన్నారు. నిన్ను చూసి గర్వపడుతున్నాను శేష్' అని అన్నారు. నాకు వెంటనే కంట్లో నీళ్లు తిరిగాయన్నారు. నీకు ఎపుడూ నేను అన్నలా అండగా ఉంటాను అని అన్నారని తెలిపారు. నాకు ఆ మూమెంట్ ఎంతో స్పెషల్‌గా అన్పించిందన్నారు. నాకు ఎంతో సంతోషంగా అన్పించిందన్నారు. డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ, ఇంత మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు థ్యాంక్‌స అన్నారు. మల్టీప్లెక్సుల్లోనే కాదు. సింగిల్ స్క్రీన్స్‌లోనూ క్లైమాక్స్‌లో కంటిన్యూగా అరుస్తూనే ఉన్నారన్నారు. సినిమా కోసం పనిచేసిన అందరికీ థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో మీనాక్షి చౌదరి, ఎంఎం శ్రీలేఖ, కోమలి ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

## 9న 'గుర్తుందా శీతాకాలం'

టాలెంటెడ్ వెర్సటైల్ యాక్టర్ యంగ్ హీరో సత్యదేవ్, మిల్కీబ్యూటీ తమన్నా జంటగా నటించిన సినిమా గుర్తుందా శీతాకాలం.. కన్నడలో సక్సెస్‌ఫుల్ దర్శకుడు, నటుడు నాగశేఖర్‌ను తెలుగుకి దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. ఈచిత్రాన్ని వేదాక్షర ఫిల్మ్స్, నాగశేఖర్ మూవీస్ , మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై నిర్మాతలు చింతపల్లి రామారావు, భావన రవి, నాగశేఖర్ నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని చినబాబు, ఎం.సుబ్బారెడ్డి సమర్పిస్తున్నారు. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రాన్ని డిసెంబర్ 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.. ఈసం దర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా నిర్మాత సి.కల్యాణ్, హీరో అడివి శేష్, డైరెక్టర్ సతీష్ వేగేశ్న చేతులమీదుగా బిగ్‌టికెట్ లాంచ్ చేశారు .చిత్ర నిర్తా రామారావు చింతపల్లి మాట్లాడుతూ, సహజనటనకు ప్రతిరూపమైన హీరో సత్యదేవ్ అన్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా, మోఘా ఆకాష్, కావ్యశెట్టిలు ఈసినిమాలో అద్భుతమైన నటనను కనబర్చారన్నారు. చీకట్లను చీల్చుకుంటూ వచ్చే వెలుగుల సంగీత బాణీలు అందించిన కాలభైరవ గారికి మాటలు మూటలతో మా చిత్రాన్ని మరో మెట్టుకు తీసుకెళ్లిన లక్ష్మీభూపాల్ అన్నగారికి మా తదుపరి చిత్రం శ్రీశ్రీశ్రీ రాజావారి చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న వేగేశ్న సతీష్‌గారికి అందరికీ ధన్యవాదాలు అన్నారు. కన్నడలో విభిన్నమైనటువంటి సినిమాలకు దర్శకత్వం వహించిన అద్భుతంగా విజయాలను సాధించిన కన్నడ డైరెక్టర్ నాగశేఖర్ ఈసినిమాను చాలా చక్కగా చిత్రీకరించినట్టు తెలిపారు. మంచి కథతో వచ్చిన ఈ సినిమాను ఎవరు దర్శకత్వం వహించారు అనే విధంగా ఈసినిమా చాలా బాగుంటుందన్నారు. ఈచిత్రం సినిమా చూసిన తర్వాత ఇపుడు వస్తున్న చిత్రాల్లో చిత్రరాజం అవుతుందనిపించిందన్నారు. ఈనెల 9న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతున్న మా సినిమా అద్భుతమైన విజయాన్ని అందుకుంటుందని గర్వంగా ఫీలవుతున్నానని అన్నారు. చిత్ర సమర్పకులు చిన్నబాబు, ప్రముఖ నటుడు అడివి శేష్, ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్, సతీష్ వేగేశ్నన, హీరో సత్యదేవ్, మిల్కీబ్యూటీ తమన్నా, చిత్ర సమర్పకుడు చిన్నబాబు, చిత్ర దర్శకుడు నాగశేఖర్, మరో నిర్మాత భావన రవి, అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ శరణ్ తదితరులు మాట్లాడారు.

## కంటెంట్ ఉన్న సినిమాకు సీజన్ ఏమీ ఉండదని నిరూపించింది

### 'మసూద' సక్సెస్‌మీట్‌లో నిర్మాత దిల్‌రాజు

స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో రూపుదిద్దుకున్న మూడవ చిత్రం మసూద.. సంగీత, తిరువీర్, కావ్య కళ్యాణ్‌రామ్, బాంధవిశ్రీధర్, శుభలేఖ సుధాకర్, సత్యప్రకాష్, సత్యం రాజేష్ తదితరులు నటించారు. నవంబర్ 18న ఈచిత్రం విడుదలై హిట్ టాక్ అందుకుంది.. ఈ సందర్భంగా యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది. ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు, రాజ్ కందుకూరి, బెక్కం వేణుగోపాల్, లగడపాటి శ్రీధర్, హీరో సుమంత్, సుహాస్, సందీప్ రాజ్, శుభలేఖ



సుధాకర్‌తదితరులు పాల్గొన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ, ఒక నిర్మాత ప్రేక్షకుల టేస్ట్‌కు తగ్గట్టు సినిమా తీయాలని అనుకుని, మంచి సంకల్పంతో సినిమాకు ప్రాణం పెట్టి తీస్తే హిట్ రిజల్ట్ వస్తాయని, ఈ జనరేషన్‌లో రాహుల్ ప్రూవ్ చేశాడని అన్నారు. తన హోం బ్యానర్‌లో వరుసగా మూడు సినిమాలు హిట్ సాధించిన రాహుల్‌కు, టీంకు కంగ్రాట్స్ అన్నారు. ఇండస్ట్రీకి మంచి రోజులు వచ్చాయని అన్పిస్తోందన్నారు. మంచిసినిమాలకు సీజన్ అంటూ ఏమీ ఉండదని, ఇలాంటి మంచి సినిమాలు వస్తే ప్రేక్షకులు ఆదరిస్తారని మసూద మళ్లీ ప్రూవ్ చేసిందన్నారు. రాహుల్ తన బ్యానర్‌లో ఇలాంటి మంచి సినిమాలు చాలా తీయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో సుమంత్, నిర్మాత బెక్కం వేణుగోపాల్, నిర్మాత లగడపాటి శ్రీధర్, నిర్మాత రాహుల్ యాదవ్, చిత్ర దర్శకుడు సాయికిరణ్, సీనియర్ నటుడు శుభలేఖ సుధాకర్, చిత్ర హీరో తిరువీర్, సందీప్ రాజ్, నటుడు సుహాస్,సత్యం రాజేష్, డిఓపి నగేష్, నటి సురభి, వినోద్, మసూద పాత్రలో నటించిన అఖిల, నటి బాంధవి తదితరులు నటించారు.

# వేపతో అందంగా, ఆరోగ్యంగా..



మొటిమలు, మచ్చలు.. ఎప్పుడో అప్పుడు ఈ సమస్యలు తప్పవు. అయితే వీటిని తగ్గించడంలో వేప ఎంతగానో ఉపయోగపడతుందన్న విషయం తెలిసిందే. అందులోని యాంటీబయాటిక్ గుణాలు చర్మాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కేశ సంరక్షణలోనూ ఉపయోగపడతాయి.

**స్కిన్ టోనర్..** గుప్పెడు వేపాకులను తీసుకొని రెండు లీటర్ల నీటిలో మరిగించండి. ఆ నీళ్లు ఆకుపచ్చగా మారే వరకు వేడి చేయాలి. ఆమిశ్రమాన్ని ఒక బాటిల్‌లో నిల్వ చేసుకోవాలి. ప్రతి రోజూ స్నానం చేసే నీటిలో కొంచెం ఈ మిశ్రమాన్ని కలపడం వల్ల చర్మ సమస్యలు, మొటిమలు, వైట్‌హెడ్స్‌తో పాటు వయసు ప్రభావంతో వచ్చే ముడతలు కూడా తగ్గుతాయి. దీన్ని స్కిన్ టోనర్‌గానూ వాడచ్చు. వేప నీటిలో ఓ కాటన్ బాల్‌ని ముంచి ప్రతి రోజూ రాత్రి ముఖాన్ని తుడుచుకోండి. దీని వల్ల పిగ్మెంటేషన్, మొటిమలు, మచ్చలు వంటివన్నీ తగ్గిపోతాయి.

**వేప ప్యాక్...** ఓ పది వేపాకులు, దానికి కొన్ని నారింజ తొక్కలను కలిపి కొద్దిపాటి నీటిలో గుజ్జులా మారే వరకు



మరిగించండి. దాన్లో కొద్దిగా తేనె, పెరుగు, సోయాపాలు వంటివి కలపండి. దీన్ని వారానికి మూడుసార్లు ముఖానికి పట్టించి 15 నిమిషాల తర్వాత కడిగేయండి. ఫలితంగా మొటిమలు, వైట్ హెడ్స్, బ్లాక్ హెడ్స్ వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తుంది.

**హెయిర్ కండిషనర్....** కొన్ని వేపాకులను తగినన్ని నీళ్లలో వేసి మరిగించండి.. దీన్లో తేనెను కలపండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి అరగంట తర్వా కడిగేయండి. ఇది జుట్టుకు కండిషనర్‌గా పనిచేస్తుంది. బిరుసుగా ఉన్న జుట్టును పట్టులా మెత్తగా మారుస్తుంది. చుండ్రును కూడా తొలగిస్తుంది.

**బెరడుతోనూ...** వేప బెరడు, వేర్లను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని తలకు పట్టించడం వల్ల పేల బాధ తొలగిపోతుంది. దీని వల్ల చుండ్రు కూడా తగ్గుతుంది.



**వేప నూనె...** వేప నూనెను కొన్ని రకాల సబ్బులు, షాంపులు, లోషన్స్, క్రీమ్స్ వంటి వాటిలో ఉపయోగిస్తారు. దీనికి చర్మాన్ని లోపలి నుంచి శుభ్రం చేసే గుణం ఉంటుది. దీనివల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. జుట్టు మెరుస్తూ ఉంటుంది.

**పొడి చర్మానికి...** చర్మం పొడిబారిపోతోందా? వేప ప్యాక్‌ని ప్రయత్నించండి. వెంటనే ఫలితం కనిపిస్తుంది. వేప పొడిలో కొన్ని చుక్కల గ్రేప్ సీడ్ ఆయిల్‌ని కలపండి. దీన్ని మిశ్రమంలా చేసి ముఖానికి పట్టించండి. రెండు, మూడు నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయండి.

**పొడవాటి జుట్టుకు...** వేపాకుల పొడిని తరచూ ఉపయోగిస్తూ ఉంటే కుదుల్లలోని ఇన్ఫెక్షన్లన్నీ దూరమవుతాయి. వేప నూనెను తలకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గి పొడవుగా పెరుగుతుంది. దీంతోపాటు జుట్టు చిట్లిపోవడం కూడా తగ్గుతుంది. ❑

# ఏకగ్రీవంగా ఎంపికై చరిత్ర సృష్టించిన పిటి ఉష

'పయ్యోలీ ఎక్స్ ప్రెస్' అదేనండీ రాజ్యసభ సభ్యురాలు. భారత 'ట్రాక్ అండ్ ఫీల్డ్' మహారాణి, 80వ దశకంలో భారత దేశ కీర్తిని క్రీడా రంగంలో జగద్విదితం చేసిన పరుగుల రాణి 58 సంవత్సరాల 'పిలవుళ్ళకండి తెక్కె పారంబిల్ ఉష'- పద్మశ్రీ పిటి ఉష, 95 సంవత్సరాల భారత ఒలంపిక్ అసోసియేషన్‌కు ప్రప్రథమ మహిళా అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికై చరిత్ర సృషించారు. 1934లో టెస్ట్ క్రికెట్‌లో భారత జట్టుకు ప్రాతినిథ్యం వహించిన మహారాజా యాదవీంద్రసింగ్ తరువాత ఒలంపిక్ క్రీడలలో దేశానికి ప్రాతినిథ్యం వహించి భారత ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తొలి క్రీడాకారిణి ఆమె కావడం విశేషం.

భారత ఒలంపిక్ అసోసియేషన్‌కు 10 డిసెంబర్ 2022న ఎన్నికలు జరగవలసి ఉండగా 27 నవంబర్ 2022ను నామినేషన్ల సమర్పణకు చివరి తేదీగా నిర్ణయించారు. చివరి తేదీ వరకు ఇతరుల ఎవ్వరూ బరిలో నిలవకపోవడంతో పిటి ఉష 16వ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైంది. సహచర అథ్లెట్స్ మరియు జాతీయ ఫెడరేషన్స్ సూచనను మన్నించి వారి సంపూర్ణ మద్దతుతో భారత ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి అభ్యర్థిగా నామినేషన్ వేయడం తనకు చాలా ఆనందంగా ఉందని 25 నవంబరున ఆమె ట్వీట్ చేసారు. తనపై వారికి గల అచంచల విశ్వాసానికి మరియు నిరంతర అభిమానానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా ఎన్నికైన 'గోల్డెన్ గర్ల్' పి.టి.ఉషను కేంద్ర న్యాయ శాఖామంత్రి కిరణ్ రిజిజు ట్వీట్ ద్వారా అభినందించారు.

**క్రీడాంగేట్రం:** 27 జూన్ 1961న కేరళ రాష్ట్రం, కోజిక్కోడ్ జిల్లా కాలికట్ సమీపంలో గల పయ్యోలిగ్రామంలో ఇపిఎం పైథల్ మరియు టివి లక్ష్మి దంపతులకు అల్పాదాయ కుటుంబంలో జన్మించిన పిటి ఉష 1979 నుండి భారత అథ్లెటిక్స్‌తో తన అనుబంధాన్ని పెనవేసుకుంది. పేదరికంలో కొనసాగిన బాల్యం ఆమెను రాటుదేలేలా చేసింది. తొలినాళ్లలో కేరళ ప్రభుత్వం నుండి లభించిన రూ.250/- స్కాలర్‌సిప్ క్రీడా పాఠశాలలో చేరింది. మొదటిసారిగా 1977లో జాతీయ పాఠశాలల క్రీడల పోటీలలో చిరుతలా పరుగెత్తిన ఉషను చూసి అథ్లెటిక్స్ శిక్షకుడు ఓఎంనంబియార్ మంత్రముగ్దుడయ్యాడు. అదే విషయాన్ని 2000 సంవత్సరంలో ఒక ఇంటర్వ్యూలో ప్రస్తావిస్తూ ఉష బక్కపల్చటి సౌష్టవం. వేగమైన నడక తనను అమితంగా ఆకర్షించాయని ఆ క్షణంలోనే భవిష్యత్తులో ఆమె ఒక గొప్ప స్ప్రింటర్ (పరుగు క్రీడాకారిణి) కాగలదన్న విశ్వాసం బలంగా కలిగిందన్నారు. నంబియార్ కఠోర శిక్షణలో ఎన్నో మెళకువలు తెలుసుకున్న ఆమె తన క్రీడా నైపుణ్యాన్ని మరింత మెరుగుపర్చుకుని 1978లో 100, 200 మీటర్లు, 60 మీటర్ల హర్డిల్స్ మరియు లాంగ్ జంప్‌లో 4 బంగారు, లాంగ్ జంప్‌లో రజిత మరియు 4 ఎక్స్ 100 మీటర్ల రిలే విభాగంలో కాంస్య పతకం సాధించారు. అంతేకాక కేరళ రాష్ట్ర వార్షిక కాలేజి మీట్‌లో ఆమె ఏకంగా 14 పతకాలు సొంతం చేసుకున్నారు. వరుసగా 1979 నేషనల్ గేమ్స్ మరియు 1980 నేషనల్ ఇంటర్ స్టేట్ మీట్‌లో పలు పతకాలు సాధించడంతో పాటు ఆయా విభాగాలలో అనేక జాతీయ రికార్డులు నెలకొల్పడం ఆమె అద్వితీయమైన ప్రతిభకు తార్కాణం. 1980 మాస్కో ఒలంపిక్స్‌లో పాల్గొన్న ఆమె ఒలంపిక్ క్రీడలలో భారత్‌కు ప్రాతినిథ్యం వహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించారు. 1981 బెంగళూరులో జరిగిన సీనియర్ ఇంటర్ స్టేట్ క్రీడలలో 100 మీటర్లు 11.8 సెకన్లలో మరియు 200 మీటర్లలో 24.6 సెకన్లతో జాతీయ రికార్డు నెలకొల్పారు. భారత్‌లో నిర్వహించిన 1982 ఏషియన్ గేమ్స్‌లో 11.95 మరియు 25.32 సెకన్లతో 100 మరియు 200 మీటర్ల విభాగాలలో రజిత పతకాలు సాధించారు. 1983లో జంషెడ్‌పూర్‌లో జరిగిన నేషనల్ ఛాంపియన్ షిప్స్‌లో 200 మీటర్ల జాతీయ రికార్డును 23.9 సెకన్లతో బద్దలు కొట్టడమే కాక 53.6 సెకన్లతో 400 మీటర్లలో మరో జాతీయ రికార్డును నమోదు చేసారు. అదే సంవత్సరం కువైట్‌లో జరిగిన ఏషియన్ ఛాంపియన్ షిప్స్‌లో 400 మీటర్ల విభాగంలో బంగారు పతకం సాధించింది. 1980 మాస్కో ఒలంపిక్ క్రీడలతో ప్రారంభించిన అంతర్జాతీయ ప్రస్థానాన్ని దాదాపు రెండు శతాబ్దాలు, అంటే 1998లో థాయ్ లాన్యాండ్, బ్యాంగ్ కాక్‌లో జరిగిన ఆసియా క్రీడల వరకు అప్రతిహతంగా ఆమె తన క్రీడా ప్రతిభను చాటుతూఎన్నో పతకాలను సాధించి 2000 సంవత్సరంలో తన రిటైర్మెంట్ ప్రకటించారు. తాను ఎప్పుడూ ఒలంపియన్ కావాలని అనుకోలేదని, ప్రత్యర్థులను ఓడించాలని కూడా అనుకోలేదని కాకపోతే తాను నమోదు చేసిన రికార్డులను తానే బద్దలు కొట్టాలనుకున్నానని చెప్పడం ఆమెలోని నిరడంబరతకు అద్దం పడుతుంది.



**పతకాలు మరియు సత్కారాలు :....** ప్రఖ్యాత ఆసియా క్రీడలలో (ఏషియన్ గేమ్స్) ఆమె నాలుగు బంగారు, ఏడు రజిత పతకాలు సాధించారు. భారత క్రీడారంగానికి ప్రత్యేకించి అథ్లెటిక్స్‌కు ఆమె చేసిన కృషికి గుర్తింపుగా భారత మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఆమెను 6 జూలై 2022న రాజ్యసభకు నామినేట్ చేసారు. 1984లాస్ ఏంజిన్స్‌లో జరిగిన ఒలంపిక్ క్రీడలలో ఆమె కేవలం సెకనులో వందనతో కాంస్య పతకం కోల్పోయింది. దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానంలో ఏషియన్ గేమ్స్‌లో నాలుగు బంగారు మరియు ఏడు రజిత పతాకాలను, ఏషియన్ ఛాంపియన్ షిప్స్‌లో 14 బంగారు పతకాలతో సహా మొత్తం 23 పతకాలను ఆమె కైవసం చేసుకున్నారు. ఆమె ప్రతిభకు గుర్తింపుగా కన్పూర్ యూనివర్సిటీ 2000 సంవత్సరంలో డి.లిట్,తో, ఐఐ టి కాన్పూర్ 2017లో డాక్టరేట్ ఇన్‌స్పోర్ట్స్ (డిఎస్‌సి), యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ 2018లో డి.లిట్, గౌరవ పురస్కారాలతో సత్కరించగా భారత ప్రభుత్వం 1985లోనే ఆమెను 'పద్మశ్రీ'తో గౌరవించింది. ప్రస్తుతం ఆమె ఇండియాన్ ఇంటర్నేషనల్ మూవ్‌మెంట్ టు యునైటెడ్ నేషన్స్ (ఐఐఎంయుఎన్) బోర్డు సభ్యురాలిగా సేలందిస్తున్నారు.



**నూతన బాధ్యతలు :** ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్ 16వ అధ్యక్షురాలిగా ఈ నెల 28వ తేదీన అధికారికంగా బాధ్యతలు చేపట్టబోతున్న పి.టి.ఉష తన అపార క్రీడానుభావాన్ని రంగరించి ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్‌ను పటిష్టపరిచి సుశిక్షితులైన క్రీడాకారులను తీర్చిదిద్దడానికి తన సంపూర్ణ శక్తియుక్తులను ఒడ్డి అంతర్జాతీయ వేదకలపై వారు అద్భుతంగా రాణించి మన మువ్వన్నెల జెండా రెపరెపలాడేలాడిస్తారని ఆశిద్దాం.

**రాజ్యసభ నామినేషన్లు....** రాజకీయ అనుభవం కానీ లేదా రాజకీయాలతో ప్రత్యక్ష సంబంధాలు లేకుండా దేశాభివృద్ధికి తోడ్ప డుతూ మరియు దేశ కీర్తిని ఇనుమడింపచేస్తూ వివిధ రంగాలలో ఆవిరళ కృషి చేస్తూ రాణిస్తున్న ప్రముఖులను రాజ్య సభకు నామెనేట్ చేయడం ద్వారా వారి ఆపార అనుభవంతో లబ్ధి పొందాలనే ఉద్దేశంతో రాష్ట్రపతి విశేష అధికారాలు మన రాజ్యంగంలో పొందుపర్చడమైనది. అయితే కొందరు రాజకీయ నాయకులు ఈ మహత్తర ఉద్దేశాన్ని తమ స్వార్థ వ్యక్తిగత లేదా రాజకీయ లాభల కోసం దుర్వినియోగం చేస్తూ రాజకీయ మకిలి అంటిస్తూ తమ అస్మదీయులకు రాజ్యసభ సీట్లు కట్టబెట్టడం అత్యంత శోచనీయం. కనీసం ఇప్పుటికైనా మన రాజకీయ నాయకులు వలువలతో కాక విలువలతో కూడిన రాజకీయాలకు తెరలేపుతారని ఆశించడం అత్యాశ కాదేమో!

**- యేచన్ చంద్ర శేఖర్**

# పదే పదే వేడి చేయకండి..

చలిగాలుల వేగం పెరిగింది. దాంతో ఏదైనా వేడి వేడిగా తినాలనిపిస్తుంది. అప్పటికప్పుడు వండుకునే తీరిక లేక కొందరు, పదేయడం ఎందుకులే అని మరికొందరు.. ఒకసారి వండిన దాన్ని పదే పదే వేడి చేస్తుంటారు. ఇలా చేయడం ప్రమాదకరమని చెబుతున్నారు పోషకాహార నిపుణులు ఎందుకంటే...



- అన్నం మిగిలిందనో, ఒకేసారి వండేస్తే గిన్నెలు కడగక్కర్లేదనో.. వండిన అన్నాన్ని మళ్లీ మళ్లీ వేడి చేసి తింటున్నారా? ముందు మాత్రం అలా చేయకండి. ఎందుకంటే.. అందులోని బ్యాక్టీరియా ట్యాక్సిన్లను విడుదల చేయడం వల్ల అది విషతుల్యంగా మారుతుంది. పోషకాలనూ కోల్పోవాల్సి ఉంటుంది.
- ఆకుకూరలూ, క్యారెట్‌ను అతిగా ఉడికించడ, రెండోసారి వేడి చేయడం రెండూ సరికాదు. వీటిల్లో ఉండే ఇనుము, నైట్రేట్లు.. ఇతర పోషకాలు శరీరానికి ఏ మేలూ చేయకపోగా హానికరంగా మారతాయి. కార్సినోజెనిక్ ప్రాపర్టీలు విడుదలై క్యాన్సర్‌కి కారణమవుతాయి. మరీ తప్పనిసరి అయితే బాగా మరిగిన నీళ్లల్లో గిన్నె ఉంచి గోరువెచ్చఆ అయ్యాక తినొచ్చు.
- గుడ్లను కూడా వండిన వెంటనే తినేయాలి. తిరిగి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వేడి చేయకూడదు. అలా చేస్తే అందులోని పోషకాలు వ్యర్థాలుగా మారిపోతాయి. గుడ్లలో సమృద్ధిగా లభించే నైట్రోజన్.. క్యాన్సర్ కారక ఫ్రీరాడికల్స్‌ని విడుదల చేస్తుంది. ఇక, చికెన్‌ని రెండోసారి హీట్ చేస్తే అందులోని మాంసకృత్తులు నశిస్తాయి.
- మాంసకృత్తులు అధికంగా లభించే పుట్టగొడుగుల్ని వండిన వెంటనే తినేయాలి. నిల్వ ఉంచడం, మళ్లీ మళ్లీ వేడి చేయడం రెండూ సరికాదు. ఇలా చేస్తే అందులో ఉండే ప్రొటీన్లు విచ్ఛిన్నమై ఆక్సిడైజ్డ్ నైట్రోజెన్, ఫ్రీరాడికల్స్ చేరతాయి. దాంతో జీర్ణ సమస్యలు, ఇతరత్రా అనారోగ్యాలకు దారితీయొచ్చు. ❑

# ఇచ్చిన మాటపై నిలబడి..

మాట ఇస్తే దానిపై నిలబడి ఉండేలా పిల్లలకు అలవాటు చేయాలి. తన వల్ల పొరపాటు జరిగితే దాన్ని ఒప్పుకొని, దిద్దుకోవడానికి సిద్ధపడేలా వాళ్లను పెంచాలంటున్నారు నిపుణులు. పిల్లలు తమ నిర్ణయంపై తాము నిలబడటం కూడా జీవన నైపుణ్యమే అంటున్నారు.ఆటలో పొరపాట్లు, ఇచ్చిన మాటను మరిచి తమకు నచ్చినట్లు ప్రవర్తించడం వంటివెన్నో పిల్లల్లో గమనిస్తుంటాం. చిన్న వయసు కదా.. నెమ్మదిగా వాళ్లే నేర్చుకుంటారని నిర్లక్ష్యం చేయకూడదు. కొందరు పిల్లలు తాము అనుకున్నట్లుగా ప్రవర్తించాలనుకున్నా.. ఇతరుల ప్రభావానికి లోనై, ఒత్తిడికి గురై తమ మార్గాన్ని మళ్లించుకుంటుటారు. అలా కాక తమ మనసు ఏం చెబుతోందో గుర్తించగలిపే నైపుణ్యం వారికి తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే అందించాలి. ఆహారం, దుస్తులు, బొమ్మలు, స్నేహితులు.. ఇలా ఏ విషయంలో అయినా వారికిష్టమైంది ఏంటో వారు తెలుసుకోగలగాలి. ఇది వారిని వారికి అర్థమయ్యేలా చేస్తుంది. ఎదిగేకొద్దీ తమ వ్యక్తిత్వంపై ఒక అవగాహన తెచ్చుకొనేలా చేయగలుగుతుంది. ఎప్పుడైతే తమ మనోభావాలు, అభిరుచులను గుర్తించగలుగుతారో, ఇతరులను అర్థం చేసుకోవడం మొదలు పెడతారు. తమకు, ఇతరులకు తేడా గుర్తిస్తారు. తమకు సంబంధించిన అంశాలపై నిర్దిష్టమైన అభిప్రాయానికి రావడమే కాకుండా, ఏ సమయంలోనైనా దానికి కట్టుబడి ఉండటం నేర్చుకుంటారు.



**కథల ద్వారా..** చిన్నారులకు కథలు వినించినప్పుడు వాటిలోని పాత్రలు, ఆయా వ్యక్తిత్వాల గురించి విడమర్చి చెబుతుండాలి. మంచి చెడుతోపాటు మాటపై నిలబడితే వచ్చే సత్ఫలితాలూ వివరించాలి. తమని తాము సమర్థించుకోవడం, కాపాడుకోవడం కోసం అబద్ధాలు చెప్పి ఆ పరిస్థితి నుంచి పిల్లలు తప్పించుకోవచ్చనుకుంటారు. ఆ తర్వాత దానివల్ల కలిగే తీవ్ర పరిణామాలేంటో కథలోని పాత్రల ద్వారా చెప్పడంతో ఆ అభిప్రాయాన్ని మనసులోకి రానివ్వరు. ఆ పాత్రలను అర్థం చేసుకోవడంతో ఎటువంటి ప్రవర్తన భవిష్యత్తులో మేలు చేస్తుందో అవగాహన తెచ్చుకుంటారు. సంతోషం, బాధ, భయం, విచారం, ఒంటరితనం గురించి తెలుసుకోవడమే కాదు, అవి ఎదురైనప్పుడు, ఎదుటి వారి వల్ల ప్రభావితం కాకుండా.. పరిస్థితికి తగ్గట్లుగా సమన్వయం చేసుకోవడం నేర్చుకుంటారు. తమ ఆలోచనకు తాము కట్టుబడి ఉంటారు. ❑

**చెలి చిట్కా**

క్యారెట్ వేపుడు చేస్తున్న ప్పుడు కొన్ని చుక్కల నిమ్మరసం వేస్తే ముక్కలు రంగు మారవు.



# మూత్రపిండాలు శుభ్రపడాలంటే ..

మూత్రపిండాలు శుభ్రపడాలంటే కొత్తిమీరతో ఇంట్లోనే ఇలా చేస్తే.. ఏళ్ల తరబడి మన మూత్రపిండాలు నీరంతరంగా రక్తాన్ని వడగడుతూ, ఉప్పు, విషాలు, మలినా లను తొలగిస్తూ ఉంటాయి. ఈ క్రమంలో మూత్రపిండాల పనితీరు కొంత మేరకు కుంటుపడుతూ ఉంటుంది. ఈ పరిస్థితిని సరిదిద్దాలంటే మూత్రపిండాలను శుభ్రం చేసుకోవాలి. ఇందుకోసం.. ఒక కొత్తిమీర కట్టను తీసుకుని, ఆకులను శుభ్రంగా నీళ్లతో కడగాలి. తర్వాత సన్నగా తరిగి, గిన్నెడు నీళ్లలో వేసి, 10 నిమిషాల పాటు మరిగించాలి. చల్లారిన తర్వాత వడగట్టి సీసాలో నింపి ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవాలి. ఈ నీటిని ప్రతి రోజూ తాగుతూ ఉంటే, మూత్రపిండాలు శుభ్రపడతాయి. ఫలితంగా శరీరంలో చోటుచేసుకునే మార్పును ప్రత్యక్షంగా గ్రహించవచ్చు. శరీరం తేలికవడంతో పాటు, చలాకీగా తయారవుతుంది. మలబద్ధకం వదిలిపోతుంది.కదలికలు మెరుగవుతాయి. ❑

# లెదర్.. భద్రమిలా!

కాస్త ఉదయాన్నే బయటికి వెళ్లాలంటే మామూలు స్వెటర్లు ఏం సరిపోతాయి? సరిపోయినా.. మరి స్టైల్ సంగతో? అలాంటప్పుడు అమ్మాయిల ఎంపిక లెదర్ జాకెట్లే? ఇక హ్యాండ్ బ్యాగుల సంగతి చెప్పనక్కర్లేదు. కానీ వాటిని జాగ్రత్తగా చూసుకోవాలి.

- నీరు, దుమ్ము.. ఏం పడినా చేత్తో మాత్రం శుభ్రం చేయొద్దు. మృదువైన కుచ్చు ఉన్న బ్రష్ లేదా వస్త్రాన్ని ఉపయోగించాలి. లెదర్ కోసం ప్రత్యేక క్లీనర్లు వస్తున్నాయి. కానీ వాటితో చేటే అంటున్నారు. నిపుణులు. బదులుగా నిమ్మరసాన్ని కలిపి లేదా గాఢత తక్కువున్న సబ్బునీరు, బేకింగ్ సోడా, వైట్ వెనిగర్ కలిపిన నీటిని వస్త్రంపై జల్లి దానితో



తుడవాలి. అప్పుడూ కొద్దిగా తడిచేసుకోవాలే గానీ.. నీరు కారుతున్నట్లుగా ఉండకూడదు.
- వాడిన తర్వాత లెదర్ వాటిని దాస్తుంటారు. మంచి అలవాటే అయితే ఘా, జాకెట్లు వంటి వాటికి తేమ చేరే ఆస్కారమెక్కువ. దీంతో సూక్ష్మ క్రిములూ వచ్చేస్తాయి. కాబట్టి, పైనే కాదు.. లోపలా శుభ్రం చేయాలి. తేమ లేదనుకున్నాకే దాయాలి. ప్లాస్టిక్ కవర్లలో ఎట్టిపరిస్థితుల్లోనూ ఉంచొద్దు. నేత సంచులనే ఎంచుకోండి.
- జ్యూస్, కూర వంటి మొండి మరకలు పడితే.. వెంటనే శుభ్రం చేయాలి. పూర్తిగా ఎండిపోయేవరకూ చూడొద్దు. వెట్‌వైప్‌లతో తుడవాలి. లేదా ఆ మరకపై మొక్కజొన్న పొడి లేదా టాల్కమ్ పౌడర్ చల్లి కొన్ని గంటలు పక్కన ఉంచాలి. తర్వాత వస్త్రంతో తుడిస్తే సరి. రంగులో మార్పు కనిపిస్తోంటే.. అప్పుడు డిష్‌వాష్ కలిపిన నీటిలో ముంచిన వస్త్రంతో తుడవాలి.
- రోజులు గడిచే కొద్దీ లెదర్ వస్తువుల్లో మెరుపు తగ్గుతుంది. బరకగా మారినట్లు కనిపిస్తాయి. అలా అవ్వకూడదంటే మూడు నెలలకోసారి కొబ్బరి, అవకాడో, జొజొబా నూనెలను కలిపి ఓ వస్త్రంపై స్ప్రే చేసి దాంతో తుడుస్తుండాలి. ❑

# మదాలస

స్వామీ వివేకానంద, భగవాన్ సత్యసాయిలచే కీర్తింపబడిన స్త్రీ రత్నం మదాలసా. శత్రుజిత్తు అను రాజునకు ఋతధ్వజుడు కుమారుడు అతని భార్యే మదాలసా, ఆమె భర్తను ప్రేమతో, అత్తమామలను భక్తి, శ్రద్ధలతో మెప్పించింది. ఆమె నలుగురు కుమారులకు జన్మనిచ్చింది. విక్రాంతుడు, సుబాహువు, శత్రుమర్దనుడు, అలర్కుడు. తల్లికి మించిన దైవమేకాదు, తల్లికి మించిన బోద్ధ కూడా ఉండరని నిరూపించింది మదాలసా. ఆమె తన పుత్రులకు బాల్యం నుంచే ఆత్మవిద్యను బోధించింది. తత్ఫలితంగా మొదటి ముగ్గురు కొడుకులు గ్రహస్థ ధర్మమును చేపట్టరైరి. ఋతధ్వజుడు కోరగా మదాలస అలర్కునితో, కుమారా! ఆయురారోగ్యములతో వర్ధిల్లుదువుగాక! ఉత్తమ కర్మలచే నీ తండ్రి మనసును సంతోషపెట్టు', అని బోధించింది. ఋతధ్వజుడు అలర్కునికి పట్టాభిషేకము చేసి రాజుని చేశాడు. మదాలసా ఆయనకు ఒక ఉంగరమునిచ్చి 'నీకేదైనా విపత్తు సంభవించినప్పుడు దీనిలో సూక్ష్మాక్షరములతో లికింపబడిన శాసనము చదువు అని చెప్పింది. ఋతధ్వజుడు, మదాలసా తపస్సు చేయటానికి వెళ్లిపోయారు. రాజైన అలర్కుడు భోగాలలో మునిగి తేలాడు. అతని అన్న సుబాహువుకు విషయం తెలిసింది. తమ్ముడిని దారికి తేవాలనుకొని కాశీరాజును ఆశ్రయించి అలర్కునికి చెప్పి తనకు రాజ్యభాగాన్ని ఇష్టిచమని కోరాడు. అలర్కుని రాజ్యంపైకి కాశీరాజు దండెత్తాడు. పట్టణాన్ని నలువైపులా ముట్టడించాడు. శత్రువుకు చిక్కిన అలర్కునకు దిక్కుతోచక చింతిస్తుంటే తల్లి మదాలసా ఇచ్చిన ఉంగరము గుర్తొచ్చింది. దాన్ని చదివితే అతనిలో మోక్ష జిజ్ఞాస కల్గింది. వెళ్లి దత్తాత్రేయుని ఆశ్రయించాడు. దత్తాత్రేయుడు తత్వాన్ని బోధించాడు. అలర్కునికి జ్ఞానోదయమయింది. తన అన్న సుబాహువు, కాశీరాజు ఇద్దరూ ఇప్పుడు శత్రుతువలుగా కాక మహోపకారులుగా కనడ్డారు. వెళ్లి కాశీరాజుతో, 'నా రాజ్యాన్ని నీవే తీసుకో, లేదా సుబాహువుకు ఇచ్చేయ్' అన్నాడు. వెంటనే సుబాహువు రాజుతో, రాజాః నా తమ్ముడు భోగాలలో మునిగి దుర్గతి కాకూడదన్న తలంపుతో నిన్ను ఆశ్రయించితిని. అతనికి జ్ఞానోదయమయింది. నా ఆశయం నెరవేరింది. ఇక నేను పోయివస్తానని' వెళ్లిపోయాడు.

అలర్కుడు కుమారునికి రాజ్యాన్నిచ్చి తనస్సు చేయటానికి వనానికి పోయాడు. మదాలసాలాంటి తల్లి, సుబ్బాహువు లాంటి అన్నలు ఉన్నవారే కదా ధన్యులు.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం

# భారత్‌కు కలిసొస్తున్న ఇంగ్లండ్ విజయం!



**రావల్పిండి:** మొదటి టెస్టులో అద్భుత ప్రదర్శనతో పాకిస్థాన్‌పై విజయం సాధించిన ఇంగ్లండ్ హోస్ట్ దేశానికి షాకిచ్చింది. వన్డేతరహా ఆటతో వేగంగా ఆడిన ఇంగ్లండ్‌జట్టు నాలుగోరోజు ఊహించనిరీతిలో ఇన్నింగ్ డిక్లేర్‌చేసింది. పాక్‌ముందు ఊరించే లక్ష్యం విధించింది. చివరిరోజు చివరిసెషన్‌లో విజయం సాధించింది. పాకిస్థాన్‌పై ఇంగ్లండ్ విజయం భారత్‌కు ఉపకరిస్తోంది. ఇంగ్లీష్‌జట్టు విజయంతో టీమిండియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరే అవకాశాలు మెరుగయ్యాయి. ఈ టెస్ట్‌కు ముందు పాకిస్థాన్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చేరే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి. పాక్‌జట్టు సొంత గడ్డపై ఇంగ్లండ్,న్యూజిలాండ్ జట్లతో ఐదు టెస్టులు ఆడనుంది. రావల్పిండి టెస్టులో పాకిస్థాన్ విజయం సాధిస్తే ప్రస్తుత ంఐదోస్థానంలో ఉన్న బాబర్ ఆజమ్ టీమ్‌పాయింట్లపట్టికలో మరింత ముందుకువెళుతుంది. కానీ ఇంగ్లండ్ గెలవడం భారత్ ఆస్ట్రేలియాలకు కలిసివస్తుంది. రోహిత్‌సేన బంగ్లాదేశ్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తే సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో ఒకటెస్టు ఓడినాసరే ఫైనల్‌కు చేరుతుంది. ఆస్ట్రేలియాపరంగాచూస్తే ఆజట్టు రెండు టెస్టుల సిరీస్‌లో వెస్టిండీస్‌ను వైట్‌వాష్‌చేసి దక్షిణాఫ్రికాను ఓడిస్తే ఆజట్టుకూడా ఫైనల్‌కు చేరుతుంది. ఒకవేళ దక్షిణాఫ్రికాను ఆసీస్ ఓడిస్తే సఫారీజట్టుఫైనల్‌కు చేరేఅవకాశాలున్నాయి. పాకిస్థాన్ ఇప్పటికీ పాయింట్లపట్టికలో ఐదోస్థానంలో ఉంది. రాబోయే టెస్టుసిరీస్‌లో భారత్‌ఆస్ట్రేలియాలు విజయాలుసాధిస్తే బాబర్‌సేన పాయింట్లపట్టికలోపడిపోయే ఛాన్స్ ఉంది. సొంతగడ్డపై ఆస్ట్రేలియాతోజరిగే టెస్టుసిరీస్‌లో భారత్ 4:0 లేదా 3:0 తేడాతోగెలిస్తే డబ్ల్యుటిసి ర్యాంకింగ్స్‌లో టీమిండియా రెండోప్లేస్‌కు వస్తుంది. భారత్ ఫైనల్‌చేరే ఛాన్స్‌తోపాటు న్యూజిలాండ్, శ్రీలంక సిరీస్‌ఫలితంపైనా ఆధారపడి ఉంటుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ర్యాంకింగ్స్‌లో ప్రస్తుత ఆస్ట్రేలియా మొదటిస్థానంలో ఉంటే దక్షిణాఫ్రికా రెండు,శ్రీలంకమూడోస్థానం భారత్‌నాలుగోసాథనంలో ఉన్నాయి.పాకిస్థాన్ ఐదు,వెస్టిండీస్ ఆరు, ఇంగ్లండ్ ఏడోస్థానాల్లో కొనసాగుతున్నాయి. పాక్‌తో మూడు టెస్టుల సిరీస్‌లో 1:0తేడాతో ఇంగ్లండ్ ఆధిక్యంలోకి వెళ్లింది. ఆటమరోపది నిమిషాల్లోముగుస్తుందనడా చివరివికెట్ తీసి ఇంగ్లండ్ పాక్ గడ్డపై ఓవరాల్‌గా మూడోటెస్టు విజయం సాధించింది.

# 'క్వార్టర్స్'కు దూసుకువెళ్లిన బ్రెజిల్



**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌పోటీల్లో ఐదు సార్లు ప్రపంచ ఛాంపియన్‌బ్రెజిల్ తన జోరును కొనసాగిస్తోంది.గ్రూప్‌దశలో అద్భుతంగా రాణించి నాకౌట్స్ చేరిన ఈజట్టు నాకౌట్స్ మ్యాచ్‌లో దక్షిణకొరియాను చిత్తుచేసింది. టోర్నీ తొలి మ్యాచ్‌లో గాయపడిన నెయ్‌మార్ ఈ మ్యాచ్‌లో జట్టుతోకలిసాడు. ఆతడు కూడా అద్భుతంగా ఆడి ఒక గోల్‌చేసాడు. మిగతా ఆటగాళ్లుకూడా రాణించడంతో దక్షిణకొరియాను 4:1తేడాతోబ్రెజిల్ చిత్తుచేసింది. కొరియాతోమ్యాచ్‌ప్రారంభం అయిన ఏడోనిమిషంలోనే వినిషియస్ జూనియర్ తొలిగోల్‌సాధించాడు. నెయ్‌మార్ తర్వాతబ్రెజిల్‌తరపున వరల్డ్‌కప్ గోల్‌సాధించిన అతిపిన్నవయస్కుడిగా రికార్డుసాధించాడు. తర్వాత కాసేపటికే బ్రెజిల్‌కు పెనాల్టీ దక్కింది. దీన్ని నెయ్‌మార్ తనదైన స్టైల్‌లోగోల్‌చేసాడు. తర్వాత 29వ నిమిషంలో రిచార్లీసన్ మరోగోల్‌సాధించాడు దీనితోమైదానం సాంబా డాన్స్‌తో ఊగిపోయింది. బ్రెజిల్ ఆటగాళ్లు కూడా తమ వేడుకలతో అందరినీ అలరించారు. కాసేపటికే 36నిమిషంలో లూకాస్ పకూటా మరోగోల్‌చేయడంతోమ్యాచ్ ఫస్టాఫ్‌లోనే 4:0తో కొరియాపై బ్రెజిల్ తిరుగులేని ఆధిక్యం సాధించింది. సెకండాఫ్‌లోబ్రెజిల్ ఆజోరు కొనసాగించలేకపోయింది. గమగోల్‌ట్యాలీని మరింతపెంచుకోవాలనుకున్నా కుదరలేదు. 76వ నిమిషంలో కొరియా తరపున సుంగ్‌హో పాక్ బాక్స్ బయటినుంచి అద్భుతమైన షాట్‌తో గోల్‌చేసాడు. తర్వాతక ఒరియాజట్టు మరోగోల్‌చేసేందుకు యత్నించినా ఛాన్స్‌రాలేదు. దీనితో 4:1తేడాతో బ్రెజిల్ ఈమ్యాచ్‌గెలిచి వరుసగా ఎనిమిదవ సారి ప్రపంచకప్ క్వార్టర్‌ఫైనల్స్‌కువెళ్లింది.




# రంజీట్రోఫీలోకి దిగుతున్న సూర్యభాయ్!

**ముంబయి:** టి20ల్లో టీమిండియా తరపున కీలకబ్యాటర్‌గా మారిన సూర్యకుమార్ యాదవ్ టెస్ట్‌క్రికెట్ ఆడాలని చూస్తున్నాడు. ఇప్పటికే ఆదిశగా సంకేతాలిచ్చిన సూర్య లాంగ్‌ఫార్మాట్‌లో ఆడేందుకు తనను తాను సిద్ధంచేసుకోవడంకోసం కీలకనిర్ణయం తీసుకున్నాడు. ముంబయి తరపున రంజీ ట్రోఫీలోకి బరిలోకి దిగాలని డిసైడ్ అయ్యాడు. హైదరాబాద్‌తోముంబై ఆడనున్న రెండోమ్యాచ్‌లో సూర్య ఆడనున్నాడు. రెండునెలలపాటు విశ్రాంతిలేకుండా క్రికెట్ ఆడిన సూర్య టి20 ప్రపంచకప్ న్యూజిలాండ్‌పర్యటన తర్వాత తిరిగి స్వదేశానికి చేరుకున్నాడు. బంగ్లాదేశ్‌తో వన్డేసిరీస్‌కు రెస్ట్ ఇవ్వడంతో ప్రస్తుతం సూర్య ఇంట్లోనే ఉంటున్నాడు. అజింక్యరహానే సారథ్యంలోముంబయి జట్టు రంజీట్రోఫీ ఆడుతోంది.సూర్యసైతం దేశవాళీ ట్రోఫీలో ఆడనున్నాడు. టి20ల్లో సూర్యభాయ్ మంచి ఫామ్‌లోకి వచ్చాడు. 2022లో 31 అంతర్జాతీయ టి20లు ఆడిన సూర్య 46.56 సగటుతో 1164 పరుగులుచేసాడు. అందులోరెండుశతకాలు, తొమ్మిది అర్ధశతకాలు ఉన్నాయి. అంతర్జాతీయ టి20ల్లో ఈ ఏడాది ఎక్కువపరుగులుచేసిన ఆటగాడు ఇతడే. టి20ల్లో అద్భుతంగా బ్యాటింగ్‌చేసిన సూర్య వన్డేల్లో మాత్రం అదే తరహా ప్రదర్శనచేయలేకపోయాడు. 2022లో 13 వన్డేలు ఆడిన ఎస్‌కేవై 26 సగటుతో 260 పరుగులుచేసాడు. ఒక అర్ధసెంచరీకూడాచేసాడు. రంజీట్రోఫీలో తొలిమ్యాచ్‌లోముంబయి ఆంధ్రతో తలపడుతుంది. ముంబయి తరపున పృథ్వీషా, సర్ఫరాజ్‌ఖాన్,యశస్విజైస్వాల్, తుషార్‌దేశ్‌పాండే తదితరులు బరిలోకి వచ్చాడు. సర్ఫరాజ్‌ఖాన్, ఆతడిసోదరుడు ముషీర్‌ఖాన్ రంజీ ట్రోఫీకి ఎంపికయ్యాడు. విజయ్ హజారే ట్రోఫీలో గాయాలబారిన పడిన బౌలర్ ధవల్ కులకర్ణి ఆల్‌రౌండర్ శివమ్‌దూబె ఇంకా కోలుకోలేదు. వారిని రంజీకి ఎంపికచేయలేదు. మోహిత్ అవస్థి, రాయస్టన్, దియాస్‌లతోకూడిన ముంబై పేస్‌విభాగాన్ని దేశ్‌పాండేముందుకు నడపనున్నాడు. 13న హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌జట్లమధ్యజరిగే తొలిమ్యాచ్‌తో రంజీట్రోఫీ సీజన్‌ప్రారంభం అవుతుంది.

# శార్దూల్‌కు గాయంతో రెండోవన్డేకు దూరం

## జట్టులోకి వస్తున్న ఉమ్రాన్ మాలిక్



**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో వన్డేసిరీస్‌లో భారత్ జట్టును గాయాలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే షమీ గాయం కారణంగా వన్డేసిరీస్‌నుంచి వైదొలిగాడు. శార్దూల్‌ఠాకూర్‌సైతం రెండోవన్డేకు దూరం అవుతాడని అంచనా. ఆతడిస్థానంలో ఉమ్రాన్‌మాలిక్‌ను ఆడిస్తారన్న ప్రచారం జరుగుతోంది. బౌలింగ్‌చేస్తున్న సమయంలో ఇబ్బందిపడిన శార్దూల్‌ఠాకూర్ రెండో వన్డేకు దూరం అవుతున్నాడు. మెడికల్‌టీం శార్దూల్ గాయాన్ని పరిశీలించిన తర్వాత రెండో వన్డేకు రావాలా వద్దా అనేది నిర్ణయిస్తారు. మహ్మద్‌షమీకి రీప్లేస్‌మెంట్‌గా జట్టులోకి వచ్చిన ఉమ్రాన్ మాలిక్ రెండో వన్డేకి అందుబాటులోకి వస్తాడు. శార్దూల్‌పరంగా రిస్క్ తీసుకోవద్దని మేనేజ్‌మెంట్ భావిస్తే ఉమ్రాన్‌ను ఆడించే అవకాశం ఉంది. ఢాకాలోని చలి,పొడి వాతావరణపరిస్థితులతో తొలివన్డేలో బౌలింగ్‌చేసేసమయంలో శార్దూల్‌ఠాకూర్ కాళ్ల తిమ్మిర్లతో బాధపడ్డాడు. కండరాలు పట్టేయడంతో టెస్ట్‌సిరీస్‌ను దృష్టిలో ఉంచుకుని రిస్క్ తీసుకోవద్దని మేనేజ్‌మెంట్ భావిస్తోంది టెస్ట్ సిరీస్‌నాటికి షమీసైతం ఫిట్‌నెస్ సాధించే అవకాశాలున్నాయి. షమీస్థానంలో జట్టులోకి వచ్చిన మాలిక్ శార్దూల్‌బదులుగా బరిలోకి దిగే అవకాశం ఉంది. అక్షర్‌పటేల్‌పరంగా మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకోవాలి. తొలివన్డేకు ముందు ప్రాక్టీస్‌పరంగానే అక్షర్‌పటేల్ పక్కటెముకలకు గాయం అయింది. దీనితో తొలివన్డేకు ఆతడిని పరిగణనలోనికి తీసుకోలేదు.

# వన్డే సిరీస్ నిర్ణయించే మ్యాచ్‌కు భారత్ రెడీ

**ఢాకా:** బంగ్లాదేశ్‌తో నువ్వానేనా అనే విధంగా జరిగే మ్యాచ్‌కు భారత్ సిద్ధమయింది. తొలివన్డేలో భారత్ వికెట్ తేడాతో ఓడిందిది. సిరీస్ ఆశలు సజీవంగా నిలవలాంటే రెండో వన్డేలో టీమిండియా నెగ్గితీరాలి. ఒకవేళ ఓడితేమాత్రం సిరీస్ బంగ్లా ఖాతాలోకి వెళుతుంది. రెండురోజుల విరామం తర్వాత మిర్పూర్‌వేదికగా బుధవారం జరిగే రెండో వన్డే అటుభారత్ ఇటు బంగ్లాదేశ్‌లకు ప్రతిష్టాత్మకం అయ్యాయి. భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 11.30 గంటలకు జరుగుతుంది. బౌలింగ్, బ్యాటింగ్‌లోను పేలవంగా ఆడిన భారత్ ఈసారి జాగ్రత్తలు తీసుకుంటున్నది. తొలివన్డేలో అరంగేట్రంచేసిన కుల్దీప్‌సేన్‌రెండు వికెట్లతో పర్వాలేదనిపించాడు. పరుగులు ఎక్కువ ఇవ్వడంతో పక్కనపెట్టే ఛాన్స్ ఉంది. ఉమ్రాన్ మాలిక్‌బరిలోకి దిగుతున్నాడు. ఐదుగురు బౌలర్లతోనే ఆడాలనుకుంటే ఇషాన్‌కిషన్‌కు ఛాన్స్ వస్తుంది. పక్కటెముకలగాయంతో అక్షర్‌పటేల్ షాబాజ్ అహ్మద్‌స్థానంలో వస్తాడు. ఈ రెండుమార్పులుమినహా తొలివన్డేలో ఆడిన జట్టుతోనే భారత్ బరిలోకి దిగుతోంది. దాంతో రాహుల్‌త్రిపాఠి, రజత్‌పటీదార్‌లకు మరోసారి నిరాశతప్పేటట్లులేదు. టీమిండియాలో రోహిత్‌శర్మ, శిఖర్‌దావన్, కోహ్లి, ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్; వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్/షెహబాజ్ అహ్మద్, శార్దూల్‌ఠాకూర్, దీపక్‌ఛాహర్,మహ్మద్‌సిరాజ్, ఉమ్రాన్ మాలిక్‌లు ఉంటారు.

# జపాన్‌పై క్రోయేషియా గెలుపు

## షూటౌట్‌తో తేలిన మ్యాచ్ విక్టరీ



**అల్‌వఖ్రా(ఖతార్):** ఫిఫా ప్రపంచకప్‌లో రన్నరప్ క్రోయేషియా జోరుమీదుంది. అసాధారణ ఆటతీరుతో క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. ఆసియాసింహం జపాన్ నాకౌట్ అయింది. జపాన్‌తో జరిగిన ప్రీక్వార్టర్స్ మ్యాచ్ 1:1తో సమం కాగా షూటౌట్‌ద్వారా ఫలితం తేల్చారు. షూటైట్‌లోక్రోయేషియా 3:1 గోల్స్‌తేడాతో జపాన్‌ను ఓడించింది.కీలకసమయంలో ఒత్తిడిని జయించిన క్రోయేషియా చివరికి విక్టరీసాధించింది. పెనాల్టీలనను అడ్డుకున్న గోల్‌కీపర్ లివకోవిచ్ క్రోయేషియా హీరోగా నిలిచాడు. జపన్‌ఆటగాడు డెయ్‌జెన్‌మయేడాగోల్‌చేయగా క్రోయేషియాతరపున ఇవాన్ పెరిసిచ్ గోల్‌సాధించాడు. ఫస్టాఫ్‌లోసమంగా ఉన్నా సెకండాఫ్‌ను దూకుడుగా ఆరంభించిన క్రోయేషియా పదినిమిషాల్లోనే స్కోరు సమంచేసింది. 55వ నిమిషంలో డెజాన్ లోవర్న్ క్రాస్‌ను పెరిసెచ్ అద్భుతమైన హెడర్‌తో గోల్‌కి పంపించాడు. ప్రతిగా కౌంటర్ ఎటాక్‌చేసిన జపాన్‌మరో గోల్‌చేసినంతపనిచేసింది. వాటారుకొట్టిన కిక్‌ను లివకోవిచ్ గాల్లోకి ఎగురుతూ బయటకు నెట్టేసాడు. మరికొంతసేపటికే గోండాకూడా సూపర్‌సేవ్‌చేసి క్రోయేషియాకు గోల్ రాకుండా చేసాడు. 63వ నిమిషంలో 24 మీటర్ల దూరం నుంచి లూకా మోద్రిచ్‌కొట్టిన కిక్ గోల్‌పోస్టు కుడివైపు మూలంగా దూసుకొస్తుండగా గోండా గాల్లోకి ఎగురుతూ పంచ్ ఇచ్చాడు. 105వ నిమిషంలో మిటోమా కొట్టిన కిక్‌ను క్రోయేషియా కీపర్ లివకోవిచ్ అడ్డుకున్నాడు. షూటౌట్‌లో తన రెండు ప్రయత్నాల్లో జపాన్ విఫలం అయింది. మినామినో, మిటోమా ఇద్దరూ నిరాశపరిచారు. క్రోయేషియానుంచి వ్లాసిచ్, బ్రొజోవిచ్ ఛాన్స్ రాబట్టారు .క్రోయేషియా గోల్‌కీపర్ లివకోవిచ్‌జపాన్ తొలిరెండుపెనాల్టీలను అడ్డుకున్నాడు. క్రోయేషియా 2:0తో ఆధిక్యంలోకి వెళ్లింది. మూడోషాట్‌కు జపాన్ తకుమా గోల్‌చేయగా క్రోయేషియా నుంచి మార్కో విఫలం కావడంతో స్కోరు 1:2గా మారింది. కానీ నాలుగోయత్నంలో యోషిదా జపాన్‌టీమ్‌లో విఫలం కాగా క్రోయేషియా ఆటగాడు పెర్సీచ్ గోల్‌చేయడంతోక్రోయేషియా సంబరాలుచేసుకుంది.

# ఫోర్బ్స్ బిలియనీర్ జాబితాలో అదానీ

**సింగపూర్, డిసెంబర్ 6:** వేల కోట్ల వ్యాపారం చేస్తూనే దాతృత్వ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ఖర్చుచేసే వ్యాపారవేత్తలు చాలా మందే ఉన్నారు. అలా ఆసియాలో దాతృత్వ కార్యక్రమాలకు ఖర్చు చేసే వారి జాబితాను తాజాగా ఫోర్బ్స్ విడుదల చేసింది. దాతృత్వంలో ఆసియా హీరోలు పేరిట 16వ ఎడిషన్ జాబితాను ప్రచురించింది. అందులో ముగ్గురు భారతీయులు చోటు దక్కించుకోగా, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ముందు వరుసగా నిలిచారు. ఈ యేడాది జూన్‌లో 60వ పుట్టిన రోజు నిర్వహించనున్న గౌతమ్ అదానీ దాతృత్వ కార్యక్రమాలకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. చదువు, వైద్యం, నైపుణ్య శిక్షణ వంటి కార్యక్రమాల కోసం రూ.60వేల కోట్లు అదానీ గ్రూప్ ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటన ద్వారా పరోపకారిగా దానీ అగ్రస్థానంలో నిలిచినట్లు ఫోర్బ్స్ ఓ ప్రకటనలో పేర్కొంది. యేటా 37 లక్షల మందికి తమ ఫౌండేషన్‌ద్వారా అదానీగ్రూప్ సాయం అందిస్తుందని ప్రకటించింది. కొన్ని దశాబ్దాలుగా దాతృత్వ కార్యక్రమాలకు పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్న శివ్‌నాడార్ మరోసారి ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. శివ్ నాడార్ ఫౌండేషన్ ద్వారా కొన్నేళ్లుగా ఆయన ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్కూళ్లు, యూనివర్సిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు తోడ్పాటు అందిస్తున్నారు. ఈ యేడాది ఆ ఫౌండేషన్ రూ.11,600 కోట్లు ఖర్చు చేయనుంది. తాను నెలకొల్పిన మెడికల్ రీసెర్చి ట్రస్ట్‌కు రూ.600 కోట్ల నిధులు సమకూర్చనున్న ప్రకటన ద్వారా టెక్ దిగ్గజం అశోక్ సూతా ఈజాబితాలో చోటుదక్కించుకున్నారు. వృద్ధాప్యం, నరాల సంబంధిత అనారోగ్యాలకు సంబంధించిన పరిశోధనలకుగాను 2021



ఏప్రిల్‌లో ఆయన స్కాన్‌పేరిట ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. రాబోయే పదేళ్లలో పరిశోధనలకు ఈ మొత్తాన్ని ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. బెంగళూరుకు చెందిన హ్యాపీయెస్ట్ మైండ్స్ టెక్నాలజీస్‌లో మెజారిటీ వాటాల ద్వారా ఆయనకు సంపద సమకూరుతోంది.

# ఐపిఓకు సూలా వైన్‌యార్డ్స్

**ముంబై, డిసెంబర్ 6:** భారతదేశపు అతిపెద్ద వైన్ తయారీదారు సూలా వైన్ యార్డ్స్ డిసెంబర్ 12-14 మధ్య దాని ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌ను తీసుకు రావడానికి సిద్ధంగా ఉంది. సూలా వైన్ యార్డ్స్‌ను "కేటగిరి సృష్టికర్త"గా పరిగణిస్తారు. "యాంకర్ ఇన్వెస్టర్ల కోసం డిసెంబర్ 9న ఇష్యూ ప్రారంభం అవుతుంది. డిసెంబర్ 12 నుంచిడిసెంబరు 14 వరకు రిటైలర్లకు' అందుబాటులోకి వస్తుంది. ఈ ఐపిఓ ద్వారా, కంపెనీ మార్కెట్ నుంచి రూ.950 నుంచి రూ.1000 కోట్లను సేకరించవచ్చు. త్వరలో ఈ ఐపిఓ ధర బ్యాండ్ కూడా ప్రకటిస్తారు. సూలా వైన్‌యార్డ్స్ స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్ట్ అయితే దేశంలోనే మొట్టమొదటి వైన్ తయారీ కంపెనీ అవుతుంది. కచ్చితంగా చెప్పాలంటే జులైలో దాఖలు చేసిన సూలా వైన్‌యార్డ్స్ డిఆర్‌హెచ్‌పి ప్రకారం, ఆఫర్ ఫర్ సేల్ కాంపోనెంట్ పరిమాణం 25,546,186 ఈక్విటీ షేర్ల వరకు ఉంటుంది. ఐపిఓ తీసుకురావడానికి కంపెనీ ఇప్పటికే స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నుంచి అనుమతి పొందింది. జులై 2022లో ఐపిఓని ప్రారంభించేందుకు కంపెనీ సెబీకి డ్రాఫ్ట్




పేపర్ దాఖలు చేసింది. సూలా వైన్‌యార్డ్స్ షేర్లు బిఎస్ఇ, ఎన్ఎస్ఇలలో లిస్ట్ అయ్యాయి. సూలా వైన్‌యార్డ్స్‌లో బెల్జియన్ ఫ్యామిలీ ఆఫీస్ వెర్లిన్‌వెస్ట్ పెట్టుబడి ఉంది. ఇది ఒక దశాబ్దం క్రితం మొదటిసారిగా పెట్టుబడి పెట్టింది. ఈ కంపెనీ 13 బ్రాండ్ల కింద సుమారు 56 దేశీయ లేబుల్‌లను ఉత్పత్తి చేస్తుంది. వీటిని ఎలైట్, ప్రీమియం, ఎకానమీ, పాపులర్ విభాగాలుగా వాటి ధర, కూర్పు, రుచి, ఆల్కహాల్ కంటెంట్ ఆధారంగా వర్గీకరించారు. ప్రీమియమైజేషన్ స్ట్రాటజీ కింద ఎలైట్, ప్రీమియం సెగ్మెంట్ల నుంచి పెరుగుతున్న సహకారం దీర్ఘకాలంలో కంపెనీ ఆదాయాలు, మార్జిన్‌లు పెరుగుతాయని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా జనవరి 2022 నివేదిక విడుదల చేసింది.

# 9వేలకుపైగా మారుతీ కార్ల రీకాల్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** అతిపెద్ద ప్యాసింజర్ వాహనాల తయారీ సంస్థ మారుతీ సుజుకి భారీ రీకాల్‌ను ప్రకటించింది. కొన్ని ఎంపిక చేసిన మోడళ్లలో ముందు వరుసలోని సీట్ బెల్ట్ లోపం కారణంగా ఈ రీకాల్ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. కంపెనీకి చెందిన సియాజ్, బ్రెజ్జా, ఎర్టిగా, ఎక్స్ఎల్6, గ్రాండ్ విటార్ మోడళ్లలో మొత్తం 9,125 యూనిట్లను రీకాల్ చేయనున్నట్లు ఈ యేడాది నవంబరు 2-28 తేదీల మధ్య తయారైన వాటిని వెనక్కి పిలువనున్నట్లు మారుతీ సుజుకి తన స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ కార్లలోని ముందు వరుస సీట్ బెల్ట్‌లోని అడ్జస్టర్ అసెంబుల్ చైల్డ్ పార్ట్ ఒకదానిలో లోపం ఉందనే అనుమానం ఉందని, దీనివల్ల అరుదైన సందర్భాల్లో సీట్ బెల్ట్ విడిపోయే అవకాశం ఉన్నందున కార్లను రీకాల్ చేస్తున్నామని కంపెనీ వివరించింది. రీకాల్ చేయాల్సిన కార్లకు సంబంధించి వాటి యజమానులకు కంపెనీ నుంచి సంప్రదించి సమస్యను పరిష్కరిస్తామని కంపెనీ తెలిపింది. ఆయా కార్లను తనిఖీ చేసి లోపం ఉంటే ఉచితంగానే సీట్ బెల్ట్ భాగాన్ని మార్చి ఇవ్వనున్నట్లు మారుతీ సుజుకి పేర్కొంది.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబర్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో ఆరంభంలో భారీగా నష్టపోయిన మార్కెట్లు భారీ రికవరీ సాధించాయి. కానీ హై స్థాయిల వద్ద సూచీల కన్సాలిడేషన్ కొనసాగుతోంది. చివరికి సెన్సెక్స్ 208 పాయింట్ల నష్టంతో 62,626 వద్ద, నిఫ్టీ 58 పాయింట్ల నష్టంతో 18,642 వద్ద స్థిరపడ్డాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఆటో, నెస్లే ఇండియా, బ్రిటానియా నష్టపోగా ఎస్‌బిఐ లైఫ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, యాక్సిస్ బ్యాంకు, కోల్ ఇండియా బాగా లాభపడ్డాయి. సిమెంట్ ధరలు పెరుగుతాయన్న అంచనాలో అన్ని సిమెంట్ షేర్లు లాభాల్లో ముగిసాయి. బిపిసిఎల్, టాటా స్టీల్, డాక్టర్ రెడ్డీస్, హిండాల్కో, యుపిఎల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ క్షీణించింది. ఏకంగా 96 పైసలు క్షీణించి రూ.82.57 స్థాయికి చేరింది. మరోవైపు ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ బుధవారం తన విధాన నిర్ణయాన్ని ప్రకటించనుంది. వడ్డీరేటు పెంపునకే మొగ్గుచూపవచ్చని అంచనాలు నెలకొన్నాయి.



# కెనరా ఎటిఎం విత్‌డ్రా లిమిట్ పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో కెనరా బ్యాంకు ఆదర్శనీయమైన నిర్ణయాలు తీసుకుంది. కస్టమర్లకు అనుకూలమైన చర్యలు తీసుకుంది. డెబిట్ కార్డులపై రోజువారీ లావాదేవీల పరిమితిని పెంచింది. ఎటిఎంల్లో నగదు ఉపసంహరణతో పాటు, పివోఎస్ చెల్లింపులపరంగానూ పరిమితులు పెంచింది. ఈ నిర్ణయాలు తక్షణం అమల్లోకి వస్తాయని ప్రకటించింది. ఇప్పటి వరకు డెబిట్‌కార్డుతో ఎటిఎం నుంచి రూ.40వేల వరకు నగదును విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ ఇకపై ఇది రూ.75 వేలుగా అమల్లో ఉంటుంది. డెబిట్ కార్డుతో పిఓఎస్ మెషిన్లు, ఇ-కామర్స్ పోర్టళ్లలో ఒక రోజులో రూ.లక్ష వరకు చెల్లింపులు చేసే సౌకర్యం ఉండగా, దీన్ని రూ.2లక్షలకు పెంచింది. నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్ చెల్లింపుల పరిమితి ఒక రోజులో రూ.25వేలుగా ఉంటే, ఇకమీదటా ఇదే పరిమితి కొనసాగుతుంది. క్లాసిక్ డెబిట్ కార్డులకు ఈ పరిమితులు అమలవుతాయి. ఇక ప్లాటినం, బిజినెస్, సెలక్ట్ డెబిట్ కార్డులతో రోజులో ఎటిఎం నుంచి రూ.లక్షను ఉపసంహరించుకోవచ్చు. పివోఎస్, ఇ-కామర్స్ చెల్లింపుల పరిమితి 2లక్షల రూపాయల నుంచి 5 లక్షల రూపాయలకు పెరిగింది.

# వాణిజ్యం

# భారత్ వృద్ధి అంచనాలను పెంచిన వరల్డ్ బ్యాంకు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారత జిడిపి వృద్ధి అంచనాలను 6.5శాతం నుంచి 6.9శాతానికి సవరిస్తున్నట్లు ప్రపంచ బ్యాంకు మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ యేడాది అక్టోబర్‌లో భారత వృద్ధి అంచనాను 7.5శాతం నుంచి 6.5శాతానికి తగ్గించిన విషయం విదితమే. అయితే ఇటీవల అంతర్జాతీయంగా మాంద్యం భయాలు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా వృద్ధిని కొనసాగిస్తోంది. అందుకే తమ అంచనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ప్రపంచ బ్యాంకు అభిప్రాయ పడింది. తాజా ఇండియా డెవలప్ మెంట్ అప్‌డేట్‌లో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఇతర ఆర్థిక వ్యవస్థల కంటే భారత్ మెరుగైన వృద్ధిని నమోదుచేసిందని తెలిపింది. ప్రపంచ మందగమన ప్రభావం భారత్‌పై తక్కువగా ఉంది. దీనివల్ల అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల లో ఒకటిగా ఉంది. ఇతర ఆర్థిక వ్యవస్థల్లో నెలకొన్న ప్రతికూలతను భారత్ అవకాశంగా మార్చు కుంటోందని, ప్రత్యామ్నాయ పెట్టుబడులకు గమ్యస్థానంగా నిలు స్తోందని ప్రపంచ బ్యాంకు వివరించింది. అలాగే 2022-23 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం సగటున 7.1శాతంగా ఉండొచ్చని పేర్కొంది. తాజాగా ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన సమావేశం కొనసాగుతోంది. రుణ రెపోరేటు పెంపుపై ఆర్‌బిఐ బుధవారం ప్రకటన చేయనుంది. అయితే ఇదే చివరి పెంపు అని ఎస్‌బిఐ నివేదిక పేర్కొంది. కాగా ఈసారి రెపోరేటు 25-35 బిపిఎస్ పెంచే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.




# వందలాది మందికి పెప్సీకో ఉద్వాసన!

**ముంబై, డిసెంబరు 6:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చేతికి మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విట్టర్ వచ్చాక మొదలైన ఉద్యోగుల కోత మిగతా సంస్థలకూ పాకింది. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా, అమెజాన్, హెచ్‌పి, ఆపిల్‌తో పాటు పలు టెక్ కంపెనీలు కూడా ఉద్యోగులను వదిలించుకుంటున్నాయి. ఆర్థిక మాంద్యం, మార్కెట్ ఒడిదుడుకులే ఇందుకు కారణంగా చెబుతున్నాయి. 2025 నాటికి దాదాపు 6వేల మందిని తొలగిస్తామని హెచ్‌పి ఇటీవల ప్రకటించగా, అమెజాన్ 20వేల మందిని ఇంటికి పంపిస్తోంది. తొలుత 10వేల మందిని తొలగిస్తున్నట్లు వార్తలు రాగా, ఆ తర్వాత ఆ సంఖ్య 20వేలకు పెరిగింది. ఇందులో అన్ని గ్రేడ్ల ఉద్యోగులూ ఉన్నారు. ఫేస్‌బుల్‌లో దాదాపు 11వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. మరికొన్ని కంపెనీలు కూడా ఇదే బాటలో నడుస్తుండగా, తాజాగా ఈ జాబితాలోకి పెప్సీకో వచ్చి చేరింది. నార్త్ అమెరికాలోని స్నాక్ అండ్ బేవరేజెస్ యూనిట్‌లో వందలాదిమంది ఉద్యోగులను తొలగించేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఉద్యోగులు అందుకున్న ఇంటర్నల్ మెమోలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించింది. సంస్థను మరింత సులభతరంగా మార్చడంలో భాగంగా ఉద్యోగులకు లే ఆఫ్ ఇస్తున్నట్లు తన కథనంలో పేర్కొంది. అయితే పెప్సీ మాత్రం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. పెరిగిన చక్కెర, మొక్కజొన్న, బంగాళదుంప ధరలతో పెరిగిన భారాన్ని పెప్సీకో వినియోగదారులపైకి నెట్టేస్తుంది. అయినప్పటికీ, ఉద్యోగుల తొలగింపు నిర్ణయం ఆశ్చర్యం కలిగిస్తోంది. అంతేకాకుండా ధరలు పెరిగినప్పటికీ, తమ ఉత్పత్తులు మార్కెట్లో ఇంకా బలంగానే ఉన్నాయని చెప్పడం విశేషం.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.